మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | బుధవారం • 07-06-2023 • సంపుటి:7 • సంచిక: 127 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యైష్ఠ మాసం, బుధవారం, తిథి :చవితి రా.09.51 వరకు, నక్షతం: ఉత్తరాషాడ, రా : 09.02 వరకు, వర్జ్యం: ఉ.12.42-02.09 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.48-12.40 వరకు, రాహుకాలం: ఉ.7.22-8.59 వరకు

40 మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేవు..!

అసలు విషయాన్ని బయటపెట్టిన రైల్వే అధికారులు 2

ఉక్రెయిన్‌పై మరో భారీ దాడి..

నోవా కఖోవ్కా డ్యామ్ పేల్చివేత..

రష్యా రియాక్షన్ 2

నిజం బయటికి రావాల్సిందే..

ఒడిశా రైలు ప్రమాద ఘటనపై మమతా బెనర్జి డిమాండ్ 2

కర్ణాటకలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు

జూన్ 30న ఉపఎన్నిక

ఉప ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది 2

అమర్‌నాథ్ యాత్రలో దాడికి.. పాక్ ఉగ్రవాదుల కుట్ర..?

2

తెలంగాణ ప్రజలే నా బలగం.. నా బంధువులు..

పాలమూరు జిల్లాలో గంజి కేంద్రాలు మాయం..

పంటల కొనుగోలు కేంద్రాలు ప్రత్యక్షం

ఇవాళ తెలంగాణ వెలుగుజిలుగులతో మెరిసిపోతోంది

వలసలకు నిలయంగా ఉన్న జిల్లాలో బ్రహ్మాండమైన అద్భుతాలు

నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌ను ప్రారంభించిన సీఎం కేసీఆర్

నాగర్‌కర్నూల్, జూన్ 6 (మనం న్యూస్) : తెలంగాణ మోడల్ మాకు కావాలని దేశమంతా కోరుతున్నారు అని సీఎం కేసీఆర్ తెలిపారు. అనేక సభల్లో దేశ రమ్మంటుంది.. పోవాల్నా అంటే పో బిడ్డా మేం ఆశీర్వదిస్తాం అని మీరంతా చెప్పారు. తెలంగాణ ప్రజలే నా బలగం.. నా బంధువులు మీ ధైర్యంతోనే నిర్ణయాలు తీసుకొని ముందుకు పోతున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్, ఎస్పీ ఆఫీసు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ చిమ్మ చీకటి అయితదని నాడు ఆంధ్రా నాయకులు శాపం పెట్టారని కేసీఆర్ గుర్తు చేశారు. ఇవాళ తెలంగాణ ..మిగతా 2లో

అమెరికా పర్యటనకు ప్రధాని మోదీ

జాయింట్ కాంగ్రెస్‌లో ప్రసంగం

భారత ప్రధానికి వైట్ హౌస్‌లో విందు

వాషింగ్టన్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నారు. తన పర్యటన సందర్భంగా ఆ దేశాధ్యక్షుడు జో బైడెన్తో భేటీ కానున్నారు. ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో పాల్గొన నున్నారు. అమెరికా భాగస్వామ్యంతో జనరల్ ఎలక్ట్రిక్ జెట్ ఇంజిన్లు తయారీతో పాటు అడ్వాన్స్డ్ డిఫెన్స్ అండ్ కంప్యూటింగ్ టెక్నాలజీలో పరస్పర అవగాహన ఒప్పందాలను కుదుర్చుకోనున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 9, 10వ తేదీల్లో జీ20 అత్యున్నత సమ్మిట్కు భారత్ ఆతి థ్యాన్ని ఇస్తోన్న విషయం తెలిసిందే. అమెరికా సహా జీ20 సభ్య దేశాల అధ్యక్షులు, ..మిగతా 2లో

ఢిల్లీ వెళ్లి చూడండి..

భారత్‌లో ప్రజాస్వామ్యం చాలా శక్తిమంతంగా ఉంది: అమెరికా 2

కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి రూ. లక్ష ఆర్థిక సాయం

వెబ్‌సైట్ ద్వారా తక్షణమే దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది

మంత్రి గంగుల కమలాకర్

వివరాలు.. 2లో

9 ఏళ్లలో 23 వేలకు పైగా కొత్త పరిశ్రమలు..

17లక్షల మందికి పైగా యువతకు ఉపాధి

ఒకప్పుడు పరిశ్రమలకు పవర్ హాలిడే

నేడు పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా

రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, జూన్ 6 (మనం బ్యూరో) : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పారిశ్రామిక ప్రగతి అద్భుతంగా కొనసాగుతుందని, దేశంలోనే తెలంగాణ ప్రత్యేక స్థానం కైవసం చేసుకుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం ఐటి హబ్ ప్రాంగణంలో జరిగిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలకు ..మిగతా 2లో

11న సచిన్ పైలట్ కొత్త పార్టీ ?

జైపూర్ : రాజస్థాన్ కాంగ్రెస్‌లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్కు, మాజీ డిప్యూటీ సిఎం సచిన్ పైలట్కు సయోధ్య కుదర్చడానికి కాంగ్రెస్ అధిష్ఠానం ఎంతప్రయత్నించినా ఫలించడం లేదు. గత బిజేపి ప్రభుత్వం అవినీతిపై చర్యలకు డిమాండ్ చేస్తూ గెహ్లాట్కు గడువు విధించిన పైలట్ చివరకు వేరు కుంపటి పెట్టుకోడానికి సిద్ధమయ్యారని సమాచారం. ఈ నెల 11న ఆయన కొత్త పార్టీ పెట్టనున్నట్టు తెలుస్తోంది. పైలట్ సన్నిహిత వర్గాల సమాచారం ..మిగతా 2లో

పర్యావరణం, పరిశ్రమల రంగాల్లో

అద్భుతమైన ప్రగతి

అత్యంత పారదర్శకంగా పరిశ్రమలకు అనుమతులు

తెలంగాణలో సమగ్ర, సమత్యులత, సమ్మిళిత అభివృద్ధి జరిగింది

అమెరికాలో కూడా ఇలాంటి విధానం లేదు : మంత్రి కేటీఆర్

యాదాద్రి భువనగిరి, జూన్ 6 (మనం న్యూస్) : రాష్ట్రంలో పరిశ్రమలకు అత్యంత పారదర్శకంగా అనుమతులు ఇస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. టీఎస్ ఐపాస్ లాంటి విధానం అమెరికాలో కూడా లేదని పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్ గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్కులో ఏర్పాటు చేసిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అత్యద్భుతంగా పురోగతి సాధించిందని తెలిపారు. పర్యావరణం, పరిశ్రమల రంగాల్లో అద్భుతమైన ప్రగతి జరిగిందన్నారు. తెలంగాణలో సమగ్ర, సమత్యులత, సమ్మిళిత అభివృద్ధి జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటులో అత్యంత పారదర్శకంగా అనుమతులు ..మిగతా 2లో

మంచిమాట

ఈ రోజుల్లో నటించే వాళ్ళు నలుగురితో బాగానే ఉన్నారు యదార్థంగా మాట్లాడేవారే ఒంటరిగానే ఉన్నారు.. అందుకే అన్నారు యదార్థవాది లోక విరోధి

శుభోదయం

40 మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేవు..!

ఒడిశా, జూన్ 6: ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొని ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. భారతీయ రైల్వే చరిత్రలోనే ఇది భారీ ప్రమాదం. ఈ ఘోర ప్రమాదంలో 278 మంది దుర్మరణం చెందారు. వందల మంది గాయపడ్డారు. అయితే, వీరిలో కొందరు చికిత్స అనంతరం తమ స్వస్థలాలకు వెళ్లారు. 200 మంది తీవ్ర గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ ఘోర ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ ప్రమాదంలో ఉగ్ర కుట్ర దాగి ఉందన్న వాదన వినిపిస్తోంది. ప్రతిపక్షాలు సైతం ఈ ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. రైల్వే మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైలు ప్రమాదానికి కారణం ఏమిటనే విషయాన్ని స్పష్టంగా తెలుసుకొనేందుకు విచారణను సీబీఐకి ప్రభుత్వం అప్పగించింది. సీబీఐ అధికారులు మంగళవారం ఉదయం ప్రమాద స్థలికి చేరుకొని విచారణసైతం ప్రారంభించారు. అయితే, ఈ రైలు ప్రమాదంలో ఓ షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ప్రమాదంలో మరణించిన 40 మంది శరీరంపై ఎలాంటి గాయాలు లేవని అధికారులు గుర్తించారు. రైలు బోగీల నుంచి మృతదేహాలను బయటకు తీసే క్రమంలో 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేని విషయాన్ని గుర్తించారు. ఈ విషయాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు కూడా తమ ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. ఇందుకు కారణం.. ప్రమాదం జరిగిన సమయంలో లైవ్ ఓవర్ హెడ్ కేబుల్ తెగి బోగీలపై పడిందని, దీంతో విద్యుదాఘాతంతో 40 మంది ఎలాంటి గాయాలు లేకుండానే మరణించారని రైల్వే పోలీసులు తెలిపారు.

ఉక్రెయిన్‌పై మరో భారీ దాడి..

ఉక్రెయిన్ : ఉక్రెయిన్ భయపడినంతా జరిగింది. మంగళవారం తెల్లవారుజామున నీపర్ నదిపై ఉన్న నోవా కఖోవ్కా డ్యామ్ను పేల్చివేశారు. ఆనకట్టలో ఉన్న నీరంతా కిందకి ప్రవహిస్తోంది. సౌత్ ఉక్రెయిన్లోని ఖెర్సాన్కు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ డ్యామ్ వ్యూహాత్మకంగా చాలా కీలకమైంది. కొన్ని నెలలుగా ఈ డ్యామ్ సమీపంలోనే భారీగా దాడులు జరుగుతున్నాయి. ఇది రష్యా దళాల పనేనని ఉక్రెయిన్ మిలటరీ కమాండ్ ఆరోపించింది. ఐతే ఈ దాడితో తమకు సంబంధంలేదని ఇది ఉగ్రదాడి అని రష్యా అధికారులు వెల్లడించారు. మంగళవారం అర్ధరాత్రి 2 గంటల నుంచి నోవా కఖోవ్కా డ్యాంపై వరుసగా దాడులు జరిగినట్లు స్థాని కులు వెల్లడించారు. బాంబు దాడులతో డ్యామ్ గేటు వాల్వులు దెబ్బతిన్నాయి. దాంతో వాటర్ లీకై.. కొద్దిసేపటికే డ్యామ్ తెగిపో యింది. నీరు వరదలా కిందకి ప్రవహించింది. ఖెర్సాన్లో లోతట్టు ప్రాంతాలు ఖాళీ చేయాలని అధికారులు సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, అత్యవసరమైన పత్రాలు, నిత్యావసరాలు తీసుకొని ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. నీపర్నది తీరాని ఆనుకొని ఉండే మైఖోలావిక, ఓల్షిక, లివొ, టియాంగికా, పోనియా టివ్కా, ఇవానివ్కా, టోకరివ్కా గ్రామాలను వెంటనే ఖాళీ చేయాల ని సూచించారు. నోవా కఖోవ్కా డ్యామ్ పేల్చివేతను ఉక్రెయిన్ అధికారులు పర్యావరణ విధ్వంసంగా అభివర్ణించారు. డ్యామ్ విధ్వంసంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అత్యవసర భేటీ నిర్వహించనున్నారు. దీనిలో నేషనల్ సెక్యూరిటీ, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

ఉక్రెయిన్లో మరింత పెరగనున్న కరెంట్ కష్టాలు..

ఈ డ్యామ్ 30 మీటర్ల ఎత్తు..కొన్ని వందల మీటర్ల పొడవు ఉంది. 1956లో కఖోవ్కా జలవిద్యుత్తు కేంద్రంలో భాగంగా నిర్మించారు. ఈ రిజర్వాయర్లో 18 క్యూబిక్ కిలోమీటర్ల నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం ఉంది. గతేడాది అక్టోబర్లో ఈ డ్యామ్ను ఉక్రెయిన్ దళాలు తిరిగి స్వాధీనం చేసుకొన్నాయి. అప్పటి నుంచి ఆనకట్టను పేల్చివేస్తారనే భయాలు నెలకొన్నాయి. తాజాగా ఈ డ్యామ్ పేల్చివేతతో ఉక్రెయిన్లో కరెంటు కష్టాలు మరింత పెరగనున్నాయి.

కులవృత్తులు, చేతివృత్తులకు రూ.లక్ష ఆర్థిక సాయం..

హైదరాబాద్, జూన్ 6 (మనం న్యూస్) : తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విశ్వబ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణ, రజక, కుమ్మరి, మేదరి వంటి కులవృత్తులు, చేతివృత్తులనే నమ్ముకొని జీవిస్తున్న వారికి రూ.లక్ష వరకు ఆర్థిక సాయం అందించాలని గత నెలలో జరిగిన కేబినెట్లో నిర్ణయించింది. ఇందుకు విధివిధానాలను వేగంగా రూపొందించి, లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాల కులవృత్తులు, చేతివృత్తులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందించే ప్రక్రియ మొదలైంది. ఇందుకోసం రూపొందించిన వెబ్సైట్ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. https://tsobmmsbc.cgg.gov.in అనే వెబ్సైట్ ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫోటో, ఆధార్, కుల ధృవీకరణ పత్రం సహా 38 కాలమ్లతో సరళమైన అప్లికేషన్ను రూపొందించారు. ఈ వెబ్సైట్ ద్వారా తక్షణమే దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. కులవృత్తి, చేతివృత్తులకు సంబందించిన పనిముట్లు, ముడిసరకు కొనుగోలుకు ఈ ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 9వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల జిల్లాలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. అదే రోజు అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలచే లబ్దిదారులకు రూ. లక్ష పంపిణీ చేయనున్నారు.

11న సచిన్ పైలట్ కొత్త పార్టీ ?

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం పైలట్ తన తండ్రి రాజేష్ పైలట్ వర్ధంతిని పురస్కరించుకుని 11న కొత్త పార్టీ ఏర్పాటు ప్రకటన చేయనున్నారు. దీనికోసం ప్రొగ్రెసివ్ కాంగ్రెస్, రాజ్జనసంఘర్ అనే రెండు పేర్లను ఇప్పటికే ఆయన రిజిస్టర్ చేయించారు. 11న రాజేష్ పైలట్ నియోజకవర్గం డౌసాలో భారీ ర్యాలీ కూడా నిర్వహిస్తారని తెలుస్తోంది. అయితే పార్టీ అధిష్ఠానం నుంచి స్పందన కోసం ఆయన నిరీక్షిస్తున్నారు. ఆయన ప్రధానంగా పరీక్ష పేపర్ లీకేజీ కుంభకోణంతో సహా అవినీతిపై దృష్టికేంద్రీకరించారని, అవినీతిపై పోరాటాన్ని ముందుకు సాగించడానికి ప్రత్యామ్నాయ కొత్త పార్టీ ఏర్పాటు అవసరమని భావిస్తున్నారని తెలుస్తోంది.

తెలంగాణ ప్రజలే నా బలగం.. నా బంధువులు..

వెలుగుజిలుగులతో మెరిసిపోతోంది. ఆంధ్రా చిమ్మచీకట్లో ఉంది. దేశంలో ఎక్కడా కూడా ఇంత మంచిగా కరెంట్ లేదు. గిరిజనులకు పోడు భూములు పంచుకుంటున్నాం. పాలమూరు ఎత్తిపోతల పథకం కింద నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉద్ధండపూర్ రిజర్వాయర్లు నిండాయంటే పాలమూరు బంగారు తునక అవుతుంది. బ్రహ్మాండమైన పంటలు పండిస్తారు. వీటిని పూర్తి చేసి పాలమూరుకు వంద శాతం నీళ్లు ఇస్తాం. అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. మళ్లీ ఒక్కసారి మిమ్మల్ని అడుగుతున్నాను. ధరణి పోర్టల్ ఉండాల్నా..? తీసేద్దామా..? ధరణిని తప్పకుండా ఉంచుదాం. ఎవడైతే బంగాళాఖాతంలో వేద్దాం అన్నాడో వాన్నే బంగాళాఖాతంలో వేద్దాం. ముందుకు పోదాం. ధరణిలో సమస్యలు ఉంటే అధికారులకు, ఎమ్మెల్యేలకు చెప్పండి. మంత్రులకు చెప్పండి.. నిమిషాల మీద పరిష్కారం చేస్తారు అని కేసీఆర్ సూచించారు.

గృహలక్ష్మి కింద ప్రతి నియోజకవర్గానికి 4 వేల ఇండ్లు

గృహలక్ష్మి కింద నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు చేస్తున్నాం అని కేసీఆర్ తెలిపారు. మహబూబ్నగర్ ఎంపీగా ఉండి తెలంగాణ సాధించాను కాబట్టి.. అన్ని నియోజకవర్గాలకు 4 వేల ఇండ్లు మంజూరు చేస్తున్నాం. వృత్తిపని వారు ఉన్నారు. బీసీ కులాల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి కుటుంబానికి లక్ష సాయం చేస్తున్నాం. బీసీ కులాల్లో పేదలైన వారికి ఇది ఎంతో ఉపయోగం. ఈ నెల 9 నుంచి ప్రారంభించబోతున్నాం. ఈ విధంగా మానవీయ పాలన కొనసాగిస్తున్నాం. కులం లేదు జాతి లేదు. అందరూ మనవాళ్లే. అందరూ చల్లగా బతకాలి. ఈ పథకాల గురించి ఒక్కడైనా ఆలోచించారా? కంటి వెలుగు కార్యక్రమం ద్వారా లక్షలాది మందికి ఉచితంగా అద్దాలు ఇస్తున్నాం. ఒంటరి మహిళలు ఉన్నారు.. వారి గురించి ఎవరైనా ఆలోచించారా..? బీడీ కార్మికులకు ఒక్కడైనా

రూపాయి ఇచ్చారా..? ఇవన్నీ కూడా చాలా మేదోమథనం నుంచి వచ్చాయి. అద్భుతమైన మానవీయ కోణంలో పని చేస్తున్నాం. ఇది రైతులు, గిరిజనులు, దళితుల ప్రభుత్వం అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఒకప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కడ చూసినా గంజి కేంద్రాలు ఉండేవి.. ఇప్పుడు ఆ గంజి కేంద్రాలు మాయం అయ్యాయి.. పంటల కొనుగోలు కేంద్రాలు ప్రత్యక్షం అయ్యాయని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. గతంలో వలసలు, కరువులకు నిలయంగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రస్తుతం బ్రహ్మాండమైన అద్భుతాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ రాకపోయి ఉంటే నాగర్కర్నూల్ జిల్లా కాకపోయేది. ఎస్పీ, కలెక్టరేట్ కార్యాలయాలు వచ్చేది కాదు. అద్భుతంగా ఈ భవనాలు రూపుదిద్దుకున్నాయి. తెలంగాణ ఉద్యమానికి చరిత్ర ఉంది. ఒకప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో చాలా వెనుకబాటు తనం ఉంది. ఇబ్బందులు ఉన్నాయి. సాగు, తాగునీటికి , కరెంట్కు ఇబ్బంది పడుతున్నారు. ఇవన్నీ అర్థం కావాలంటే పాలమూరు ఎంపీగా ఉండాలని నిర్ణయించుకున్నాను. జయశంకర్ సార్ సూచన మేరకు పాలమూరు ఎంపీగా పోటీ చేసి గెలుపొందాను. ఆ రోజు వాస్తవంగా పాలమూరు జిల్లాలో ఉద్యమం బలంగా లేకుండే. కానీ మీరు చూపించిన ఆదరణతో ఎంపీగా గెలిపించారు. ఉద్యమ చరిత్రలో పాలమూరు జిల్లా పేరు శాశ్వతంగా ఉంటుంది. ఈ జిల్లా ఎంపీగా ఉంటూనే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాను. ఈ జిల్లాను ఎప్పటికీ మరిచిపోను అని కేసీఆర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఎస్పీ, కలెక్టరేట్ను పూర్తి చేసి తన చేత ప్రారంభించుకున్నందుకు జిల్లా యంత్రాంగానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని కేసీఆర్ పేర్కొన్నారు. 19వ కలెక్టరేట్ను ఇవాళ ప్రారంభించుకున్నాం. గద్వాల, మంచిర్యాల కలెక్టరేట్ను కూడా త్వరలో ప్రారంభించుకోబోతున్నాం. ఇవాళ తెలంగాణ అనేక రంగాల్లో అగ్రభాగానా ఉంది. ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న ఇక్కడ ఉన్నారు. ఉద్వేగంతో చాలా గొప్పగా పాటలు రాస్తారు. సహజమైన కవి. వాగు ఎండిపాయేరా, పెద్ద వాగు ఎండిపాయేరా అని వెంకన్న పాటలు రాసారు. దుందుభి నది ఎలా కొట్టుకుపోయిందో వారు చెప్పారు. హెలికాప్టర్లో వస్తున్నప్పుడు ఆ వాగు మీద కట్టిన చెక్ డ్యామ్లు, నీటిని చూసి ఆనందించిపోయాం. నేను, జయశంకర్ సార్ కలిసి తిరుగుతుంటే.. పాలమూరు కరువు గురించి అనేకసార్లు మాట్లాడుకున్నాం. సూర్యాపేట నుంచి కల్వకుర్తి ప్రాంతమంతా ఎడారిలా ఉండేది. అలాంటి కల్వకుర్తిలో లక్ష ఎకరాలకు నీళ్లు పారుతున్నాయి. ఇలాంటివి ఎన్నో ఉన్నాయి. మంచినీటి పథకంలో విజయం సాధించాం. అనేక అవార్డులు, రివార్డులు సాధించాం అని కేసీఆర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, మంత్రులు నిరంజన్రెడ్డి, వేముల ప్రశాంత్రెడ్డి, శ్రీనివాస్గౌడ్, ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్రెడ్డి, బీరం హర్షవర్ధన్రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్తో పాటు జిల్లా అధికారులు, నేతలు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత కొత్త జిల్లాలను సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారు.

9 ఏళ్లలో 23 వేలకు పైగా కొత్త పరిశ్రమలు..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఐటి హబ్ వరకు మోటార్ సైకిల్పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు తెలంగాణలో పరిశ్ర మలకు నీళ్లు, కరెంటు లేక పరిశ్రమలు మూసేసిన రోజుల నుండి నేడు అనేక రంగాల్లో సామాన్యులు సైతం పరిశ్రమలు నెలకొల్పి విజయవంతమైన పరిస్థితికి వచ్చిందన్నారు. నూతనంగా పరిశ్రమలు ఎర్పాటు చేసుకున్న వారికి నేడు 24గంటలు పరిశ్రమ నడిపే విధం గా అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. తెలంగాణలో పరిశ్రమ స్థాపించాలంటే ఆఫీస్ల చుట్టూ తిరిగే అవసరం లేకుండా టిఎస్ఐపాస్ ద్వారా 15 రోజులలో అన్ని అనుమతులు లభించే విధంగా పారిశ్రామిక విధానాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చినపట్టి నుండి 9 ఏళ్లలో 23 వేలకు పైగా కొత్త పరిశ్రమలు, 17 లక్షల మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని వివరించారు. ఒకప్పుడు వారంలో కేవలం 4రోజులు పరిశ్రమలు నడుపుకుని మిగతా మూడు రోజులు పవర్ హాలిడే ప్రకటించిన అంశాన్ని గుర్తు చేశారు. గ్రానైట్ పరిశ్రమను కడు పులో పెట్టుకుని కాపాడుకున్నది ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్ర మే అని అన్నారు. బహుళజాతి ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ తయారీ కంపెనీ ఫాక్స్కాన్ టెక్నాలజీ గ్రూప్ తెలంగాణలో తయారీ ప్లాంట్ను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రైవేటు రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు విస్తృతమయ్యాయని, ఇదే విషయాన్ని తాజాగా

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఎగుమతుల ప్రో త్సాహక మండలి (ఎంఎస్ఎంఈ) నివేదిక వెల్లడించిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని పారిశ్రామిక విధానం తీరును మరోసారి జాతీయ స్థాయిలో ఎలుగెత్తిచాటిందన్నారు. అనంతరం ఉత్తమ పారిశ్రామిక వేత్తలకు ప్రసంశా పత్రాలు, మేమెంటోలు ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎమ్మెల్యే రాములు నాయక్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పరిశ్రమల శాఖ అజయ్ కుమార్, వివిధ కంపెనీల సిఇఓలు అధికారులు ఉన్నారు.

అమెరికా పర్యటనకు ప్రధాని మోదీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానమంత్రులు ఈ భేటీలో పాల్గొనడానికి భారత్కు రానున్నారు. ఈ భేటీ అజెండాలో చేర్చాల్సిన అంశాలు, ప్రస్తావనకు తీసుకుని రావాల్సిన విషయాలపైనా మోదీ.. జో బైడెన్తో చర్చిస్తారు. 2021లో మోదీ అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. అప్పట్లో వైట్ హౌస్ను సందర్శించారాయన. అది– క్వాడ్ సమ్మిట్లో భాగం. భారత్ సహా అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాలకు క్వాడ్లో సభ్యత్వం ఉంది. అమెరికా వేదికగా జరిగిన క్వాడ్ సమ్మిట్లో పాల్గొనడానికి అప్పట్లో మోదీ ఆ దేశ పర్యటన చేపట్టారు. ఈ సారి మాత్రం దీనికి భిన్నంగా ఆయన పర్యటన సాగబోతోంది. తమ దేశ పర్యటనకు వచ్చే మోదీకి జో బైడెన్ నుంచి అరుదైన ఆహ్వానం లభించింది. జూన్ 22వ తేదీన వైట్ హౌస్న్లు ఏర్పాటు చేసే విందుకు హాజరు కావాలంటూ జో బైడెన్, అమెరికా ప్రథమ మహిళ జిల్ బైడెన్ నుంచి మోదీకి ఆహ్వానం అందింది. అమెరికా అధ్యక్షుడు, ఆయన భార్య.. భారత ప్రధానికి వైట్ హౌస్లో విందు ఏర్పాటు చేయడం సుదీర్ఘ విరామం తరువాత ఇదే తొలిసారి.

అదే సమయంలో అమెరికన్ కాంగ్రెస్ సంయుక్త సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు ప్రధాని మోదీ. ఈ మేరకు అమెరికా హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ స్పీకర్ కెవిన్ మెక్కార్థీ పంపించిన ఆహ్వానాన్ని అంగీకరించారు. ఈ మేరకు మోదీ తన అధికారిక ట్విట్టర్ అకౌంట్లో దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేశారు. ఈ నెల 22వ తేదీన అమెరికన్ జాయింట్ కాంగ్రెస్ను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. సెనేటర్ లీడర్ చార్లెస్ షుమెర్, హౌస్ స్పీకర్ కెవిన్ మెక్కార్థీ, సెనేట్ రిపబ్లికన్ లీడర్ మిచ్ మెక్కానెల్, హౌస్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్ హకీమ్ జెఫ్రీస్ ఆహ్వానాన్ని అంగీకరించానని, దీన్ని తనకు దక్కిన గౌరవంగా భావిస్తోన్నానని మోదీ పేర్కొన్నారు. మరోసారి కాంగ్రెస్ జాయింట్ మీటింగ్లో ప్రసంగించడానికి ఎదురు చూస్తోన్నానని మోదీ అన్నారు.

అమర్‌నాథ్ యాత్రలో దాడికి.. పాక్ ఉగ్రవాదుల కుట్ర..?

జమ్మూ : త్వరలో జరగనున్న వార్షిక అమరనాథ్ యాత్ర కు ఉగ్ర ముప్పు పొంచి ఉంది. ఈ యాత్రను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయాలని పాకిస్థాన్ కేంద్రంగా విధ్వంసాలకు పాల్పడే ఉగ్రవాదులు కుట్ర పన్నుతున్నట్లు సమాచారం రావడంతో భద్రతా సంస్థలు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియాల్లో కథనాలు వచ్చాయి. అమర్నాథ్ యాత్ర కాన్వాయ్, భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరగొచ్చని నిఘా వర్గాల నుంచి సమాచారం వచ్చినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఇద్దరు కశ్మీరీ యువకులకు దాడి బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. రాజౌరీ–పూంఛ్, పిర్ పంజాల్, చీనాబ్ వ్యాలీ తదితర ప్రాంతాల్లో ఉగ్రదాడులు జరగొచ్చని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దీంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. దాడులకు పాల్పడతారని అనుమానిస్తున్న ఆ ఇద్దరు యువకుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. వారి ఇళ్లు, కుటుంబసభ్యులపైనా నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. దక్షిణ కశ్మీర్లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్నాథ్ పుణ్యక్షేత్ర వార్షిక యాత్ర జులై 1 నుంచి ప్రారంభం కానుంది. ఆగస్టు 31 వరకు యాత్ర కొనసాగుతుంది. ఈ మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు ఏటా లక్షల మంది యాత్ర చేపడతారు. అయితే, ఈ యాత్రకు ఉగ్రవాదుల ముప్పు పొంచి ఉన్నట్లు ఎప్పటికప్పుడు నిఘా వర్గాలు హెచ్చరిస్తూనే ఉంటాయి. 2017లో అమర్నాథ్ యాత్రికుల బస్సుపై లష్కరే తోయిబా ఉగ్రవాదులు జరిపిన దాడిలో 8 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

పర్యావరణం, పరిశ్రమల రంగాల్లో అద్భుతమైన ప్రగతి

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్న రాష్ట్రం మన తెలంగాణ మాత్రమే అని గుర్తు చేశారు. టీఎస్ ఐపాస్ విధానంలో 15 రోజుల్లో అనుమతులు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ. అమెరికాలో కూడా ఇలాంటి విధానం లేదు అని అక్కడి పారిశ్రామిక వేత్తలు చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. మానవ చరిత్రలో మూడవ అతి పెద్ద కార్యక్రమం మన హరితహారం కార్యక్రమం అని కేటీఆర్ తెలిపారు. భవిష్యత్ తరాలకు పచ్చటి వాతావరణం అందిస్తున్నామని పేర్కొన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా పల్లెలు, పట్టణాలకు పలు జాతీయ అవార్డులు వచ్చాయన్నారు. తెలంగాణలోని మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారు. తెలంగాణను అవహేళన చేసిన వాళ్ళు కనుమరుగు అయ్యారని పేర్కొన్నారు. 60 ఏండ్లలో జరగని పనిని ఈ తొమ్మిదేండ్లలో కేసీఆర్ చేసి చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇతర దేశాలకు పాఠాలు నేర్పుతుంది అని అమెరికా ఇంజనీర్లు అన్నారు. అది తెలంగాణకు దక్కిన గొప్ప గౌరవం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

నిజం బయటికి రావాల్సిందే..

కటక్: ఒడిశా రైలు ప్రమాద ఘటనకు సంబంధించి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, రైల్వే శాఖ మాజీ మంత్రి మమతా బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైలు ప్రమాదానికి సంబంధించి నిజానిజాలు బయటికి రావాలని డిమాండ్ చేశారు. నిజాలను తొక్కిపెట్టడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. నిజాలు బయటికి వచ్చే వరకు తాను డిమాండ్ చేస్తూనే ఉంటానని హెచ్చరించారు. శ్రీరామచంద్ర భంజా మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఒడిశా రైలు ప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'మనం (రాజకీయ నాయకులం) ప్రజల కోసం పనిచేయాలి. మనం ప్రజలకు అండగా ఉండాలి. తప్పనిసరిగా నిజం బయటికి రావాలని మేం కోరుకుంటున్నాం. నిజాన్ని అణిచిపెట్ట కూడదు' అని మమతాబెనర్జి వ్యాఖ్యానించారు.

కర్ణాటకలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జూన్ 30న ఉపఎన్నిక

బెంగళూరు: కర్ణాటకలో ఖాళీగా ఉన్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఉప ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. కర్ణాటక లెజిస్లేటివ్ కౌన్సిల్కు ఉప ఎన్నికలు జూన్ 30న జరుగుతాయని తెలిపింది. గతంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన బాబూరావు చించన్సూర్, ఆర్.శంకర్, సవాడి లక్ష్మణ్ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచారు. దీంతో తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఖాళీగా ఉన్న ఆ మూడు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల పదవీకాలం జూన్తో ముగియడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎమ్మెల్యేలు సవాడి లక్ష్మణ్, బాబూరావు చించన్సూర్ పదవీకాలం జూన్ 14న, జూన్ 17న ముగియగా, ఆర్ శంకర్ పదవీకాలం జూన్ 30తో ముగుస్తుంది.

కర్ణాటక లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపఎన్నికల షెడ్యూల్ ఇదే..

జూన్ 13: నోటిఫికేషన్ జారీ
జూన్ 20: నామినేషన్ వేసేందుకు చివరి తేదీ
జూన్ 21: నామినేషన్ల పరిశీలన
జూన్ 23: అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీ
జూన్ 30: పోలింగ్ తేదీ
జూన్ 30: ఓట్ల లెక్కింపు

జూన్ 30న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య పోలింగ్ జరగనుండగా, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

ఢిల్లీ వెళ్లి చూడండి..

వాషింగ్టన్: భారత్లోని ప్రజాస్వామ్యం గురించి అమెరికా అద్భుతంగా ప్రశంసించింది. భారతదేశం ఒక శక్తిమంతమైన ప్రజాస్వామ్యం అని మీరు న్యూఢిల్లీ వెళ్తే అది మీకు కచ్చితంగా కనిపిస్తుందని అమెరికా వైట్హౌస్ కోఆర్డినేటర్ జాన్ కిర్బీ అన్నారు. మీరే అక్కడకు వెళ్లి స్వయంగా తెలుసుకోగలరని కూడా అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎవరితోనైనా ఆందోళనకర విషయాలు ఉంటే చెప్పడానికి వెనుకాడం, సిగ్గుపడం. ఆఖరికి స్నేహితులైన.. కలిసి పని చేయాల్సి వచ్చినా.. కూడా కచ్చితంగా దీని గురించి చెప్పేస్తామని కిర్బీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనను ఉద్దేశిస్తూ..ఈ పర్యటన ఇరు దేశాల మధ్య బలమైన భాగస్వామ్యం, స్నేహం మరింతగా అభివృద్ధి చేయడానికి ఉద్దేశించింది. ఇది ఇలానే ముదుకు సాగాలని ఆశిస్తున్నానని కిర్బీ అన్నారు. అనేక స్థాయిలలో భారత్ అమెరికాకు బలమైన భాగస్వామి అని కిర్బీ అన్నారు. మీరు షాంగ్రిలా సెక్రటరీలో ఆస్టిన్ (అమెరికా రక్షణ మంత్రి) భారత్తో కొన్ని అదనపు రక్షణ సహకారానికి సంబంధించిన పలు అంశాలను ప్రకటించడం చూశారు. వాస్తవానికి ఇరు దేశాల మధ్య చాలా భయంకరమైన ఆర్థిక వాణిజ్యం ఉంది. అదీగాక భారతదేశం ఇప్పుడు ఒక పసిఫిక్ క్యాడ్లో సభ్య దేశం. అలాగే ఇండో పసిఫిక్ భద్రతకు సంబంధించిన కీలక స్నేహితుడు, భాగస్వామి అని కిర్బీ పేర్కొన్నారు. అంతేగాదు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షికంగానే కాకుండా, బహుపాక్షికంగా అనేక స్థాయిలలో భారతదేశం కచ్చితం ముఖ్యమైన

బిఆర్ఎస్ పాలనలోనే విద్యా ఉపాధి అవకాశాలు

సిద్దిపేట అర్బన్, జూన్ 6, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాతనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు కోడెల నరేష్ యాదవ్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం బొగ్గులోని బండ, బక్రిచెప్యాల గ్రామాల్లో మంగళవారం బిఆర్ఎస్వి ఆత్మీయ ససమావేశాలు నిర్వహించి నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. బొగ్గులోని బండ బిఆర్ఎస్వి గ్రామ శాఖ అధ్యక్షులుగా అందె అంకుశం, ఉపాధ్యాక్షులుగా బైరి సాగర్, ప్రధాన కార్యదర్శిగా అందె యాదగిరితోపాటు 18 మందితో కూడిన కార్యవర్గాని ఎన్నుకున్నారు. బక్రిచెప్యాల గ్రామ శాఖ అధ్యక్షులుగా పెంబర్ల రాకేష్, ఉపాధ్యక్షులుగా జక్కుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల ప్రశాంత్తోపాటు 18 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోనాల రంగం, పయ్యావుల శ్యామ ప్రశాంత్, అందె నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మల్లన్న దర్శనానికి రానున్న ఎమ్మెల్సీ కవిత

కొమురవెల్లి, జూన్ 06, మనం న్యూస్ః భారత్ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ శాసన మండలి సభ్యులు కల్వకుంట్ల కవితను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితను త్వరలోనే శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి రావాల్సిందిగా కోరగా వెంటనే స్పందించి త్వరలోనే వస్తానని తెలిపారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారన్నారు.

తాత గురవయ్యకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

కారేపల్లి రూరల్, జూన్ 6 (మనం న్యూస్) : టి యు డబ్ల్యూ జే (ఐజేయు) ఖమ్మం జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ తాత శ్రీనివాసరావు తండ్రి తాత గురువయ్య (85)కు మంగళవారం రాష్ట్ర సభ్యులు లావుడియా రాములు నాయక్ నివాళులు అర్పించారు. మంగళవారం గురవయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే విశ్వనాథపల్లి గ్రామంలోని గురవయ్య మృతదేహాన్ని సందర్శించి కులమాలలు వేసి నివాళులర్పించారు. గృహకుమార్ తాత శ్రీనివాసరావు సీనియర్ జన్మదిన కొనసాగుతున్నారు. తాతా శ్రీనివాసరావును పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షకార్యదర్శులు పెద్ద బోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గి నేని శ్రీనివాస్, మండల రైతు బంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, నాయకులు కృష్ణ రెడ్డి, చాగంటి కోటయ్య, సర్పంచ్ మాలోత్ కిషోర్, సొసైటీ డైరెక్టర్ మర్కకట్ల రోశయ్య, భూక్య రాంకిషోర్ నాయక్, యువజన అధ్యక్షులు ఎర్రబెల్లి రఘు, తెలంగాణ ఉద్యమకారుడు జూపల్లి రాము, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి, గ్రామ శాఖలు బాణోత్ రూప్ల, జాల సాంబ, బాణోత్ వీరన్న(చక్రం), బాణోత్ భాస్కర్, కార్యాలయం ఇంచార్జి తొగరు శ్రీను మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు విస్తృత పర్యటన

దమ్మపేట, జూన్ 6(మనం న్యూస్) ః మండలంలో మంగళవారం జరిగిన పలు కార్యక్రమాల్లో అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా పెద్దగొల్లగూడెం (గ్రామం)లో పాశం రమణయ్య- సుభద్ర దంపతుల మనవడు(పాశం చరణ్ - శిరీష దంపతుల కుమారుడు) సాంకేత్ అన్నప్రాసన వేడుకలో పాల్గొనీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జలగం వాసు,రావుల శ్రీను, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం రాచురిపల్లి గ్రామంలో సోయం బాబు - రుక్మిణి దంపతుల కుమార్తె అరుణ వివాహ వేడుకలో పాల్గొనీ ఆశీర్వదించారు. లచ్చాపురం గ్రామంలో సర్పంచ్ తోట రాజు ఆహ్వానం మేరకు వారి నూతన ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంకత ఉమా మహేశ్వరరావు, మాజీ ఎంపీపీ అల్లం వెంకమ్మ, ఎంపీటీసీ నాయుడు శ్రీను, సర్పంచ్ రూప సింగ్, పాశం సుగుణ, పాశం ప్రసాద్, రావూరి వీరయ్య, కోట కాన్నారావు, సోయం బాబు, గోవింద్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆర్థిక భారం తగ్గించడానికి రోబోటిక్ యంత్రం తోడ్పాటు

నంగునూరు, జూన్ 06, మనం న్యూస్ : రైతుల ఆర్థిక భారం తగ్గించడానికి రోబోటిక యంత్రం ఎంతగానో తోడ్పడుతుందని మాజీ ఎంపిపి ఎంపిపి జాప శ్రీకాంత్రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతుల వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి, సొసైటీ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంటలో ఫామ్ సాథి అనే అంకుర సంస్థ తయారు చేసిన కలుపు, మందు పిచికారీ చేసే రోబోటిక్ యంత్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోబో యంత్రం పని తీరును రైతులకు వివరించి రోబో యంత్రం ద్వారా కలుగు ప్రయోజనాలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోబోలను వాడి రైతుల పొలంలోని కలుపును తీసివేయడం, స్ప్రేను సులభతరం చేసుకోవచ్చునని వివరించారు.

ఇతర పరికరాలతో పోలిస్తే 50 శాతం వరకు తక్కువ ఖర్చుతో పొలాన్ని సేద్యం చేసుకోవచ్చన్నారు. రిమోట్ కంట్రోల్ ద్వారా రొబోట్లను ఆపరేట్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, పాలమాకుల సొసైటీ ఛైర్మన్ ఎల్లంకి మహిపాల్రెడ్డి, ఏఎంసి వైస ఛైర్మన్ తిప్పని నాగేందర్, ఎంపిటిసి బెదురు తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్, జగ్గని బాబు, నాగరపు కృష్ణ, కంపెనీ సిఈఓ సుశాంత్, సిటిఓ ఆదిత్య, కంపెనీ ప్రతినిధులు శ్రావణ్, విజయ్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దేశానికే దిక్సూచి తెలంగాణ

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్రెడ్డి

దుబ్బాక, జూన్ 6, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ అన్ని రంగాల్లో ముందంజలో ఉందని ప్రజాహిత ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్రెడ్డి అన్నారు. మంగళవారం రోజున దశాబ్ది ఉత్సవాల గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందని, నాడు ఆంధ్రాపాలకుల చేతిలో దగాపడ్డ తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించాక అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. తాగునీటి రంగంలోకానీ, వ్యవసాయ రంగంలోకానీ, విద్యుత్ రంగంలో కానీ రాష్ట్రం అభివృద్ధిలో ముదంజలో ఉందన్నారు. రాష్ట్రం ప్రవేశపెట్టిన పథకాలను కేంద్రం కూడా పేరు మార్చి అవే పథకాలను ప్రవేశపెడుతుందని, దీన్ని బట్టే తెలంగాణ ప్రభుత్వ పథకాలు ఎంత గొప్పగా ఉన్నాయో తెలుస్తుందన్నారు. తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను వివరిస్తామన్నారు. నేడు ప్రతి ఇంటిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండాఎగరిగేలా కృషి చేస్తామన్నారు.

ప్రైవేటు స్కూల్ వద్దు... ప్రభుత్వ బడులే ముద్దు

- దళిత బహుజన ఉద్యమ జిల్లా నాయకులు చందా రాజు

తొగుట, జూన్ 06, మనం న్యూస్ః డబ్బులు చెల్లించి ప్రైవేటు పాఠశాలలకు పంపడం కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించాలని దళిత బహుజన ఉద్యమ జిల్లా నాయకులు చందా రాజు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చందాపూర్ గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆయన గ్రామంలో ప్రైవేటు స్కూళ్లు వద్దు.. ప్రభుత్వ బడులే ముద్దు అనే నినాదంతో ఇంటింటికి తిరిగి క్యాంపెయినింగ్ చేశారు. ఈ సందర్భంగా చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర్ మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో అనేక వసతులు కల్పించారని, విద్యార్థులందరికీ డ్యుయల్ డెస్క్లు, గ్రీన్ చాక్ బోర్డులు, రెండు జతల యూనిఫామ్లు, తాగునీటి వసతి వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈసారి విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు నోట్బుక్కులు పంపిణీ చేస్తుందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, అందులో భాగంగా రాగిజావా అందిస్తుందన్నారు. ప్రభుత్వ బడుల్లో ప్రైవేటు స్కూళ్లకు మించిన బోధన అన్ని రకాల సదుపాయలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

తెలంగాణలో పరిశ్రమల స్వర్ణయుగం

- బిఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ
- 9 ఏండ్లలో 17 లక్షల మందికి ఉపాధి
- ఐటీలోనూ తెలంగాణ మేటి - మారిన తెలంగాణ ముఖ చిత్రం

ఖమ్మం, జూన్ 6(మనం బ్యూరో) : సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రపంచంలోనే నెంబర్ వన్ పారిశ్రామిక విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పారిశ్రామిక దినోత్సవం లో భాగంగా మంగళవారం ఇక్కడ ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్రం వివక్ష చూపినా అద్భుత పారిశ్రామిక ప్రగతిని సాధించామని చెప్పారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ అవిరళ కృషి వల్ల నేడు తెలంగాణ పరిశ్రమలకు స్వర్ణయుగంగా మారిందన్నారు. 9 ఏండ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణాను 23 వేల పరిశ్రమలకు అడ్డాగా మార్చారని అన్నారు. ఈ పరిశ్రమల ద్వారా 17 లక్షల మందికి ఉపాధి కల్పించడం జరిగిందని నామ పేర్కొన్నారు. పెట్టుబడులకు స్నేహ పూర్వక హస్తాన్ని అందిస్తున్న ఫలితంగా ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఐటీ, ఔషధాలు, ఆహార శుద్ధి, విమానయానం తదితర రంగాల్లో తెలంగాణా దూసుకుపోతుందని అన్నారు. 2015లో టీఎస్ ఐపాస్ చట్టాన్ని తీసుకురావడంతో ప్రపంచ స్థాయి కంపెనీలు తెలంగాణ వైపునకు వస్తున్నాయని చెప్పారు. పెట్టుబడులకు అడ్డంకులు తొలగి, సులభతర అనుమతులు వల్ల రాష్ట్ర పారిశ్రామిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. పరిశ్రమలకు కావాల్సిన భూమి, ప్రపంచ స్థాయి మౌళిక వసతులు కల్పించడం, స్నేహ పూర్వక విధానాలు, మెరుగైన ప్రోత్సాహాకాల్లో తెలంగాణకు ఎదురు లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో 1.45 లక్షల ఎకరాలను పరిశ్రమలకు కేటాయించాలని నిర్ణయించి, ఇప్పటికే 28 వేల ఎకరాల భూమిని వివిధ కంపెనీలకు కేటాయించడం కూడా జరిగిందని చెప్పారు. హెలీకాప్టర్ బాడీ నుంచి కార్గో విమానాల తయారీ వరకు తెలంగాణ దూసుకు పోతుందన్నారు. వ్యాక్సిన్ల తయారీ, ఔషధాల తయారీలో తిరుగులేని ఆదిపత్యాన్ని సొంతం చేసుకున్నామన్నారు. ఫోన్లు తయారు చేస్తున్న ఫాక్స్కాన్ సంస్థ కూడా తెలంగాణలో అతి పెద్ద ఫోన్ల తయారీ కేంద్రాన్ని నెలకొల్పిందని, ఆహార శుద్ధి రంగంలో మరింత దూకుడు పెంచామన్నారు. 2017-21 మధ్య కాలంలో టీఎస్ ఐపాస్ ద్వారా 2,140 యూనిట్లుకు అనుమతులు ఇవ్వడం ద్వారా రూ.2,376.7 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఫార్మాసిటీలు, ఇండస్ట్రియల్ పార్కులు పెద్ద ఎత్తున స్థాపించడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు ఎగుమతుల్లోను తెలంగాణ హవా విపరీతంగా ఉందన్నారు. అంతర్జాతీయ, ప్రపంచ మార్కెట్ కు దేశం నుంచి జరుగుతున్న ఎగుమతుల్లో 5 రాష్ట్రాల నుంచే జరుగుతుండగా అందులో తెలంగాణా కూడా ఒకటి కావడం గర్వకారణమన్నారు. 2021-22లో తెలంగాణ నుంచి రూ.2,65,510 కోట్ల విలువైన సరుకు సేవలు అంతర్జాతీయ మార్కెట్ కు ఎగుమతి అయినట్లు 2022 ఆర్థిక నివేదిక వెల్లడించిందని, దేశం నుంచి సరుకు రవాణా చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ 4వ స్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణ నుంచి అమెరికా, చైనా, బంగ్లాదేశ్, రష్యా, యునైటెడ్ కింగ్ డమ్, సింగపూర్, బ్రెజిల్, జర్మనీ, జపాన్, టర్కీతదితర దేశాలకు సరుకు రవాణా అవుతోందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖచిత్రం పూర్తిగా మారిందన్నారు. 2035 నాటికి తెలంగాణా ఐటీ ఎగుమతులు రూ.2.50 లక్షల కోట్లకు పెంచడమే లక్ష్యంగా తెలంగాణా ప్రభుత్వం ముందుకెళుతుందని అన్నారు. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 26 శాతం ఉన్నాయని, ఐటీ ఉద్యోగాలు 24 శాతం వృద్ధి చెందాయన్నారు. 20 కి పైగా బహుళజాతి ఐటీ కంపెనీలు పని చేస్తున్నాయని, తెలంగాణా ప్రభుత్వం ప్రత్యేకించి, ఐటీ పాలసీలను రూపొందించి, సమర్ధవంతంగా అమలు చేయడంతో ఐటీ పరిశ్రమ మరింతగా అభివృద్ధి చెంది, మారుమూల ప్రాంతాలకు సైతం విస్తరిస్తూ ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరుస్తుందని అన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున పారిశ్రామిక ప్రగతి

ఉమ్మడి ఖమ్మం జిల్లా పారిశ్రామిక ప్రగతి లో శరవేగంగా దూసుకుపోతోందని ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వం కావాల్సిన మౌలిక వసతులు, వనరులను కల్పించడంతో పారిశ్రామిక ప్రగతి పరిఢవిల్లుతుందని అన్నారు. సింగరేణి బొగ్గు గనులు, గ్రానైట్ పరిశ్రమలు, బుగ్గపాడు ఫుడ్ పార్క్, ఇండస్ట్రియల్ పార్కులు , తదితర పరిశ్రమలలో ఖమ్మం జిల్లా పురోగమిస్తుందని నామ చెప్పారు. తెలంగాణా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లాలో పరిశ్రమలకు పెద్ద ఎత్తున భూ కేటాయింపులు చేసిందన్నారు.. జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు.. ఖమ్మం ఖానాపురం గ్రామం వద్ద , అన్నారుగూడెంలో ఇండస్ట్రియల్ పార్కులు, ఖమ్మంలో రెండు ఐటీ హబ్బులు, సత్తుపల్లి మండలం బుగ్గపాడులో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందు కోసం 56.15 ఎకరాల భూమిని కేటాయించడం జరుగిందని తెలిపారు. అనేక ప్రోత్సహాకాలతో గ్రానైట్ పరిశ్రమను అభివృద్ధి చేయడం వల్ల 500 దాకా గ్రానైట్ పరిశ్రమలు జిల్లా లో విస్తరించాయని చెప్పారు. అలాగే షుగర్ ఫ్యాక్టరీల అభివృద్ధి కి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని రఘునాధపాలెం మండలంలో స్పెషల్ ఫుడ్ జోన్ ప్రాజెక్టు ఏర్పాటుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో టీఐపాస్ ద్వారా రూ.1295.30 కోట్ల పెట్టుబడులు తో 925 యూనిట్లకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. దీని ద్వారా 10484 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని నామ చెప్పారు. అలాగే టి ఐడియా పథకం కింద 2014 నుంచి 2023 మార్చి వరకు 2329 దరఖాస్తులు రాగ వారికి రూ.68.85 కోట్ల మేర రాయితీలు ఇవ్వడం జరిగిందని నామ పేర్కొన్నారు.

నేడు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై జాక్ ఆధ్వర్యంలో చర్చ

చేర్యాల, జూన్ 06, మనం న్యూస్: చేర్యాలను రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలని కోరుతూ నేడు ఉదయం 10 గంటలకు కొమురవెల్లి - కొండపోచమ్మ మెయిన్ రోడ్డు శివసూ ర్యాంశ కాటేజెస్ రసూలాబాద్ ఎల్లమ్మ దేవాలయం పక్కన రాజకీయ పక్షాలతో జాక్ ఆధ్వర్యంలో చర్చా కార్యక్రమం ఏర్పా టు చేయనున్నట్లు జాక్ నాయకులు తెలిపారు. ఇందులో చేర్యా ల, మద్దూరు, కొమురవెల్లి, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీజేపి, టిడిపి, బిఎస్పి నాయకులు, వార్డు , బ్లాక్ నాయకులు, సిపిఐ నాయకులతోపాటు ఉద్యోగ సంఘం, మహిళా సంఘాలతోపాటు తదితరులు హాజరవుతారన్నారు. ఈ చర్చలో అందరూ పాల్గొని చేర్యాల ప్రాంత అస్తిత్వం కోసం జరుగుతున్న డివిజన్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని రెవెన్యూ డివిజన్ జాక్ ఛైర్మన్ చక్రధారి భైరవభట్ల విజ్ఞప్తి చేశారు. నేడు ఉదయం 10 గంటలకు అందరూ కాటేజెస్ వద్దకు చేరుకోవాలని, చర్చ అనంతరం 01 గంటలకు భోజనాలతో కార్యక్రమం ముగుస్తుందన్నారు.

పరకాల ప్రజలకు దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చల్లా

- క్యాంపు ఆఫీసులో జెండా ఆవిష్కరించి, అమరధామం వద్ద నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చల్లా

వరంగల్, జూన్ 6, మనం ప్రతినిధి : తెలంగాణ ప్రజలకు, పరకాల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపా రు. మంగళవారం పరకాల పట్టణంలోని క్యాంప్ ఆఫీసులో జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం పట్టణంలోని అమ రధామం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి జాతీ య జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ స్వయం పాలన తొమ్మి దేండ్లు పూర్తి చేసుకుని పదవ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి, తెలంగాణ ప్రజలకు, పరకాల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. గత పాలకుల కుట్రలు ఛేదిస్తూ అమరుల త్యాగాల స్ఫూర్తితో మూడున్నర కోట్ల ప్రజలు పోరాడి, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ పదవసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సంబరాలు 21 రోజులు ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు, మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం

- సీఎం రిలీఫ్ ఫండు చెక్కు అందజేత

ఆళ్లపల్లి, జూన్ 6 (మనం న్యూస్)ః ప్రభుత్వ విప్పు పినపాక శాసనసభ్యులు ఎమ్మెల్యే రేగ కాంతారావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని మర్కోడు గ్రామం నికి చెందిన తాళ్లపల్లి రంజిత్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జడ్పిటిసి కొమరం హనుమంతరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు కొమరం శంకర్ బాబు, చేతుల మీదుగా అందించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమం పథకాలు అమలు చేస్తున్నారని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేదలకు ఒక వరం అని అన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు యాసారపు బాబు, మార్కోడు గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రవి కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి రాంబాబు, సర్పంచులు పాయం వెంకటనారాయణ, కొమరం నరసింహారావు, తాళ్లపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేటలో జరగనున్న సాగునీటి పండుగ

- సీఎం కేసీఆర్ దీవెనతో, ఎమ్మెల్యే పెద్ది కషితో సాకారమైన ''జల కల''
- రూ 336 కోట్లతో రామప్ప-పాఖాల ప్రాజెక్టు నిర్మాణం... రెండు పంటలకు సాగునీరు..
- రూ 225 కోట్లతో రామప్ప-రంగరాయ చెరువు ప్రాజెక్టు నిర్మాణం
- గోదారమ్మ రాకతో పులకించిన రైతులు
- చేను చెలకలకు ''శ్రీరామ రక్ష'' గా ఎస్సారెస్పీ
- ఎస్సారెస్పీ, డిబిఎం - 38,40,48 కాలువల ద్వారా నర్సంపేటలోని 46,333 ఎకరాలకు సాగు నీరు
- 100 శాతం నర్సంపేటకు గోదావరి నది జలాలు
- నేటి ''సాగునీటి దినోత్సవాన్ని'' విజయవంతం చేయండి
- నర్సంపేట పట్టణంలో రైతులచే ర్యాలీ.. సభ...
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

వరంగల్, జూన్ 6, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 7 వ తేదీని పురస్కరించుకొని ''సాగునీటి దినోత్సవం'' జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కార్యక్రమం మేరకు నేడు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీటి రంగంలో సాధించిన రికార్డు స్థాయి ప్రగతిని వివరిస్తూ నియోజకవర్గంలో రైతులతో ర్యాలీని నిర్వహించిన అనంతరం సభను ఏర్పాటుచేయనున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలియజేశారు. ఇట్టి సభలో అత్యధిక శాతం నిధులు వెచ్చించి బహత్తర ప్రాజెక్టులను శరవేగంగా నిర్మించిన విషయాన్ని ఎమ్మెల్యే స్పష్టంగా వివరించనున్నారు. ప్రముఖంగా ప్రపంచంలో కెల్లా అతిపెద్ద ఎత్తిపోతల బహుళార్థ సాధక సాగునీటి ప్రాజెక్టు మూడున్నర ఏళ్ల రికార్డు సమయంలో పూర్తి చేసిన ఘనతను తెలియజేయనున్నారు. ఇదేవిధంగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో చెక్ డ్యాం లను నిర్మించడం వల్ల భూగర్భ జలాల స్థాయి విపరీతంగా పెరిగిన విషయాన్ని కూడా స్పష్టం చేయనున్నారు. అందులో భాగంగా రూ 36 కోట్లతో 39 కిమీ మేరకు నీటి నిల్వను ఉంచే 13 చెక్ డ్యాంల నిర్మాణాన్ని నర్సంపేటలో చేసుకోవడం జరిగింది. రూ 336 కోట్లతో రామప్ప-పాఖాల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేసుకొని రెండు పంటలకు వంద శాతం నీటిని అందించడం జరిగింది. రూ 225 కోట్లతో రామప్ప-రంగరాయ చెరువు ప్రాజెక్టు ప్రధాన పనులు పూర్తిచేసుకోవడంతో పాటు రెండు ఏండ్లుగా వస్తున్న గోదావరి జలాలు, మరో ఆరు నెలల్లో పంట కాలువలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయనున్నది. నర్సంపేట నియోజకవర్గంలోని చెక్ డ్యాంలు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల ద్వారా దాదాపు 1,26,099 ఎకరాల ఆయకట్టుని స్థిరీకరించి సాగునీరు అందింస్తున్నాము. రూ 8 కోట్లతో మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నవి. ఈ సందర్భంగా ప్రభుత్వ యొక్క కషిని రాష్ట్రమంతా సస్యశ్యామలమైన తీరును కళ్లకు కట్టినట్టుగా వివరించనున్నారు. అదేవిధంగా ''జూన్ 8 న'' ఊరూరా ''చెరువుల పండగ'' కార్యక్రమాన్ని కూడా గొప్పగా ప్రతి గ్రామంలో రైతులను, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నిర్వహించ తలపెట్టనున్నారు. రూ 66 కోట్లతో మిషన్ కాకతీయ ఫేస్ 1,2,3,4 ల ద్వారా 272 చెరువుల అభివద్ధి, తద్వారా 32,287 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేయడం జరిగింది. ఈ రెండు కార్యక్రమాలను దిగ్విజయం చేయాల్సిందిగా నియోజవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు ముఖ్యంగా రైతు సోదరులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

చెరువుల పండుగకు ఏర్పాట్లు పూర్తి

- ఎంపిడిఓ ఎండి ఖాజా మోయినుద్దీన్

నర్మెట్ట, జూన్ 6, మనం న్యూస్ : దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలో రేపు గురువారం నిర్వహించనున్న చెరువుల పండగకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ ఎండి ఖాజా మోయినుద్దీన్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల ంలోని 11 చెరువుల వద్ద పరిసరాలను శుభ్రం చేయించి విద్యుత్ దీపాలంకరణ, కట్టమైసమ్మకు బోనాలు, బతుకమ్మ పండగ సామూ హిక భోజనాలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన తెలి పారుధప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సుకేషు నరేష్, ఎఫ్ఎ భూక్య రమేష్, ఎఫ్ఏ ఎల్లయ్య, సర్పంచులు ఏ కమలాకర్, రెడ్డి జాల శ్వేతా కిషన్, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు, ఆశలు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు, పోషకాహారంపై అవగాహన

చిల్పూర్, జూన్ 6, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్టేషన్ ఘన్పూర్ నియోజక వర్గంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, పోషకాహారం పై అవగాహన కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. దశాబ్ద ఉత్సవాల భాగంగా ఐదవ రోజు చిల్పూర్, స్టేషన్గన్పూర్ మండలాల్లో ఆయా మండల కేంద్రాల్లో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమంలో నిర్వహించి వారికి పోషకాహార విలువలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వారు తీసుకునే ఆహారాలపై జాగ్రత్త వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ఆకుకూరలు కూరగాయలు మొలకెత్తిన విత్తనాలు అందుబాటులో దొరికే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా న్యూట్రి గార్డెన్ లో మొక్కలు నాటారు. కార్యక్రమానికి స్థానిక వార్డు మెంబర్ గోనెల రేణుక విఓ ఏ భాగ్యలక్ష్మి మునిగాల రాణి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా గర్భిణీలు నీలా పూజిత, గోడల రాజేశ్వరి, గోనెల శిరీష, సాగ మాధవి హాజరు కాగా వారికి శ్రీమంతాలు నిర్వహించారు.

తాడిచెర్లలో ఇంట్లో అకస్మాత్తుగా మంటలు

- కాలిపోయిన దుస్తులు
- తీవ్ర భయాందోళనలో గ్రామస్తులు

మల్హార్, జూన్ 6, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం తాడిచెర్ల జెన్కో ఓపెన్ కాస్ట్ డేంజర్ జోన్ పరిధిలోని (చెరువు కట్ట క్రింద) మందపల్లి పోచయ్య అనే వ్యక్తి ఇంట్లో తరచూ భూగర్భం నుంచి విడుదలవుతున్న గ్యాస్ వల్ల మంటలు చెలరేగి ఇంటి ఆవరణలోని, ఇంటిలోని వస్తువులు కాలిపోతూ నష్టం జరుగుతుండడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గురువారం మందపల్లి పోచయ్య ఇంటి ఆవరణలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి వరి గడ్డి కాలిపోయింది. శుక్ర, శని ఆది, సోమవారాల్లో కూడా స్వల్పంగా ఇంట్లో మంటలు చెలరేగి ఇంటి ముందు నిలువచేసిన కొబ్బరి పీచు తదితర వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. మంగళవారం ఇంట్లో బెడ్పైన మంటలు చెలరేగి బెడ్, చెద్దర్లు, కొన్ని చీరెలు కాలిపోయాయి. ఇంట్లో నుంచి మంటలు రావడాన్ని గుర్తించిన మందపల్లి పోచయ్య కుటుంబ సభ్యులు స్థానికుల సాయంతో ఆర్పివేశారు. ఇలా కొన్ని రోజులుగా మందపల్లి పోచయ్య ఇంట్లో మంటలు చెలరేగడంతో తాడిచెర్ల గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఏ క్షణాన, ఏ వైపు నుంచి మంటలు వ్యాపిస్తాయోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కొంత మంది కాలనీ వాసులు ఇళ్లకు తాళం వేసి బంధువుల ఇళ్లకు వెళ్లిపోతున్నారు. తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ డేంజర్ జోన్ పరిధిలోని ఇండ్లలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడం ఇదే మొదటిసారి. ఓపెన్ కాస్ట్ భూగర్భ జలాల నుండి గ్యాస్ లీకేజీ కారణంతో మంటలు చెలరేగుతున్నాయా లేదా మరేదైన ఇతర కారణంతో మంటలు చెలరేగుతున్నాయా అనేది భూగర్భ శాస్త్రవేత్తలు, అధికారుల పరిశీలనలో తెలియాల్సి ఉంది. గ్రామానికి క్షుద్ర ప్రయోగం తో ఇలా అకస్మాత్తుగా మంటలు చెలరేగుతున్నాయనే పుకార్లు చెక్కర్లు కొడుతున్నాయి.



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

స్టేషన్గన్పూర్, జూన్ 6, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రగతి నివేదన యాత్ర కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య శివునిపల్లి గ్రామంలోని రైతువేదిక నందు పల్లెనిద్ర చేసి ఉదయం లేవగానే శివునిపల్లి గ్రామంలోని ఎస్సి కాలనీ వీధులలో వాడవాడనా పాదయాత్ర ద్వారా క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంటింటికి వెళ్లి స్థానికుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డా రాజయ్య స్థానికులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానికులతో పర్యావరణాన్ని పరిరక్షిస్తాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శివునిపల్లిలోని ఎస్సీ కాలనీ నందు ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న క్రమంలో ఆ ప్రాంతమంతా తాను నడియాడిన నేల కాబట్టి తన పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఒక వైద్యవత్తిని చేపట్టి అనేక మందికి సేవలు అందించామని ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్యాన్ని అందించిన ఘనత నాకే దక్కినదని ఆయన అన్నారు పల్లె నిద్రలో భాగంగా గ్రామాలలో పడుకొని ఉదయము అక్కడి పరిస్థితులను తెలుసుకుంటే ఒక అనుభూతి పొందినట్టుగా ఉన్నదని వారన్నారు ఎప్పుడు పట్టణాలలో కాకుండా పల్లెటూర్లలో అక్కడి వాతావరణంలో లేచి ఉదయాన్నే ప్రతి ఇల్లు ఇల్లు తిరుగుతా ఉంటే వారు చేస్తున్నటువంటి పనులను చూస్తూ ఉంటే చిన్నప్పటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపిటిసి రాజు, తోట సత్యం, ఏసుబాబు తోపాటు పలువురు నాయకులు, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు

ఖతార్లో ఘనంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

శ్రీనగర్ కాలనీ, జూన్ 6, మనం న్యూస్ : 2023 జూన్ 2న దోహా ఖతార్లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమము చాలా ఘనంగా జరిగింది. అనేకమంది దేవుని ప్రజలు వచ్చి దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ ని వ్యక్తిగతంగా కలిసి వారి ప్రార్థనా అవసరతలను తెలిపి ప్రార్థన చేయించుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా యూట్యూబ్ ఛానల్ ద్వారా అందించబడుచున్న దేవుని వాక్యమును బట్టి వారు ఎట్టి ఆత్మీయ దీవెనలను పొందుకున్నారో సాక్ష్యములు తెలియపరిచారు. సమస్త మహిమ ప్రభువైన యేసుక్రీస్తునకే చెల్లునన్నారు.

బిఐఎస్ సేవలను దక్షిణాది రాష్ట్రాలలో విస్తరిస్తాం

- డాక్టర్ పల్లెపాడు దామోదర్

కమలాపూర్, జూన్ 6, మనం న్యూస్ : భారతదేశ జాతీయ ప్రమాణల సంస్థ (బిఐఎస్) సేవలను దక్షిణాది రాష్ట్రాలలో విస్తరిస్తామని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షులు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. మంగళవారం ఉదయం కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలోని రైతు వేదికలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, భారతదేశ జాతీయ ప్రమాణాల సంస్థ నిర్వహించిన వినియోగదారుల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాటాడుతూ 2019 వినియోగదారుల చట్టంలో చాలా మార్పులు చేసారని, నిర్దేశించిన ప్రకారం వినియోగదారులు నష్టపోయినప్పుడు వినియోగదారుల కమిషన్లో కేసులు దాఖలు చేసుకునే అవకాశం ఉన్నదని, వినియోగదారుల సంక్షేమం, రక్షణ కొరకు పని చేస్తున్న ప్రజారోగ్యం, తూనికలు కొలతలు, పౌర సరఫరాలు, బ్యూరో అఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ పనిచేస్తున్నాయని అన్నారు. వినియోగదారులు బిస్కెట్ నిర్దేశించిన ప్రమాణాలపై అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు తప్పనిసరి గా తీసుకోవాలని అన్నారు. బిఎస్ఐ జాయింట్ డైరెక్టర్ రాకేష్ తన్నీరు మాట్లాడుతూ రక్షణ, ఆహార పదార్థల ఉత్పత్తు లలో ఐఎస్ఐ మార్క్ 450 వస్తువులకు ప్రమాణం కలిగి ఉన్నాయని అన్నారు. బంగారంలో హాల్ మార్క్ తప్పనిసరిగా ఉండాలని నాణ్యత పాటించాలని దీనికోసం ప్రత్యేకంగా ఒక యాప్ కూడా ఉన్నాదని అన్నారు. సిసిఐ ప్రధాన కార్య దర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణ చట్టం రక్షణ, ఎంపిక, సమాచారం, నష్టపరిహారం, ప్రాతినిద్యం, విని యోగదారుల విద్య అనే 6 హక్కులను కల్పిస్తోందని అన్నారు. 2019 వినియోగదారుల పరిరక్షణ చట్టం అమలుకు కషి చేస్తున్నామని, వినియోగదారులకు వివిధ చైతన్య కార్యక్రమాలు జిల్లా స్థాయిలో చేస్తున్నా మని అన్నారు. జిల్లా మెట్రోలాజికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ తూనికలు, కొలతలు పుట్టిన దగ్గర నుండి చనిపో యేవరకు ఉంటాయని వీటిలో చాలా వరకు మనము గమనించి జాగ్ర త్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ సాంబయ్య, మహిళలు, వినియోగదారుల ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగంలో అభివృద్ధి పరుగులు

- పారిశ్రమిక రంగానికి ప్రభుత్వం పెద్ద పీట
- మంత్రి కేటీఆర్ చొరవతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు
- పారిశ్రమిక ప్రగతి దినోత్సవంలో ఎమ్మెల్యే అరూరి

వరంగల్, జూన్ 6, మనం బ్యూరో : ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబాటుకు గురైన వరంగల్ జిల్లా ఇప్పుడు పారిశ్రామిక రంగంలో పరుగులు తీస్తోందని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవలలో భాగంగా మడికొండ ఐటి పార్క్లో నిర్వహించిన పారిశ్రమిక ప్రగతి దినోత్సవ వేడుకలలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీటి రంగాలతో పాటు పారిశ్రామిక రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని దీనితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడి రాష్ట్రంలో వలసలు ఆగిపోయాయని అన్నారు. వరంగల్ నగరంలో పారిశ్రమికంగా ఎదగడానికి ఎన్నో వనరులు ఉన్నా గత ప్రభుత్వాలు దష్టి పెట్టలేదని ఫలితంగా వేలాది మంది ముంబయి, దుబాయి, భీవండి, షోలాపూర్ తదితర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఎస్ ఐ పాస్ ద్వారా నూతన పారిశ్రమిక విధానాన్ని తీసుకువచ్చి సులభతరమైన అనుమతులు కల్పించడంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక కంపెనీలు ముందుకు వచ్చాయని పేర్కొన్నారు. దీనితో రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగి వలసలు ఆగిపోయాయని తెలిపారు. టీఎస్-ఐపాస్ విధానం ద్వారా సుమారు 2,64,956 కోట్ల పెట్టుబడులతో 23,188 యూనిట్లకు అనుమతులు ఇవ్వటం జరిగిందని, 17,77,987 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఓరుగల్లు ఐటీ పార్క్లో సైయింట్, టెక్ మహేంద్ర, సాఫ్ట్పాత్, క్వాడ్రంట్ రిసోర్సెస్ వంటి సంస్థలు తమ బ్రాంచీలను ఏర్పాటు చేశాయని త్వరలోనే జెన్ప్యాక్ట్, హెచ్ఆర్హెచ్ నెక్స్, హెక్సాడ్, ఎల్టీఐ మైండ్ ట్రీ ఐటీ కంపెనీలు తమ సంస్థలను ఏర్పాటు చేయనున్నాయని తెలిపారు. దీనితో ఈ ప్రాంతానికి చెందిన చాలా మంది యువకులకు సొంతూరులోనే సాఫ్ట్వేర్ ఉద్యోగం చేసే అవకాశం దక్కనుందని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ పరిధిలోని కాకతీయ టెక్స్టైల్ పార్క్లో ఒక్కో కంపెనీ ప్రారంభమవుతోందని, ఇప్పటికే గణేశ ఎకోటెక్స్ కంపెనీ ఏర్పాటు చేశారు. ఇందులో 400 మంది దాకా పనిచేస్తున్నారని అలాగే కేరళకు చెందిన కైటెక్స్ కంపెనీ అండర్ కన్స్ట్రక్షన్లో ఉందని ఇది ప్రారంభమైతే 4 వేలమంది మహిళలకు ఉపాధి లభించనుందని తెలిపారు. దక్షిణ కొరియాకు చెందిన ఎంగాన్ అనే కంపెనీకి భూమి కేటాయింపు జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. మడికొండ లోని పవర్ లుమ్ క్లస్టర్ టెక్స్టైల్ ఇండస్ట్రీ నేడు ఇండియాలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ బాబు, కూడా చైర్మన్ సుందర్ రాజ్, జిల్లా రైతు బందు సమితి అధ్యక్షురాలు లలితా యాదవ్, ఇండస్ట్రీస్ జిఎం హరి ప్రసాద్, టిఎస్ఐఐసీ జెడ్ఎం సతీష్ కుమార్, టెక్స్టైల్ అండ్ హ్యాండ్లూమ్ ఏడి రాధికా రెడ్డి, కార్పొరేటర్లు మునిగాల సరోజన కర్ణాకర్, ఇండ్ల నాగేశ్వర్ రావు, తూర్పాటి సులోచన సారయ్య, కేడిసీసీ జిల్లా డైరెక్టర్ కష్ణ ప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు, పారిశ్రమిక వేత్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిఎస్‌పిఎస్‌సి కమిటీని రద్దు చేయాలి

● బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్

మహబూబాబాద్, జూన్ 06(మనం ప్రతినిధి): అవినీతి అక్రమాలకు పాల్పడిన టిఎస్‌పిఎస్‌సి కమిటీ ని రద్దు చేయాలనీ బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండ్ చేసారు. మంగళ వారంనాడు మహబూబాబాద్ బిఎస్పి అసెంబ్లీ యూనిట్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.ఎస్.పి.ఎస్.సి పేపర్ లీకేజ్ కి భాద్యులైన కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులను తొలగించకుండా వారిని శిక్షించకుండా కేవ లం కంటి తుడుపు చర్యగా ప్రభుత్వం పరీక్షను మాత్రమే రద్దు చేసిం దని ఆయన ఆరోపించారు. ఈ విషయం పై బిఎస్పి నాయకులు టి.ఎస్.పి.ఎస్.సి కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీస్ లు కఠినంగా వ్యవహరించి మహిళా నాయకుర్రాళ్లతో దురుసుగా వ్యవహరించడం సిగ్గు చేటు అని ఆయన అన్నారు. ప్రభుత్వంలో వున్న పెద్దల హస్తంతోనే ఈ పేపర్ లీకేజ్ జరిగింది అని ఆయన అన్నారు. కమిటీ చైర్మన్ సభ్యులను తొలగించి తక్షణమే మర లా పరీక్ష ను వాయిదా వేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమా వేశం లో జిల్లా ఇంచార్జ్ ఎల్. విజయ్ కాంత్, జిల్లా కోశాధికారి జింక లక్ష్మణ్, అసెంబ్లీ అధ్యక్షులు తోకల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఉబ్బపెల్లి శ్రావణ్, కార్యదర్శి సీత సాయి కిరణ్, గుగులోత్ నరేష్ నాయ క్,ఏ లక్ పతి తదితరులు పాల్గొన్నారు.

టిఎన్‌జివో జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

కరీంనగర్,జూన్ 6 (మనంన్యూస్): నూతనంగా ఎన్నికైన కరీంన గర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి , కార్యవర్గాన్ని తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఫౌండర్ అధ్యక్షులు జగన్నాథం ప్రవీణ్ ఘనం గా మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగాదారం శ్రీనివా సరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు ఎటువం టి సమస్య వచ్చినా తీర్చడానికి ముందు ఉంటానని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్ ,ఎం డి జే అక్బర్, మెప్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీవాణి ,మెప్మా ఉద్యోగులు సునీత ,మానస ,దీప , ఇతర ఉద్యోగులు పాల

మూతపడ్డ పరిశ్రమలను తెరిపించాలని కార్మికుల నిరసన

సిరిసిల్ల టౌన్, జూన్ 6 (మనం న్యూస్)ః తంగళ్ళపల్లి మండలం టెక్స్ టైల్ పార్కులో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించి ఉపాధి కల్పించాలని కోరుతూ సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం టెక్స్‌టైల్ పార్క్ ఏడి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టెక్స్ టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జెల్ల సదానందం, అక్కల శ్రీనివాస్, శుభశేఖర్, వేణు, రాజమల్లు, నరహరి, రవి, వరప్రసాద్, మహేష్, సతీష్, ప్రభాకర్, అశోక్ కార్మికులు పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్ దాతృత్వం

● ఆంజనేయ స్వామి దేవాలయానికి గ్రానైట్ వితరణ

కరీంనగర్,జూన్6(మనంన్యూస్)బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నగరంలోని 19వ డివిజన్ విజయపురి కాలనీలో గల ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణానికి మంగళవారం గ్రానైట్ వితరణ చేశారు. ఇటీవల దేవాలయ కమిటీ ప్రతినిధులు, బిజెపి నాయకుడు పొన్నాల రాము ఆధ్వర్యంలో ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కలిసి దేవాలయ ప్రాంగణంలో గ్రానైట్ వేయించాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. దేవాలయ ప్రాంగణా నికి అవసరమైన గ్రానైట్ మొత్తాన్ని ఎంపీ బండి సంజయ్ కుమార్ అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రానైట్ అందించినందుకు దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఐక్యంగా పోరాడితే ఏదైనా సాధ్యమే

● రెడ్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కోమటిరెడ్డి

కరీంనగర్, జూన్6 (మనం న్యూస్) : ఐక్యంగా పోరాడితే ఏదై నా సాధించవ చ్చునని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేం దర్ రెడ్డి అన్నారు. మంగళ వారంరెడ్డి సంఘాల ఐక్యవే దిక ఆధ్వర్యంలో చింతకు ంటలోని ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రెడ్ల ఆత్మీ య సమ్మేళనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ ఐక్యంగా పోరాడితే ఏదైనా సాధించ వచ్చు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ2018 ఎన్నికల మ్యానిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు మాటలకే పరిమి తమ య్యాయన్నారు. రాబోయే రోజుల్లో ఐక్యంగా పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, కన్వీనర్ రాఘవ రెడ్డి జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి, సంది తిరుపతి రెడ్డి ఆర్బివిఆర్ అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి, కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, అంబటి జోజి రెడ్డి, బేతి మహేం దర్ రెడ్డి, కాసర్ల మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి బడిబాట

మెట్‌పల్లి, జూన్ 6(మనం న్యూస్) : ప్రభు త్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన కేజీ టు పీజీ విద్య విద్యార్థులకు అంది ంచాలనే ఉద్దేశంతో ప్రభు త్వ ఉపాధ్యాయులు స్కూ ల్ పిల్లల పేరు నమోదు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు మంగళ వారం పట్టణంలోని వెంకట్రావుపేటలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో చేర్చుకో వడానికి ఉపాధ్యాయులు రమణారెడ్డి, అలకట్టు సత్యనా రాయణ, దిబ్బ ఆంజనేయులు ఇంటింటికి తిరుగుతూ బడి బాట నిర్వహించారు.

సాగునీటి దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, జూన్ 6,మనం న్యూస్ః తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు పట్టణంలోని ముత్యాలమ్మ దేవాల యం మినీ ట్యాంక్‌బండ్ చెరువు వద్ద నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సాగునీటి దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ.... తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కే సీఆర్ నేతృత్వంలో సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతులకు రెండు పంట లకు సరిపడ సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, మిషన్ కాకతీయ ద్వారా చెరువు ఆధునీకరణ, చెక్‌డ్యాం, లిఫ్ట్ ఎత్తిపోతల నిర్మా ణం ద్వారా చివరి ఆయకట్టు భూములకు సాగునీరు, సాగర్‌కాల్వు ఆధునీకరణ బ్రిడ్జిల నిర్మాణం చేపడుతూ సాగునీటి ఆధునీకరణ పనులను కోట్లాది రూపాయలతో చేపట్టిందన్నారు. నేడు జరగనున్న సాగునీటి దినోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిదులు, మున్సిపల్ చైర్మన్‌లు, వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీ లు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, అన్ని శాఖల అధికారులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

సూర్యాపేట టౌన్, జూన్ 6, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సెంటర్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో నవత ట్రాన్స్ పోర్టు సమీపంలోగల అంగన్‌వాడీ కేంద్రంలో బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సారథ్యంలో అంగన్‌వాడి సెంటర్‌లను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. 4 సంవత్సరాల లోపు చిన్నారులకు సెంటర్లో పౌష్టికాహారం అందజేయడంతో పాటు వారి ఎదు గుదలకు తోడ్పడుతున్నారని, గర్భిణి స్త్రీలకు బాలింతలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నందున దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయ కులు గండూరి కృపాకర్, అంగన్‌వాడీ టీచర్లు మల్లేశ్వరి, త్రివేణి, సంగీత, సంధ్య, ఉమామహేశ్వరీ, పద్మ, మనస్వీని, జ్యోతి, హేమలత, బిక్షం, కళ్యాణ్, చిన్నారులు తల్లులు, పాల్గొన్నారు.

లోక్‌ఆదాలత్ సభ్యులుగా బాలకృష్ణ, నాగార్జున నియామకం

హుజూర్‌నగర్, జూన్ 6,మనం న్యూస్ః ఈ నెల 10న నిర్వహించ నున్న జాతీయ మెగా లోక్‌ఆదాలత్ సభ్యులుగా సీనియర్ న్యాయవాదులు కుక్కడపు బాలకృష్ణ, కమ తం నాగార్జున్‌లను నియమిస్తూ మంగళవారం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా లోక్‌ఆదాలత్ సభ్యులుగా నియమించబడ కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జునుల మాట్లాడుతూ... రాజీ పడదగి న అన్ని క్రిమినల్, సివిల్, బ్యాంక్, కుటుంబ వివాదం, ప్రీ లిటిగేషన్, చెక్‌బౌన్స్ కేసులు ఈ లోకోఆదాలత్ ద్వారా సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ లోక్‌ఆదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయేందుకు న్యాయవాదులు, పోలీసు సిబ్బంది సహక రించాలని కోరారు.

మాలిపురంలో బడిబాట

తిరుమలగిరి జూన్ 06 మనం న్యూస్ః బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల పరిధిలోని మాలిపురం ఎంపియుపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు మంగళవారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతు విద్యార్థులను బడిలో చేర్పించాలని బడిబాట కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, యూనిఫాం, మద్యాహ్న భోజన వసతితోపాటు, ఉచిత పాఠ్య పుస్తకాలను అందిస్తున్నామని, అనుభజ్ఞులైన ఉపాధ్యాయులచే గుణా త్మకమైన విద్యాభోధన అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారయ్య, అంజయ్య, ఆనందభాస్కర్, నరేష్, భాస్కర్‌రావు, అంగన్‌వాడి కార్యకర్త చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

తిరుమలగిరి, జూన్ 6 మనం న్యూస్ః లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు కందురి లక్ష్మయ్య జన్మదిన సందర్భంగా అందించిన మజ్జిగను మండలంలోని తెలంగాణ చౌరస్తాలో మంగళవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పలువురు స్నేహితులు శుభకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జలగం రాంచందర్ గౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి డా. సురేష్‌కుమార్, సభ్యుడు సూర్యం, ఇమ్మడి వెంకటేశ్వర్లు, రమేష్, సుందర్, గిరి, విష్ణునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో వరుస దొంగతనాలు

● క్లూస్ టీంకు సైతం చిక్కని ఆనవాళ్లు

నాగార్జున సాగర్, జూన్ 6(మనం న్యూస్) ః నాగార్జున సాగర్ హిల్ కాలనీ డౌన్ పార్క్‌లో గల ము త్యాలమ్మ ఆల యంలో గత రాత్రి చోరీ జరిగిం ది.సం ఘ టనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం సహాయంతో ఆల య ప్రాంగణం మొత్తం వెతికారు. అమ్మవారి ఆభరణాలు సహా హుండీ లో డబ్బు కలిపి సుమారు రూ.5 లక్షల విలువగల సొమ్ము చోరీకి గురైనట్టు అంచనా కు వచ్చిన అలయకమిటి. ఈ మధ్యకా లంలో వరుసగా మూడోసారి సాగర్ ప్రాంతంలో ఆలయాల్లో చోరీ లు జరిగినట్టు సమాచారం. గతంలో క్లూస్ టీం తో వచ్చి దర్యాప్తు చేసినా ఎటువంటి ప్రయోజనం లేదనీ స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి దొంగతనాలు నిలువరించగలరని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్‌నగర్,జూన్6,మనంన్యూస్ః పట్టణంలోని విష్ణు ఆసుపత్రిలో మహిళకు బీ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా మంగళవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకు లు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లెడ్‌డోనర్ యరగాని విశ్వనాథ్‌తో మాట్లాడి హస్పిట ల్ వద్దకు వెళ్ళి బీ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు విశ్వనాథ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ వ్యవ స్థాపకులు పినపారాళ్ళ వంశీ మాటా ల్లడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్స రానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

డెక్కన్ సిమెంట్స్‌లో పర్యావరణ దినోత్సవ వేడుకలు

పాలకీడు,జూన్ 6,మనంన్యూస్ః మండల కేంద్రంలోని డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ కర్మాగారంలో మంగళవారం పర్యావరణ దినోత్స వ ఉత్సవాలను సంస్థ వైస్‌చైర్మన్ యన్. శ్రీనివాస్‌రాజు, సీజిఎం. నాగమల్లేశ్వర్‌రావు, మైనస్ జీఎం.కళ్యాణచక్రవర్తిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్‌చైర్మన్ శ్రీనివాస్‌రాజు మాట్లా డుతూ.... 2023సంవత్సరం పర్యావరణ నినాదం అయిన జీరో ప్లాస్టిక్ పొల్యూ షన్ గురించి వివరిస్తూ ప్లాస్టిక్ కాలుష్యం వలన కలిగే నష్టాలు, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు పిఎస్‌రావు, మస్తాన్, నర్సింహ రెడ్డి, ప్రవీణ్‌కుమార్, కేవిఎల్. నర్సింహరావు, జగన్‌మోహన్, కృష్ణం రాజు, గోపాలకృష్ణ, సురేష్‌కుమార్, శ్రీరుపతిరావు, సివిల్ శ్రీనాథ్, రమేష్, రమణ, వెంకటేశ్వర్లు, గని సిబ్బంది పాల్గొన్నారు.

కులవృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్, జూన్ 6, మనం న్యూస్ : కులవృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్రంలో కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజక, నాయిబ్రహ్మణ, కుమ్మరి, కమ్మరి వృత్తిదారులను ఆదుకునే లక్ష్యంతో ప్రభుత్వం రూ. లక్ష రూపాయల ఆర్థికసాయం అందిస్తుందని ఇట్టి అవకాశం సద్విని యోగం చేసుకునేందుకు అర్హులైన వారు కుల ఆదా య, ఆధార్‌కార్డు, తెల్లరేషన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, పాస్‌ఫోటో, దృవీకరణ పత్రాలు తీసుకుని మీసేవ కేంద్రంలో అన్లైన్ చేసుకోవాలని తెలిపారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

గరిడేపల్లి, జూన్ 6, మనం న్యూస్ః మండల కేంద్రంలో మంగళ వారం సీపీఐ ముఖ్యనాయకులతో జరిగిన సమావేశంలో సీపీఐ మం డల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు హాజరై మాట్లా డుతూ... పంటకాలం ముందుకు జరపాలని పిలుపు నివ్వడం అందులో ఒకటని ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని ప్రాజెక్టల నుండి నీటిని విడుదల చేసి రైతులకు పంట అమ్ము కునే సమయంలో ఇబ్బంది పడకుండా చూడాలని, రైతురుణ మాఫీకి వెంటనే నిధులను విడుదల చేసి రైతులను ఋణ విము క్తులను చేయాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గసభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య పాల్గొన్నారు.

'సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

స్మారక భవనాలను' నిర్మించాలి

చిట్యాల, జూన్ 6(మనం న్యూస్): ప్రతి గౌడ కాలనీలో 'సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్మారక భవనాలను ఏర్పాటు చేసి, అందులో గ్రంధాలయాలను, సాఫ్ట్వేర్ కంప్యూటర్లను ఏర్పాటు చేసి, గౌడన్నలకు ప్రపంచవ్యాప్తంగా వెళ్ళి రాగలిగిన సామాజిక చైతన్యం తెచ్చే విధంగా ప్రభుత్వాలు గౌడ భవనాలను తీర్చి దిద్దడానికి కావలసిన నిధులను కేటాయించి వాటిని సత్వరం నిర్మించాలని, నకిరేకల్ నియోజకవర్గంలో ముఖ్యమైన పట్టణమైన చిట్యాలలో హైదరాబాద్ - హుసేన్ సాగర్ తీరంలో ఏర్పాటు చేసిన కల్లు శీతల పానీయమైన 'నీరా కేఫ్' నిర్మాణానికి 25 కోట్ల రూ. కేటాయించి నిర్మింప చేసి, స్థానిక గీత కార్మికులకు లాభసాటి ఉపాధిని ఏర్పాటు చేయాలని ' ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. చిట్యాల లోని భువనగిరి మెయిన్ రోడ్డులోని పార్టీ ఆఫీస్ లో 'సిగ స్వామి గౌడ్' అధ్యక్షతన గౌడ్, గీతన్నల సమావేశం జరిగింది. ఇందులో క్రింది తీర్మానాలను చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించారు.

1) ప్రతి గౌడ్ కాలనీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్మారక భవనాలను ఏర్పాటు చేయాలి.

2) చిట్యాల పట్టణంలో కల్లు శీతల పానీయ పరిశ్రమ ఏర్పాటుకు 25 కోట్లు కేటాయించాలి.

3) చిట్యాలలో నిర్మించిన కల్లు శీతల పానీయాన్ని జాతీయ రహదారి 65 పై 'నీరా కేఫ్' ను ఏర్పాటు చేసి, నీరాను విక్రయించి గౌడ, గీతన్నలకు ఆదాయ వనరులను సమకూర్చాలి.

4) తాటి చెట్టు పైనుండి క్రింద పడి చనిపోయిన వారికి వెంటనే 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియాను ఇవ్వాలి.

5) రియల్ ఎస్టేట్ వ్యాపారంతో హరించి వేయబడుతున్న తాటి, ఈత వనాలను కాపాడుకోవడానికి ప్రతి గ్రామంలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాటి, ఈత, ఖర్జూర చెట్ల వనాన్ని పెంచి సొసైటీలకు అప్పగించాలి.

6) 50 ఏళ్ళు దాటి దరఖాస్తు చేసుకున్న ప్రతి గౌడ గీత కార్మికుడికి కొర్రీలు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలి.

7) గౌడ కల్లు గీత వృత్తిదారుల సొసైటీలు ఉన్న ప్రతి గ్రామంలో సభ్యత్వాన్ని కోరిన ప్రతి వృత్తిదారుడికి వెంటనే అధికారుల పర్యవేక్షణలో సభ్యత్వం ఇవ్వాలి.

8) కేసీఆర్ ప్రభుత్వం ప్రతి వృత్తి దారుడికి లక్ష రూపాయలు ఇచ్చి ప్రోత్సహించే పథకాన్ని స్వాగతిస్తున్నాము.

9) వృత్తి కొనసాగింపుకు కేసీఆర్ ప్రభుత్వం ఇవ్వనున్న 1 లక్ష రూపాయలు చాలనందున దానిని 2 లక్షలకు పెంచాలి.

10) ఇంటి స్థలం ఉండి, ఇండ్లు లేని గౌడ్ కుటుంబాలన్నంటికీ ఇండ్లను మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి 3 లక్షలు కాకుండా 5 లక్షలు ఇవ్వాలని తీర్మానించారు.

ఈ సమావేశంలో వడ్డగోని విజయ కుమా రి, కొప్పు లావణ్య, ఉయ్యాల లింగ స్వామి గౌడ్, ఉయ్యాల యాదగిరి గౌడ్, బూరుగు నరేష్ గౌడ్, మారగోని వెంకన్న గౌడ్, కూనూరు అంజయ్య గౌడ్, పల్లె శంకరయ్య గౌడ్, గోపగోని వెంకన్న గౌడ్, పబ్బు చంద్రశేఖర్ గౌడ్, పొట్లపల్లి సత్యనారాయణ గౌడ్, ఉయ్యా ల ప్రసాద్ గౌడ్, గుండాల రమేష్ గౌడ్, బద్దం రమేష్ గౌడ్, మును కుంట్ల సతీష్ గౌడ్, కల్లూరి శివ కుమార్ గౌడ్, పోలగోని సైదులు గౌడ్, పోలగోని శ్రీనివాస్ గౌడ్, పనసం మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కర్నాటి శ్రీనివాస్‌కు ఉత్తమ చేనేత కార్మికుడి అవార్డు

చండూర్, జూన్ 6(మనం న్యూస్)ః చండూరు కు చెందిన కర్నాటి శ్రీనివాసులు జిల్లా ఉత్తమ చేనేత కార్మికుడిగా అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నల్గొండలో నిర్వహించిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవాల్లో భాగంగా అవార్డును ఆయనకు అందజేశారు. ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, రవీందర్ నాయక్, నోముల భగత్ , అధికారులు కలిసి అవార్డును ఆయనకు అందజేయడం జరిగింది. చేనేత కార్మికుడిగా రాణిస్తూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నందుకు గాను ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేశారు. తనకు అవార్డు రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని తనపై మరింత బాధ్యత పెరిగిందని కార్మికులకు ప్రభుత్వ పథకాలను చేరవేయడంతో పాటు కార్మికుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కర్నాటి శ్రీనివాసులు వెల్లడించారు. ఈయన చేనేత కార్మికుడే కాకుండా చేనేత సహకార సంఘానికి రెండు పర్యాయాలు డైరెక్టర్‌గా సేవలందించి మూడో పర్యాయం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అవార్డుకు రావటం పట్ల స్థానికులు పలువురు అభినందనలు తెలిపారు.

వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ

భువనగిరి, జూన్ 6 (మనం న్యూస్): శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వల్లి దేవసేన సమేత మూలవిరాట్లకు మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు నరేందర్ శర్మ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించి గంధం, విభూది, పసుపు, కుంకుమ మరియు తేనె నెయ్యి, పంచదార, ఆవుపాలతో అభిషేకాలు చేయడం జరిగింది. భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. పట్టు వస్త్రాలు దాతలుగా పోచంపల్లి వాస్తవ్యులు కొత్త పెళ్లి సంధ్యారాణి లక్ష్మయ్య కుమారుడు దిలీప్ కోడలు సాయి భాను, జూలూరు వాస్తవ్యులు పద్మ అశోక్ రాజేశ్వరి దంపతులు దాతలుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చీకటి మల్ల రాములు, ఆకుల రమేష్, లెంకలపల్లి శ్రీధర్, ఎం కోజి ఉపేష్, ధనంజయ, జగన్మోహన్ రెడ్డి, పిట్టల మురళి, మరియు మహిళా భక్తురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలి

మోత్కూర్, జూన్ 6 (మనం న్యూస్) ః పిల్లలు లేని దంపతులు పిల్లలను దత్తత తీసుకోవడం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని cara.nic.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ట్లయి తే పిల్లలను దత్తత తీసుకోవచ్చును అని మహిళా శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కవిత దాచారంలో దత్తతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృత్వం ఒక వరం అందుకు దత్తత మరో మార్గం అని , పిల్లలు లేని దంపతులు దత్తత కోసం దరఖాస్తు ఎలా చేసుకోవాలో దత్తత ప్రక్రియ కోసం వారికీ కావలి సిన సాధారణ దృవీకరణ పత్రాలు అయిన ఆధార్ కార్డ్ ,పాన్ కార్డ్, జనన ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ మరియు, వివాహ నమోదు ధ్రువీకరణ మొదలగు ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎవరు అక్రమ దత్తత కుపాలు పడొద్దని ప్రతి ఒక్కరు చట్టబదంగా దత్తత తిసుకోవాలని ప్రస్తుతం దత్తత అందరికి అందుబాటులో ఉండే విదంగా సులభతరంగా ఉందని తెలియచేసారు పిల్లలు లేని దంపతు లు పిల్లల కోసం చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడవద్దని దత్తత పేరుతో పిల్లల ను అమ్మడం కొనడం చట్టరీత్య నేర మని, పిల్లలు లేని దంపతులు దత్తత ప్రక్రియ ద్వారా మాతృ త్వాన్ని పొంద వచ్చని తెలియజేశారు, పిల్లలు లేని దంపతు లు చట్ట విరుద్ధంగా (అక్రమంగా) పిల్లలను తీసుకొని ఆ తర్వాత చట్టపరమైన సమస్యలను ఎదుర్కోవడం వల్ల ఎంతో మనోవేదనకు గురి అవుతారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీ రాజ్యం, నర్మద, మరియు ఏఎన్ఎం కమ్రున్నిస ,తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ అంబులెన్స్ వద్దు- ప్రైవేట్ అంబులెన్స్ ముద్దు

నాగార్జునసాగర్ జూన్ 6 (మనం న్యూస్)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ అంబులెన్స్ ప్రభుత్వ దావఖాణాల వద్ద నిత్యం ప్రాణహానితో ఇబ్బంది పడుతున్న వారికి తక్షణమే స్పందించి దగ్గరలో ఉన్నటువంటి మెరుగైన వైద్య సేవల కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి చేరవేయడానికి అంబులెన్సులు ఏర్పాటు చేసి ఉన్నారు. అటువంటి వైద్య సేవలు అందించి అంబులె న్సులను వదిలి నేడు ప్రైవేట్ అంబులెన్సువైపు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ దవాఖానాలో పని చేస్తున్నటువంటి 4వ తరగతి ఉద్యోగులు విజిటింగ్ కార్డులు జేబులో పెట్టుకొని అత్యవసర పరిస్థితిలో ఇబ్బంది పడుతున్న వారి దగ్గరికి వెళ్లి కార్డులు చూపించి ప్రైవేట్ అంబులెన్స్ వైపు మొగ్గు చూపుటకు కారణం అవుతున్నారు. దీని వలన ప్రజలు మోసపోతున్నారు అనే విషయం అత్యవసర పరిస్థితి దాటవేసిన తర్వాత అర్థమవుతుంది. ప్రైవేట్ అంబులెన్సుకు సరైన ఫిట్నెస్ లేకుండానే వేగంగా వెళుతూ అనుకోని పరిస్థితులు ఏమైనా జరిగితే, మూలిగే నక్కపైన తాటిక పడినట్టు అవుతుంది. అనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి అత్యవసర పరిస్థితి అనే మత్తులో ఉన్న వ్యక్తికి తెలియ జెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయం పైన కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సి ఎం ఓ మరియు ఆర్టిఏ అధికారులు స్పందించి ప్రజలకు మేలు చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

నిరంతరాయంగా నీటి సరఫరా

- పెండింగ్ బిల్లులను చెల్లించాలి
- మోటర్లు పెడితే చర్యలు
- మున్సిపల్ కమిషనర్ కె.వి రవాణాచారి

నల్గొండ, జూన్ 6(మనం ప్రతినిధి) ః నల్లగొండ పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎలాంటి అవరోధాలు, లీకేజ్ ల సమస్య లేకుండా నిరంతరాయంగా నీటిని సరఫరా చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణాచారి తెలిపారు. మంగళవారం వాటర్ సప్లై ఇంజనీర్లు, ఫిట్టర్లతో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో నీటి సమస్య ప్రధానంగా ఉంటుందని వేసవి పూర్తికావస్తున్న నేటికి కూడా ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా నీటి సరఫరాను చేస్తున్నట్టు పేర్కొన్నారు. రానున్న వర్షాకాలంలో కూడా ఎక్కడ లీకేజీ సమస్యలు రాకుండా, ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా సిబ్బంది నీటిని సరఫరా చేయాలని సూచించారు. సెలవుల్లో ఉన్న సిబ్బంది స్థానంలో మరొకరికి విధులను అప్పగించి నీటి సరఫరా కొనసాగే విధంగా చూడాలని ఆదేశించారు. నీరు ప్రకృతి సంపదని ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని.. నీటిని వాడిన అనంతరం నల్లాలను కట్టివేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న నల్ల బిల్లు లను వెంటనే చెల్లించాలని కోరారు. నల్ల కనెక్షన్ కట్ చేస్తే రీ కరెక్షన్ కు అధిక మొత్తంలో చార్జీలు ఉంటాయని ఇది గమనించి నడుచుకోవాలని పేర్కొన్నారు. నల్లాలకు మోటార్లను బిగించరాదని మోటార్ లు బిగించిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే ఎంపీ ఉత్తమ్ చిల్లర రాజకీయాలు

- ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి

కోదాడ,జూన్ 06 (మనం న్యూస్) ః రాజకీయ లబ్ది కోసమే ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని కోదాడ ఎంపిపి చింత కవిత రాధరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గుడి బండ లో ఆమే నివాసం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.గుడిబండ లో దళిత బందు పథకం లో అవినీతి జరిగిందని ఎంపీ ఉత్తమ్ చేసిన ఆరోపణలను ఆమే ఖండించారు.దళిత బంధు బాధితులకు డబ్బులు ఇచ్చి మీడియా సమావేశం ఏర్పాటు చేసారని మండి పడ్డారు.మీడియా ముందు వారు చెప్పినవన్నీ అవస్థవాలు అన్నారు.గతం లో ఇసుక,మద్యం మాఫియా,కోదాడ లో క్లబ్ లు నడిపింది ఎంపీ ఉత్తమ్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో చేసిన అవినీతి అంత ఇంత కాదని దుయ్యబట్టారు. క్లబ్ లు నడిపిన వ్యక్తి ఉత్తమ్ కుమార్ రెడ్డి కదా అన్ని ప్రశ్నించారు.దళిత బంధులో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న వ్యక్తులు కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ నిరూపిస్తే ముక్కు నేలకు రాసుకుంటా అని సవాలు విసిరారు. స్థానిక కాంగ్రేస్ నాయకులు రాజకీయంగా ఎదుర్కొలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. వీరికి మద్దతుగా నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చరిత్ర హీణుడీల వ్యవహరిస్తున్నాడని ఎద్దేవాచేశారు. సొంత భార్య కు టికెట్ ఇప్పించలేని ఉత్తమ్ నియోజకవర్గం గురించి మాట్లాడం సిగ్గు చేటన్నారు.ఇటువంటి చిల్లర రాజకీయాలు మనుకోక పోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మొహమ్మద్ సలీం,నాగ శేషు, ఉదర బాబు,పోయిలపొంగు బిక్షం,అంబేద్కర్,పుల్లారావు పాల్గొన్నారు.

ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చెయాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ

మోత్కూర్, జూన్ 6(మనం న్యూస్) ః మహిళ రేజర్లను లైంగికంగా వేధింపులకు గురిచేసిన, బీజేపీ ఎంపీ బ్రీజ్ భూషణ్ చరణ్ సింగ్ ను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మంగళవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు టౌన్, సుందరయ్య కాలనీలో జరిగిన మహిళ సంఘం సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, ఎంపీ బ్రీజ్ భూషణ్ చరణ్ సింగ్ ను భారత రేంజింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి నుండి, మరియు ఎంపీ బాధ్యతల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, మహిళ రేజర్ల పై, లైంగిక వేధింపులకు పాల్పడటం క్రూరత్వం అన్నారు. ఎప్ ఐ ఆర్ ఆధారంగా అరెస్ట్ చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ ఔన్యత్యాన్ని, గొప్ప తనాన్ని, ప్రపంచానికి చాటి చెప్పే, క్రీడాకారులను, ఎంతో గొప్పగా గౌరవించాల్సిన కేంద్ర ప్రభుత్వం, వారికి జరిగిన అవమానానికి గత నెల రోజులుగా, మహిళ రేజర్లు పోరాటం చేస్తూ, దేశం కోసం అహర్నిశలు శ్రమించి, సాధించిన, పథకాలను గంగా నదిలో పడవేసెందుకు మహిళ యోదులు పూనుకున్నా, మోడీ సర్కార్, స్పందించక పోవడం దారుణమని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి, బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను భారత రేజింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి నుండి, ఎంపీ బాధ్యతల నుండి తప్పించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా యోధుల పోరాటానికి మద్దతుగా, సామాజిక సంస్థలు, మహిళా సంఘాలు, మానవ హక్కుల సంస్థలు, విద్యార్థులు, యువత ముఖ్యంగా అన్ని వర్గాల మహిళలు, ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరి అంజమ్మ, గుండు లక్ష్మి, అలువెల, శోభ, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్

మోత్కూర్, జూన్ 6(మనం న్యూస్) ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ 2 వ వార్డ్ జంగాల కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన కడమంచి రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆ కుటుంబానికి మంగళవారం మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ దాతలు ఆపన్న హస్తం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వాట్సాప్ గ్రూప్ సభ్యులు, దాతలు అందించిన రూ. 23,716 ల చెక్కును మృతుడి భార్యకు కౌన్సిలర్ కారుపోతుల శిరీష శ్రీనివాస్ స్వయంగా అందజేశారు నిరుపేద కుటుంబాలకు వాట్సప్ గ్రూప్ ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు .ఈ కార్యక్రమంలో వాట్సప్ గ్రూప్ సభ్యులు దబ్బేటి సోంబాబు, గంధం శ్రీనివాసరావు, కారుపోతుల వెంకన్న, కోమటి మచ్చగిరి ,మర్రి అనిల్ కుమార్ ,గాదే వెంకటేశ్వర్లు, ఇండ్ల రాం ప్రసాద్, మినీ బ్యాంకు రమేష్, కోమటి జనార్ధన్ ,జంగ నర్సయ్య, పుల్కరపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బాడీ ఫ్రీజర్ అందజేత

మోత్కూర్, జూన్ 6(మనం న్యూస్) ః మోత్కూర్ మండలం పాలడుగు గ్రామానికి చెందిన దాతలు క్రీశేలు కందికట్ల. రామచంద్రయ్య బులక్మమ్మ, జ్ఞాపకార్థంగా. వారి, కుమారులు. కందికట్ల వీరాస్వామి, వెంకటేష్, గణేష్, నరేష్, మనుమరాండ్లు గ్రామ ప్రజలు ఉపయోగార్థం 50000 రూపాయల విలువగల బాడీ ఫ్రీజర్‌ను మంగళవారం పంచాయతీకి అందజేశారు. వీరి కుటుంబానికి గ్రామ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, గ్రామ పెద్దలు, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

కరీంనగర్ బ్యూరో, జూన్ 6 (మనం న్యూస్) : జూన్ 11న నిర్వహించ నున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరి పరీక్ష జిల్లాలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక టర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదిన ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రా లలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యా లను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో

అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. 34 కేంద్రాల్లో 16829 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. పరీక్ష కు ముందుగా మాక్ డ్రిల్ నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో 10.15 నిమిషాల తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించ రాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్ ఫోన్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపును నిర్వహిం చాలని, అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఎదైన ఒరిజినల్ గుర్తింపు కార్డును పాన్ కార్డు మినహా వెంటతీసుకురావాలని సూచించారు. పరీక్షకు ముందు ఒయంఆర్, హాల్ టికెట్ పై బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజే యాలని తెలిపారు. టీఎస్పీఎస్సీ నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో శిక్షణ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో , కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్, ఏ ఓ జగత్ సింగ్ చీఫ్ సూపరింటెండెంట్లు, లైసన్ అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విదేశాలలో ఉద్యోగాలకై నైపుణ్యం గల అభ్యర్థులు ఈ నెల 9న

రామగుండంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

- ఈ నెల 9న రామగుండం బ్రాహ్మణపల్లిలోని ప్రభుత్వ ఐటిఐలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహణ
- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

పెద్దపల్లి,జూన్ 6(మనం ప్రతినిధి) : ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరెట్ (యూఏఈ), జర్మనీ, పోలాండ్, యు.కె. దేశాలలో పనిచే యు టకు నైపుణ్యం గల అభ్యర్థుల కోసం జూన్ 09న రామగుండం బ్రాహ్మణపల్లిలోని ప్రభుత్వ ఐ.టి.ఐలో టామ్ కామ్ ఎన్రోల్మేంట్ డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఒక ప్రకట నలో తెలిపారు. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకొని హాజరుకావాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద నమోదు చేయబడిన రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ టామ్‌కామ్ అని, దీని ద్వారా తెలంగాణ నుండి అర్హత, నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగాలు కల్పించేందుకు విదేశాలలో ప్రభుత్వ, ప్రవేట్ రిజిస్టర్డ్ ఏజెన్సీలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నదని తెలిపారు. అనుభవం అవసరం లేదని వయస్సు 22నుండి 28సంవ త్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాల కోసం డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.టిపో ఎంసీవో ఎం.తెలంగాణ,జీవోవీ.ఇన్ ని సందర్శించాలని, టామ్‌కామ్ వారి సెల్ నంబర్ 9701732 697-78 93566493-8328602231గల నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆప్రకటనలో తెలిపారు.

కెసిఆర్ కార్మికుల పక్షపాతి

- తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల కృషి మరువలేనిది
- ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని,జూన్ 6 (మనం న్యూస్): సింగరేణి కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తోన్న సిఎం కెసిఆర్ కార్మికుల పక్షపాతి అని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు, రామగుండం దశాబ్ది ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం 2 ఇంక్లైన్ గని ఆవరణలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తాన్ని చెమటగా మార్చి తమ జీవితాలను ఫణంగా పెట్టి వెలుగులు అందిస్తున్న సింగరేణి గని కార్మికులు బార్డర్లో సైనికులతో సమాన మన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో 14 ఏళ్ల పాటు అలుపెరుగని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని సాగించి పట్టువదలని విక్రమార్కుడిలాగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించా మన్నారు. తెలంగాణ ఉద్యమంలో గని కార్మికుల పాత్ర మరువలేనిదని, రాష్ట్ర ఆవిర్భావా నంతరం కెసిఆర్ మార్గనిర్దేశంలో సింగరేణి సంస్థ లాభాలు సాధించిందని పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ గోదావరిఖని ఎన్టీపీసీ బహిరంగసభలో సింగరేణి సంస్థను ప్రైవేటుప రం చేయమని కల్లబొల్లి మాటలు చెప్పి సింగరేణి సంస్థ నాలుగు బ్లాకులు వేలానికి పెట్టడం మోసపూరిత మాటలకు నిదర్శనమని విమర్శించారు. సింగరేణి అస్తిత్వాన్ని నిర్వీర్యం చేసే కేంద్రం కుట్రలను కార్మికులు తిప్పికొట్టాలని చందర్ పిలుపునిచ్చారు. 2018 ఎన్నికల్లో అందరి ఆశీర్వాదంతో గెలిచిన తాను ప్రజలు, సింగరేణి కార్మికుల రుణం తీర్చుకునే విధంగా గత నాలుగున్నర ఏళ్ల కాలంగా కృషి చేస్తున్నట్లు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నానని

చెప్పారు. రామగుండం నియోజకవర్గం ప్రజల దశాబ్దాల కల అయిన మెడికల్ కళాశాలను సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నెరవేర్చానని, సింగరేణి గని కార్మికుల పిల్లలకు మెడికల్ కళాశాలలో ప్రత్యేక కోటా కేటాయించి, ప్రత్యేక వార్డులు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. గత పాలకులు పోగోట్టి వారసత్వ ఉద్యోగాలను సిఎం కేసీఆర్ కారుణ నియామాకాల ద్వారా సింగరేణి వారసులకు ఉద్యోగాలు కల్పించారని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజహిత పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ ని మరువద్దని,ఈ సందర్భం వచ్చినా సీఎం కేసీఆర్ కి గని కార్మికులు అందరూ అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు దూడ శేషగిరి, దాసరి నరసయ్య,గండ్ర దామోదర్ రావు, కనకం శాంసన్,జావిద్ పాషా,వడ్డేపల్లి శంకర్,పుట్ట రమేష్,మండ రమేష్,గండు శ్రావన్,కుశనపల్లి శంకర్, శ్రీనివాస్, శంకర్,రాజేశం, మల్లారెడ్డి,మాదసి మల్లేష్,మల్లయ్య,జనగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

18,19 డివిజన్‌లలో పర్యటించిన మేయర్ సునీల్‌రావు

- 19 వ డివిజన్ లో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమీ పూజ
- చెరువుల పండగ కార్యక్రమానికి కార్పోరేటర్లతో కలిసి ఏర్పాట్ల పరిశీలన

కరీంనగర్, జూన్ 6 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది కాలంలోనే అన్ని సంక్షేమ రంగాల్లో ఎంతో ప్రగతిని సాదించి ందని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. నగర అభివృద్ధి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో కమీషనర్ సేవా ఇస్లావత్ తో కలిసి 18,19 డివిజన్ పరిదిలోని రేకుర్తిలో పర్యటి ంచారు. మొదటగా నగర అభివృద్ధి లో బాగంగా స్థానిక కార్పోరేటర్లు ఏదుల్ల రాజశేఖర్, సుధగోని మాధవి కృష్ణ గౌడ్ తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి ప్రారంభించారు. స్థానిక మహిళలు, మరియు ప్రజలను వివిధ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు మేయర్ యాదగిరి సునీల్ రావు కమీషనర్ సేవా ఇస్లావత్ దృష్టికి తెచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరించి అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యత తో వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. అనంతరం జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో కార్పోరేటర్లు, అధికారులతో కలిసి స్థానికంగా ఉన్న పెంటకమ్మ చెరువును సందర్శించారు. ఈ నెల 8 వ తేదీన ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహించే ఊరూర చెరువుల పండగ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. చెరువుల పండగ కార్యక్రమానికి స్టేజ్ నిర్మాణం ఏర్పాట్లు, మరియు లైటింగ్ సిస్టమ్, టెంట్లు, సీటింగ్ అరేంజ్ మెంట్స్ భోజన వసతి లాంటి తదితర ఏర్పాట్ల పై ఇంజనీరింగ్ అధికారులకు సహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. చెరువుల పండగ లో ప్రజలు పెద్ద సంఖ్యలో బాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్

రావు మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ ద్వారా ఊరురా చెరువుల పండగ కార్యక్రమాన్ని 18,19 డివిజన్ రేకుర్తి ప్రాంతంలో గల పెంటకమ్మ చెరువు వద్ద ఘనంగా నిర్వహిస్తామని దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం పిలుపు మేరకు ప్రజలు కూడ దశాబ్ది ఉత్సవాల్లో భాగస్వాములై ఊరురా చెరువుల పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.8 వతేదీన సాయంత్రం మంత్రి గంగుల కమలాకర్ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ మరియు జిల్లా అధికార యంత్రాంగం ప్రజలతో కలిసి చెరువుల పండగను గొప్పగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ కిష్టప్ప, డీఈలు, ఏఈలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

- సర్పంచ్ రమేష్

చిగురుమామిడి, జూన్ 6 (మనం న్యూస్)ః బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సుందరగిరి గ్రామ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ అన్నారు. సుందరగిరి గ్రామ ప్రాథమిక పాఠశాలలో జరిగిన మన ఊరు మనబడి బడిబాట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగు కోసం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా సుందరగిరి ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు రెండు కూడా మౌలిక సదుపాయాలు మెరుగు పరచడం చాలా సంతోషకరం అన్నారు. ప్రతి విద్యార్థికి పాఠశాల దేవాలయం వంటి దని, గురువు దైవంతో సమానమన్నారు. ప్రభుత్వం మౌలిక సదుపా యాలు కల్పించినప్పటికీ విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకు వచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. దేశంలో అత్యంత విలువై నది మానవ వనరులను సక్రమంగా సమాజానికి వినియో గించబ డేలా ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపి టిసి సభ్యులు మెడబోయిన తిరుపతి, జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ ఆంజనే యులు, మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, స్థానిక పాఠశా ల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు సత్యనారాయణ, వెంకటమల్లు, వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓగులాపూర్‌లో గ్రామ దేవతలకు ఘనంగా జలాభిషేకం

చిగురుమామిడి, జూన్ 6 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో ఈనెల 7న పున ప్రతిష్ట చేయనున్న గ్రామదేవతల విగ్రహాలకు మంగళవారం మహిళ లు జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అర్చకుల మంత్రో చ్చారణల మధ్య గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు నీటి బిందెలతో తరలివచ్చిన మహిళలు విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు హోమం, కుంకుమ పూజ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వ హించారు. అనంతరం గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ బుధవారం నిర్వ హించనున్న గ్రామదేవతల పున ప్రతిష్టాపన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, రిటైర్డ్ అధికారి తాటిపల్లి ఈశ్వరయ్య, వార్డు సభ్యుడు బద్దం సంతోష్ రెడ్డి, బద్దం మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, అనంతరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గట్టు మధు, అంజయ్య, బీరయ్య, లక్ష్మణ్, జెల్లా రాజయ్య, ముంజ రాజయ్య, దొడ్ల రాజు, ముస్కు మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బూడిద సదాశివ, బద్దం ప్రవీణ్ రెడ్డి, నారాయణరెడ్డి, ఉల్లి శ్రీనివాస్ గౌడ్, ఉల్లి విగ్నేష్, శంకర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

వీణవంక, జూన్ 6 (మనంన్యూస్) : ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి మాట్లాడుతూ అకాలవర్షాలకు నష్టపోయి న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని,బిఆర్ఎస్ ప్రభు త్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీని ఏకకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల భీమాను రాష్ట్రంలో అమలు చేయాలని ,ధరణి సమస్యలను పరిష్కరించాలని, నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టాలని, భూసార పరీక్షలు వెంటనే నిర్వహించి రైతులకు కిసాన్ కార్డులు ఇవ్వాలని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కో ఆర్డినేటర్ మోతే గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మడుగూరి సమ్మిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ చందర్‌రెడ్డి, మారం తిరుపతిరెడ్డి, నాయకులు తూము నారాయణ, పరిటాల సంపత్, నర్సింహరెడ్డి, మహేందర్‌రెడ్డి, వైద్యు లు వెంకట్ రెడ్డి, రాజు, రాములు, అంజిబాబు లు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న మోకుదెడ్డ గౌడ సంక్షేమ సంఘం గ్రామయూత్ కమిటీ నియామకం

సుల్తానాబాద్,జూన్ 6(మనం న్యూస్) : సుల్తానాబాద్ మండ లంలోని తొగర్రాయి గ్రామ యూత్ కమిటి సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం సుల్తానాబాద్ మండా . ధ్యక్షుడు బండారి లక్ష్మణ్‌గౌడ్, ఉపాధ్యక్షులు గడ్డం అనిల్ గౌడ్ ఆధ్వ ర్యంలో ఏకగ్రీవంగా నియమించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజిగౌడ్, జిల్లా అధ్యక్షులు వేగోలం శంకర్‌గౌడ్ హాజర య్యారు. మోకు దెబ్బ యూత్ గ్రామశాఖ అధ్యక్షులుగా కోల విజయ్ గౌడ్, ఉపాధ్య క్షులుగా బైరగోని నరేష్‌గౌడ్, ఉట్కురి శ్రీనివాస్, గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బోంగోని శ్రీకాంత్ గౌడ్, కార్యదర్శులుగా ఉట్కురి మనివర్మగౌడ్, రావుల వినయ్‌గౌడ్, ప్రచార కార్యదర్శి మామి డి సాయి గౌడ్‌లను ఏకగ్రీవంగా నియమించారు. ఈనియామక పత్రాలను స్థానిక హనుమాన్ ఆలయ ప్రాంగణంలో శంకర్ గౌడ్, స్థానిక గౌడ్ సంఘం అధ్య క్షులు ఉట్కురి కొము రయ్యగౌడ్ చేతుల మీదుగా అంద జేశారు. ఈనియామకానికి సహకరించిన వారందరికి వారు కృత జ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ఎంపిటీసీ నేడు బీజేపిలోకి చేరిక

పెద్దపల్లి, జూన్ 6 (మనం ప్రతినిధి) : మండలంలోని బోజన్న పేట, చీకురాయి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ ఎంపిటీసీ మేకల రాజేశ్వరీ బుధవారం బీజేపీ తీర్థం పుచ్చుకో నున్నారు. కాంగ్రెస్‌పార్టీని విడిచి కాశాయ కండువా కప్పుకో నున్నట్లు తెలిసింది. బీజేపి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు ఎంపిటీసీ భర్త మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ తెలిపారు.

సుందరగిరిలో 'బడి బాట'

చిగురుమామిడి, జూన్ 6 (మనం న్యూస్)ః కరీంనగర్ జిలా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి ఆంజనేయులు, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పరిచిన వసతుల గురించి వివరించారు. విద్యార్థులకు ప్రభు త్వం ప్రతి యేటా అందిస్తోన్న రెండు జతల దుస్తులు, పాఠ్యపు స్తకాలు, మధ్యాహ్న భోజనం వివరాలను తెలియజెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొంటూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. సుందరగిరి గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా ఎంపిక కాగా విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మెడబోయిన తిరుపతి, సుందరగిరి కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు ఎడబోయిన రవీందర్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పీలు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగం అభివృద్ధితోనే పురోగతి...

● కలెక్టర్ శశాంక

మహబూబాబాద్ జూన్ 6 (మనం ప్రతినిధి): జిల్లాలో వ్యవసాయ రంగం కు ఎదురు లేకుండా ఉన్నప్పటికీ అనుబంధంగా పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందితేనే పురోగతి ఉంటుందని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు.మంగళవారం ఐ డి ఓ సి లోని కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మహబూ బాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ముందుగా సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.వ్యవసాయ రంగాన్ని దాటి పారిశ్రామి కీకరణ జరిగిన ప్పుడే పురోగతిలో ఉంటామని అన్నారు.జిల్లాలో 185 క్వారీలు లీజుకు నడుస్తున్నాయని 915 మైక్రో యూనిట్స్ ఉన్నాయని ఒక వెయ్యి యూని ట్స్ ఇతరత్రా నడుస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.కష్టపడితేనే ఉన్నతంగా రాణించగలుగుతామని కష్టపడే తత్వాన్ని ఇష్టంతో పెంపొంది ంచుకోవాలన్నారు.జిల్లాలో 305 మందికి దళిత బంధు పథకాన్ని వర్తింపజేశామన్నారు.మరిపెడ మెయిన్ రోడ్ లో నెలకొల్పిన వస్త్ర దుకా ణం రాణిస్తున్నదంటే అందుకు కారణం కష్టపడే తత్వం ప్రధానంగా ఉందన్నారు ఎదుగుదల వేగవంతంగా ఉండాలంటే సేవారంగం ముందు నిలబడుతుందని అనంతరం పరిశ్రమ రంగమేనని తెలియ జేశారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటి రంగానికి ప్రాధాన్యత పెరిగిందని తద్వారా పంటల విస్తీర్ణం పెరిగిందని దిగుబడి సాధిస్తున్నారని కొనుగోలు చేసిన పంటను నిలువ చేసుకునే సామ ర్థ్యాన్ని ఏర్పాటు చేసుకోనవలసిన అవసరం ఉందన్నారు. అందుకు కారణం విద్యుత్ రంగమేనని నాణ్యమైన విద్యుత్తును అందించడమే నని 24 గంటలు నిరంతర సరఫరా కారణమని స్పష్టం చేశారుజిల్లాలో పారిశ్రామిక రంగాన్ని నెలకొల్పుకునేందుకు కావలసిన విద్యుత్తును అందిస్తున్నందున ఔత్సాహకులు పరిశ్రమలను నెలకొ ల్పుకునేందుకు ముందడుగు వేయాలి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి దూర దృష్టితో 9 వసంతాల పాటు నిరంతరంగా శ్రమిస్తూ బంగారు తెలంగాణ దిశగా అన్ని రంగాలలో అభివృద్ధిని వేగవంతం చేశారని అందులో మొట్టమొ దటిది విద్యుత్ రంగం అన్నారు. యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు మాట్లాడుతూ...ఏ రంగంలోనైనా రాణించాలంటే స్కిల్స్ అవసరమని విద్యను అభ్యసిం చిన వారందరూ పరిశ్రమల కు సంబంధించిన వృత్తులలో నిష్ణాతులు కావాలని కోరుతూ అందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. జిల్లా లో పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు అవకాశాలు మెండుగా ఉన్నా యని ప్రతి ఒక్కరూ ఆ దిశగా ముందడుగు వేయాలన్నారు ప్రతి ఒక్క రూ ఉద్యోగాలు చేయాలన్న తలంపు సరికాదని పారిశ్రామి కవేత్తలుగా రాణించేందుకు అవకాశాలు కూడా ఉన్నందున దృష్టి పెట్టాలన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద ర్రావు మాట్లాడుతూ... యువత ఏమైపోతుందోనన్న బాధగా ఉందని సరైన గాడిలో పెట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు అధికా రులపై ఉందన్నారు సమన్వయ సహకారంతో పరిశ్రమల నెలకొ ల్పేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత విద్య నభ్యసించిన రాణించ లేక పోతున్నారంటే అందుకు కారణం స్కిల్స్ లేకపోవడమే నన్నారు. విద్యకు తగినట్లుగా సమాజంలో రాణించేందుకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు జిల్లాలో టెక్స్టైల్ పార్క్ నిర్మాణం కొరకు 500 ఎకరాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు జిల్లా కేంద్రంలో ఏ పనిలో చూసిన ఇతర రాష్ట్రాల ప్రజలే కనిపిస్తు న్నారని స్వరాష్ట్ర ప్రజలు కష్టపడే తత్వాన్ని మర్చిపోయారన్నారు కష్టపడే తత్వం గౌరవాన్ని ఇస్తుందని అది గుర్తు చేసుకోవాలన్నారు జిల్లాలో సమర్థవం తమైన యంత్రాంగం ఉందని తమ వంతు కూడా శక్తి వంచ న లేకుండా కృషి చేస్తామని శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుకు సహకరి స్తామన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ కష్టపడందే ఏదీ మన దరికి రాదని శోధించి సాధించాలన్నారు. తాను నీటిపారుదల శాఖలో ఇంజనీరింగ్ అధికారిగా పనిచేస్తూ తురుత రాజకీయంలోకి అడుగుపెట్టానని కలిసి రాకపోవడం తో పారిశ్రామిక రంగంలోకి అడుగు పెట్టానన్నారు కోటి రూపాయల బ్యాంకు రుణము తో ఒక ఎకరం భూమిలో విత్తన శుద్ధి యూనిట్ని నెలకొల్పడం జరిగిందన్నారు ఆయా రంగాలలో ప్రభుత్వం అందజే స్తున్న సబ్సిడీలు రాయితీలు అనేకం పొందానని నేటి యువతకు ఇవన్నీ తెలియవు అన్నారు. ఏ సంస్థ నెలకొల్పిన వినియోగదారులకు సేవలం దించినప్పుడే ఎదుగుదలకు మార్గాలు సులభమైతాయన్నారు నిరంతరం రంగాలలో రాణించేందుకు తప్పించాలని అవే ఎదుగుదలకు సోపానా లన్నారు జిల్లాలో గ్రానైట్స్ టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీలు నెలకొల్పుకునేందుకు ఔత్సాహికులు ముందుకు రావాలన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అబ్దుల్ కలాం వంటి మహానుభావులు అడుగుజాడల్లో నడవాలని కోరారు యువత ఏ రంగంలోనైనా అడిగిడే ముందు ఇష్టపడి ముంద డుగు వేయాలని కష్టపడి ఆలోచన తెలివి పెట్టుబడులుగా పెడితే పురో గతి ఉంటుంద న్నారు.అనంతరం పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధిస్తున్న పలువు రు పారిశ్రామికవేత్తలను అతిథులు శాలువాలు కప్పి మెమొంటోలు అందించి ఘనంగా సన్మానించారు.పరిశ్రమల శాఖ సంబంధిత రంగాలతో స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్, పరిశ్రమల శాఖ అధికారి సత్యనారా యణ దశాబ్ది ఉత్సవాల నోడల్ అధికారి సూర్యనా రాయణ జిల్లా అధికారులు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు అడ్డుకట్ట జిల్లా టాస్క్ ఫోర్స్

● ఎస్పీ శరత్ చంద్ర పవార్

మహబూబాబాద్, జూన్ 6(మనం ప్రతినిధి): జిల్లాలో అక్రమా లకు అడ్డుకట్టగా టాస్క్ ఫోర్స్ నిలిచిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. మంగళవారం నాడు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన టాస్క్ ఫోర్స్ ఆఫీస్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీ.సి.అర్.బి ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్ర సాద్,సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్,ఎస్.బి ఇన్స్పెక్టర్ ఫనిధర్ ,అర్.ఐ నరసయ్య,లాల్ బాబు, టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ రమేష్ బాబు, సంతోష్,టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటి దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

● నీటిపారుదల శాఖ ఏఈపి. సుదర్శన్ రావు

మరిపెడ, జూన్ 6(మనం న్యూస్): సాగునీటి దినోత్సవ ఉత్సవాన్ని విజయ వంతం చేయా లని నీటిపారుదల శాఖ డోర్నకల్ నియోజకవర్గ స్థాయి అధికారి ఏ ఈ, పి సుదర్శన్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని నీటిపారుదల శాఖ కార్యాల యంలో ఆయన మాట్లాడారు. నేడు 7వ. తేదీన నరసింహుల పేట మండల కేంద్రంలోని వెంక టేశ్వర గార్డెన్లో ఉదయం 10 గంటలకు సాగు నీటి దినోత్సవ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నా మన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్స రములు పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవంలో భాగంగా సాగునీటి ఉత్సవంలో సకాలం లోరైతులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న నీటి వనరులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సాగునీటి రంగంలో సాధించిన విజయాలను ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ సవివరంగా వివరిస్తార న్నారు

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ, జూన్ 6(మనం న్యూస్): భవన నిర్మాణం రంగంలో పనిచేస్తు లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి కార్మికుడికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సిఎస్ హెల్త్ కేర్ జిల్లా ఇన్చార్జి శ్రీనివా సరావు తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక సీతారాంపురం హైస్కూల్ ఆవరణంలో హెల్త్ క్యాంప్ ను సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న అధ్యక్ష తన నిర్వహిం చరు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు తీసుకోవాలని తీసుకున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరో గ్య పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం కార్డు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించబడును అన్నారు. వచ్చే సంవత్సరం కార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరికీ ఆరోగ్యపరీక్ష ఉచిత సేవలు పొంద వచ్చు నన్నారు. కార్మిక హెల్ప్ బోర్డు నిధుల నుండి 50 రకాల పరీక్ష లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష నిర్వహించిన అనంతరం ఆరోగ్య బాగోలేకపోతే ఇతర ఆస్పటల్ కు రిఫర్ చేస్తావని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, క్యాంపు కోఆర్డినేటర్ ఉపేందర్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు ఉన్నారు.

గ్రూప్ -1 పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, జూన్ 6 (మనం ప్రతినిధి): గ్రూప్ వన్ పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహణ పటిష్టమైన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 11వ తేదీ గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణకు 4046 మంది పరీక్షలు రాస్తున్నారని అందుకుగాను జిల్లాలో 13 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందుకుగాను నాలుగు రూట్లు విభజించడం జరిగిందన్నారు. మహబూబాబాద్ మరిపెడ తొర్రూరు లలో పరీక్షా కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల నిర్వహణ పూర్తి బాధ్యత చీఫ్ సూపర్డెంట్లదేనని తెలియజేశారు. పరీక్షా కేంద్రానికి ముందు చీఫ్ సూపర్డెంట్ రూములో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే గ్రూప్ 1 పరీక్ష కేంద్రా లకు 15 నిమిషాల ముందుగానే అనగా 10.15 కు చేరుకో వాలని కలెక్టర్ సూచించారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలన్నారుపరీక్ష నిర్వహణ సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించా లని పరీక్ష కేంద్రాల వద్ద 144 శిక్షణ అమల్లో ఉంటుందన్నారు పరీక్ష కేంద్రాలలోనికి ఇతరులకు ప్రవేశం లేదన్నారు.పరీక్షలు వ్రాసేవారు బూట్లు వేసుకొని రాకూడదని సెల్ ఫోన్లు అను మతి లేదని తెలియజేశారు.అధికారులు పరీక్షలు రాసే విద్యా ర్థులకు త్రాగునీరు నిరంతర విద్యుత్ సరఫరా వైద్య శిబిరాల ఏర్పాటు మరుగుదొడ్ల సౌకర్యం వంటివి కల్పించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఏఎస్పీ చెన్నయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల విధులను కేటాయించాలి : కలెక్టర్

మహబూబాబాద్, జూన్ 6(మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవ తరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల విధులను అధికారులకు కేటా యించి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళ వారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశం మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవ కార్యక్రమాల లో భాగంగా జూన్ 9 తెలంగాణ సంక్షేమ సంబరాలు అదేవిధంగా జూన్ 14 తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాలు ఏర్పాట్లను అధికారులతో కలెక్టర్ సమీక్షిం చారు. ముందు గా జూన్ 9 తెలంగాణ సంక్షేమ సంబరాల ఏర్పాట్లపై కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వ పథకాలు నాటి పరిస్థితులను తెలియ జేయాలని అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి తొమ్మిది సంవత్స రాల కాలంగా చేపట్టిన అభివృద్ధిని పథకాల వారీగా తెలియజేయాల్సి ఉంటుందన్నారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పింఛన్లు రెండు పడక గదుల ఇండ్లు దళిత బంధు గొర్రెల పంపిణీ వంటి బహుళ ప్రయోజనాలను అందించే పథకాలపై సమగ్ర సమా చారం రూపొందిం చాలని అన్నారు మహిళా సదస్సు నిర్వహించాలని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ వినియోగం గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు రిజర్వేషన్ల వలన లబ్ధి పొందిన వాళ్ళ వివరాలను కూడా తెలియ చెప్పాలన్నారు సంక్షేమ దినోత్సవం నియోజకవర్గం వారీగా సంబంధిత శాసనసభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు ప్రజాప్రతినిధులను ఆహ్వానిం చాలని అధికా రులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. అదేవిధంగా జూన్ 14వ తేదీ వైద్య ఆరోగ్య దినోత్సవంలో భాగంగా కెసిఆర్ కిట్ ఆరోగ్యలక్ష్మి ప్రభుత్వ ఆసుపత్రులలో విజయవంతంగా కొనసాగుతున్న సాధారణ ప్రసవాలు కంటి వెలుగు కార్యక్రమం ఆరోగ్యం మహిళ కార్యక్రమాలే కాక ప్రభుత్వ ఆసు పత్రిలో అందించే వైద్య సేవలైన తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ క్రింద చేపడుతున్న ఉచిత రక్త పరీక్షలు సిటీ స్కాన్ ఎక్స్రే వంటి ఆధునిక సౌకర్యాలు మెరుగు పరిచిన దృశ్య ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు భారీ ఎత్తున ర్యాలీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జడ్పిసిఓ రమాదేవి దశాబ్ది ఉత్సవాల నోడల్ అధికారులు సూర్యనారాయణ సుధాకర్ జిల్లా వైద్య శాఖ అధికారి హరీష్ రాజు జిల్లా పంచాయతీ అధికారి నర్మద ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి

● సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

మరిపెడ, జూన్ 06(మనం న్యూస్) : 58 జిఓ కింద పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న భూ పోరాటంపై ప్రభుత్వ నిర్బంధం వీడాల ని, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక భార్గవ్ ఫంక్షన్ హాల్ సిపిఎం మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్య దర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్రంలో 70 ఎకరాలలో లక్షల మంది పేదలు గుడిసెలు వేసుకున్నారని ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మూడు వేల మంది పేదలు కలెక్టర్ కార్యాలయం వెనకాల మూడు దఫాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. వారందరికీ ప్రభుత్వం 58 జీవో కింద పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో మరిపెడ పట్టణ కేంద్రంలో 465 సర్వే నెంబర్లు లో వందల ఎకరాల ప్రభుత్వం మిగులు భూమి ఉందని సిపిఎం ఆధ్వర్యంలో భూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అకాల వర్షానికి పంట నష్టపోయి ఆర్థిక ఇబ్బందులకు గురైన రైతులకు ఎకరానికి 10వేల రూపాయలు నష్టపరిహారాన్ని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీస్తుందని పేర్కొన్నారు. రానున్న కాలంలో బిజెపి ప్రభుత్వాన్ని గాద్దే దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, పార్టీ మండల ఆర్గనైజర్ బాణాల రాజయ్య, నాయకులు కందల రమేష్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, తుము మల్లయ్య, నందిపాటి వెంకన్న, పుల్లూరు దేవయ్య, తాటికొండ అనంత చారి, కొండా ఉప్పలయ్య, రాజశేఖర్, షరీఫ్, తదితరులు ఉన్నారు.

సురక్ష భీమా యోజన 2 లక్షల నగదు చెక్కు అందజేత

పెద్దగూడూరు, జూన్ 6(మనం న్యూస్) ః యూనియన్ బ్యాంక్ సురక్ష భీమా యోజన కింద మంజూరైన 2 లక్షల నగదు చెక్కును బ్యాంక్ మేనేజర్ అందచేశారు. గూడూరు మండలం చిన్న ఏల్లాపురం గ్రామ శివారు హంతండాలో ప్రమాదవశాత్తు మార్చి నెలలో పిడుగు పడి చెట్టు కూలి ధరంసోత్ శంకర్ చనిపోయాడు. అతను యూనియన్ బ్యాంకు లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం 20 రూపాయల ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాన్ని ప్రతి సంవ త్సరం పునరుద్ధరణ చేసుకుంటున్నాడు. దీంతో మృతుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా నగదు చెక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గూడూరు బ్రాంచ్ మేనేజర్ బన్సీలాల్ నామిని అయినటువంటి దరం సోత్ జ్యోతికి అందజేశారు. ప్రజలందరూ ఈ పథకాన్ని అంద రూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిపిఎం నాయకులకు పార్టీ సాహిత్యం పుస్తకాలు అందజేత

మహబూబాబాద్ గార్ల జూన్ 06(మనం న్యూస్) : మండల కేంద్రానికి చెందిన ప్రముఖులు, బి ఎస్ ఎన్ ఎల్ విశ్రాంత ఉద్యోగి గోదా నరేందర్ జైన్ కమ్యూనిస్టు పార్టీ సాహిత్య పుస్తకాలను సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కు మంగళవారం అందించారు .కారల్ మారక్స్ జీవిత చరిత్ర, మంచి కమ్యూనిస్టుగా ఎలా ఉండాలి, కమ్యూనిస్టు పార్టీ నిర్మా ణం తదితర పుస్తకాలను యూటి ఏఫ్ మాజీ నాయకులు గట్టు అనంత రాములు, పెద్దలు మో డెం కొమురయ్య తో తో కలిసి అందజేశారు. నిరంతరం అధ్యయ నం చేస్తూ పోరాటాలు చేయడమే కమ్యూనిస్టు ల కర్తవ్యం అని ఈ సందర్భంగా అన్నారు

మహిళ రెజ్లర్లకు న్యాయం చేయాలి

గార్ల, జూన్ 6(మనం న్యూస్): ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ చేతిలో లైంగిక వేధింపులకు గురైన మహిళ రెజ్లర్లకు న్యాయం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కమిటీ అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతగా ఉండాల్సిన ఎంపి క్రీడలలో దేశం తరపున ఆడుతున్న రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడటం సిగ్గు మాలిన చర్య అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై హింస, దాడులు, లైంగిక వేధింపులు మరింత ఎక్కువ అయ్యాయని ఆవేదన వెలిబుచ్చారు. మహిళ రక్షణ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యాయని విమర్శించారు. మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హితవు పలికారు. వేధింపులకు గురై న్యాయం కోసం అందోళన చేస్తున్న మహిళ రెజ్లర్లకు దేశం మొత్తం అండగా నిలవాలని కోరారు. ఈ రాస్తారోకో లో నాయకులు అంబటి వీరస్వామి, బి.అప్పిరెడ్డి, మౌలాన మేస్త్రి, రేఖం శ్రీనివాస్, జడ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది నరేష్, రాజు, కోటయ్య, బిక్షం, అంజయ్య ,శ్యామ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బడిబాట ప్రచారంలో జాస్తి - ఆచరణలో నాస్తి

- పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీ

ఇల్లందు, జూన్ 06 (మనం న్యూస్) : ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్వహించే బడిబాట కార్యక్రమం ప్రచా రంలో జాస్తి ఆచరణలో నాస్తి అన్న చందంగా కొనసాగుతుందని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృథ్వీ విమర్శిం చారు. ఇల్లందు పట్టణంలోని ఎల్లన్న విజ్ఞాన భవన్లో మంగళవారం నిర్వహించిన పిడిఎస్యు డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలనే లక్ష్యంతో నిర్వహించే ఈ కార్యక్రమం హంగు ఆర్భాటాలతో నిర్వహిం చినప్పటికీ ప్రభుత్వం ఆశించిన ఫలితాలను తీసుకురావడంలో వైఫల్యం చెందుతుందని వారు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల కారణంగా విద్యారంగం భ్రష్టు పట్టిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసౌకర్యాల నడుమ ఉపాధ్యాయులు లేకుండా కొట్టుమిట్టా డుతున్న ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు విస్మరించే విషయాన్ని గమనించకుండా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు లేరనే సాకుతో 4600 పాఠశాలలు మూసివేసి విద్యారంగాన్ని ప్రాథమిక స్థాయిలోనే గొంతు నొక్కి వేస్తున్నారని వారు నిందించారు. ప్రభుత్వా నికి విద్యారంగంపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ విద్యాసంస్థల బలోపే తానికి కృషి చేయాలని,ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దుచేసి వాటిని ప్రభుత్వమే నడిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు యనగంటి వంశవర్ధన్,భానోత్ నరేందర్ డివిజన్ నాయకులు పార్థసారథి, సాయి,గంగాధర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పేరుతో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- ఫేక్ అకౌంట్‌తో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

ఖమ్మం, జూన్ 6(మనం బ్యూరో) : సోషల్ మీడియాలో జిల్లా కాంగ్రెస్ పేరుతో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలను నమ్మొద్దని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు ఖమ్మం డిసిసి పేరుతో ఫేక్ ఫేస్బుక్ అకౌంట్ క్రియేట్ చేశారని, దానికి డిసిసికి సంబంధం లేదని, అందులో వచ్చే వార్తలను ప్రచారాలను నమ్మొద్దని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఎవరు ఇలాంటి పోస్టులను నమ్మొద్దని వాటిని వేరే గ్రూపులలో కూడా షేర్ చేయవద్దని కోరారు. అదేవిధంగా పార్టీ గ్రూప్ లలో అడ్మిన్ కాని, ఇతర సభ్యులు కాని మన పెద్ద నాయకుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయరాదనీ, ఆ విధంగా పోస్ట్ లు పెట్టినచో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొంటామని, క్రిమినల్ కేసులు కూడ పెడతామని తెలిపారు. ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ పేరు మీద, డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పేరు కొన్ని వాట్సాప్ గ్రూపులు ఉన్నాయని, తక్షణమే గ్రూప్ ల పేరు మార్చు కోవాలని, ఆ గ్రూప్ లలో అధినాయకత్వం పై వచ్చే అనుచిత వ్యాఖ్యల విషయంలో గ్రూప్ అడ్మిన్ లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని, క్రిమినల్ కేసులు కూడ పెడతామని తెలిపారు. కాంగ్రెస్ ఒక కుటుంబమని, ఇక్కడ అందరూ సమానమే అని, పార్టీ ఎదుగుదల, అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వారిపై కేసులు నమోదు చేయించి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు ఇలాంటి అసత్య ఆరోపణలు నమ్మకుండ అందరం కలిసి సమిష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 సీట్లు గెలిచి ప్రత్యేక తెలంగాణ ఏర్పరిచిన సోనియమ్మకు బహుమతి ఇద్దామని పేర్కొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ

మధిర, జూన్ 6 (మనం న్యూస్): మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామంలో సుమారు 2.0 లక్షల రూపాయల తో యంపిపి నిధులతో మీనుగు రామకృష్ణ ఇంటి నుంచి పిక్కిలి రాము ఇంటి వరకుసిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో ఎటువంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టవలసిందిగా సదర్ కాంట్రాక్టర్కు సూచించారు.కొత్త సిమెంట్ రోడ్డు నిర్మించటం పట్ల ఆ ఏరియా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తు సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణకీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంభంపాటి చిట్టి బాబు, యం పి టి సి మీనుగు పాండురంగారావు ,వార్డు మెంబర్ కృష్ణ ,లాల్ , పంచాయతీ కార్యదర్శి వేముల కిరణ్ కుమార్, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- అవకాశాలకు స్వర్గధామం భద్రాద్రి జిల్లా
- టిఎస్ ఐపాస్ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 22,956 కోట్లుతో 429 యూనిట్లకు అనుమతులు
- 274 యూనిట్లుకు 26.29 కోట్లు రాయితీలు మంజూరు

భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 (మనంప్రతినిధి) : అవకాశాలను అందిపుచ్చుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నవభారత్లో నిర్వహించిన 'తెలంగాణ పారిశ్రామిక ప్రగతి' కార్యక్రమంలో విప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఏర్పాటుకు ముందు పరిశ్రమలు స్థాపించాలంటే ఒక్కో కార్యాలయం చుట్టూ , అలాగే బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన పరిస్థితి నుండి నేడు 15 రోజుల్లో సులభంగా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నామని చెప్పారు . టిఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలు ఏర్పాటు ప్రక్రియ సులభతరంగా చేయడంతో పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని చెప్పారు .పరిశ్రమలు ఏర్పాటుకు శాంతిభద్రతలు, సౌకర్యాలు, రాయితీలతో పాటు నీరు , బొగ్గు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు నేడు రాష్ట్రంలో కల్పిస్తున్నామని చెప్పారు . అవకాశాలకు స్వర్గధామం మన జిల్లా అని పేర్కొన్నారు . భద్రాద్రి జిల్లాలో పరిశ్రమలు స్థాపనకు కావాల్సిన అన్ని వనరులున్నాయని , ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసిందే తడవుగా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నామని పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహికులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు . టిఎస్ ఐపాస్ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 22,956 కోట్లుతో 429 యూనిట్లు ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామని , తద్వారా 11,099 మందికి ఉపాధికల్పించినట్లు చెప్పారు . ఐడియా పథకం క్రింద రాష్ట్ర ఏర్పాటు నుండి మార్చి మాసాంతం వరకు 274 యూనిట్లుకు 26.29 కోట్లు రాయితీలు మంజూరు చేశామని చెప్పారు . జిల్లాలో ఇప్పటి వరకు ఎస్సీలు ఏర్పాటు చేసిన 368 యూనిట్లుకు 24.06 కోట్లు , ఎస్టీలు ఏర్పాటు చేసిన 1010 యూనిట్లుకు 47.37 కోట్లు , విభిన్న ప్రతిభావంతులు ఏర్పాటు చేసిన ఒక యూనిట్కు 4 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదుపరి విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి నేడు పల్లెలు, పట్టణాలు అద్భు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు . సాధించిన ప్రగతిని తెలియచేసేందుకు త్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఈ నెల 2 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపన వల్ల వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని చెప్పారు. నేడు అన్ని రంగాలకు నిరంతరాయంగా 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు . సులభతర అనుమతి విధానం, పరిశ్రమలకు రాయితీలు కల్పించడంతో పరిశ్రమలు ఏర్పాటు ప్రక్రియ సులభతరమైందని చెప్పారు. ఎస్సీ , ఎస్టీలు, మరియు దివ్యాంగులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమేనని స్పష్టం చేశారు. ఇల్లందు శాసనసభ్యులు హరిప్రియ మాట్లాడుతూ, అభివృద్ధి జరగాలంటే పారిశ్రామిక రంగం చాలా ముఖ్యమని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి ఎన్నో పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. గతంలో పవరాలి డే వల్ల పరిశ్రమలు మూతపడ్డాయని నేడు నిరంతరాయంగా అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్తును ఇస్తున్న రాష్ట్రం మన రాష్ట్రమేనని ఆమె స్పష్టం చేశారు. ఎంఎస్ ఎంఈ ద్వారా గ్రామాలు, మండలాల్లో పారిశ్రామిక విప్లవం రావాలని చెప్పారు . ఏజన్సీ ప్రాంతమైన మన జిల్లాలో పరిశ్రము లు ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని, పరిశ్రమల పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటులో నేడు తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలుస్తున్నదని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, మన జిల్లా పరిశ్రమలకు పెట్టింది పేరని చెప్పారు. ప్రగతిలో దిక్సూచిగా, ఆదర్శంగా ప్రతి రంగంలో ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పారు. నేడు ఆ పరిశ్రమలు సాధించిన ప్రగతిని ఘనంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటు ద్వారా చాలా మందికి ఉపాధి కల్పించామని చెప్పారు. సింగరేణి, బిటిపిఎస్, నవభారత్, కేటిపిఎస్, బిపిఎల్ ద్వారా పెట్టుబడులు ద్వారా ఉపాధి లభించినట్లు చెప్పారు. నాణ్యమైన విద్యుత్, మంచినీరు వంటి సౌకర్యాలుంటేనే పరిశ్రమలు వస్తాయని చెప్పారు. పెద్ద పెద్ద పరిశ్రమలు ఏర్పాటుతో ప్రజలకు సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఇవే కాకుండా సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కోవిడ్ వంటి విషమ పరిస్థితుల్లో మన రాష్ట్రానికి ఆక్సిజన్ సరఫరా చేశారని పరిశ్రమల సేవలను అభినందించారు. ఎన్నో విపత్కర పరిస్థితుల్లో ఇక్కడున్న పరిశ్రమలు ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించారని చెప్పారు. మన జిల్లాలో ఈ 9 సంవత్సరాల్లో 22 వేల కోట్ల పెట్టుబడితో పరిశ్రమలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలలకు డ్యుయల్ డెస్కు , బెంచీలు అందచేశారు. అనంతరం జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడిన సంస్థల అధికారులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. దళితబంధు పథకం ద్వారా యూనిట్లు ఏర్పాటు చేసిన దళితపారిశ్రామిక వేత్తలను , పరిశ్రమలు ఏర్పాటు చేసి 10 మందికి ఉపాధి కల్పించిన యజమానులను ఉ ఘనంగా సత్కరించారు . అంతకు మందు తెలంగాణ పారిశ్రామిక ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో పరిశ్రమల యొక్క ప్రగతిని జియం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సీతారాం, ఎస్సీ కార్పోరేషన్ ఈడి సంజీవరావు, కెటిపిఎస్ 5,6 దశల సిఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

ఎర్రుపాలెం ,జూన్ 6 (మనం న్యూస్): చైల్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం గ్రామం సర్పంచి మొగిలి అప్పారావు సహకారంతో స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు సంపూర్ణ సురక్ష హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ముందుగా లింక్ వర్కర్స్ స్కీం సూపర్వైజర్ నిరోషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారి యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకునేందుకు వీలుగా ఈ యొక్క క్యాంపెనింగ్ ఉద్దేశమని తెలపడం జరిగింది. ప్రతి ఒక్కరూ కూడా హెచ్ఐవి స్థితి తెలుసుకునేందుకు వీలుగా హెచ్ఐవి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు .గ్రామ సర్పంచ్ మొగిలి అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఒక్క కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మన యొక్క గ్రామాన్ని హెచ్ఐవి రహిత గ్రామంగా తీర్చిదిద్దుకునే దిశగా అందరూ కలిసి నడవాలని తెలిపారు గ్రామ కార్యదర్శి నంది శెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్ర తను పాటిస్తూ వచ్చే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ కూడా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో గ్రామానికి అందించాలని ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా హెచ్ఐవి అవగాహన అందరికీ చేరవేయాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగిలి అప్పారావు, కార్యదర్శి నందిశెట్టి నాగేశ్వరరావు మెడికల్ ఆఫీసర్ ఏం రవి రాజా, లింక్ వర్కర్స్ స్కీం సూపర్వైజర్ ది.నిరోషా , లింక్ వర్కర్స్ సుశీల, వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్, గ్రామస్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ కోటా రాంబాబు జన్మదిన వేడుకలు

మధిర, జూన్ 6(మనం న్యూస్): ప్రముఖ వైద్యులు, పొంగులేటి శ్రీనన్న అనుచరులు, మధిర నియోజకవర్గంలోని ప్రజా అభిమానాన్ని చూరగున్న నాయకులు డాక్టర్ కోటా రాంబాబు జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం మధిరలో ఉన్న రాజకీయాల్లో తనకంటూ ప్రజల్లో ఒక సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న కె.వి.ఆర్ హాస్పిటల్ అధినేత, రాష్ట్రంలోనే సంచల నాయకుడు ప్రజానాయకుడు, ప్రజలంటే ప్రాణమిచ్చే పొంగులేటి శ్రీనన్న అనుచరుడు డాక్టర్ కోటా రాంబాబు జన్మదిన సందర్భంగా మధిర శ్రీనన్న క్యాంప్ కార్యాలయంలో నంబూరి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి శుభాకాంక్షలను అభిమానులు, నాయకులు తెలియజేశారు. అనంతరం భారీ బైక్, కార్ ,ఆటోల ర్యాలీతో క్యాంప్ కార్యాలయం నుండి మధిర మెయిన్ రోడ్ మీదిగా అంబేద్కర్ సెంటర్కు ర్యాలీ చేరుకొని అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి కోట రాంబాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ రాంబాబు పుట్టినరోజు వేడుక లలో తరలివచ్చిన అభిమానులను చూసిన ప్రజలు మధిర నియోజ కవర్గంలో పొంగిలేటి శ్రీనన్న అనుచరుడు రాంబాబు అన్నకు భవిష్యత్ రాజకీయాలలో ప్రజల బ్రహ్మరథం పట్టనున్నట్లు మధిర ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. డాక్టర్ రాంబాబు జన్మదిన వేడుకలను పురస్కరిం చుకొని మధిరలో అన్నదాన కార్యక్రమాలు ,పలు సేవా కార్యక్రమాలను రాంబాబు, పొంగిలేటి అభిమానులు నిర్వహించారు.

టీబిజీకేఎస్‌కు సామా శ్రీనివాసరెడ్డి రాజీనామా

మణుగూరు జూన్ 6 (మనం న్యూస్) :తెలంగాణ ఉద్యమ సమయంలో కార్మికుల సమ్మిళితం, అనుబంధ యూనియన్ అయిన టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బలోపేతానికి విశేష కృషి చేసి, పీవీ కాలనీలోని యూనియన్ కార్యాలయ నిర్మాణంలో ప్రధానపాత్ర పోషించి కార్మికుల గుండెల్లో ముద్ర వేసుకున్న సామా శ్రీనివాసరెడ్డి టీబీజీకేస్ కు ఝులక్ ఇచ్చారు. రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. రాజీనామాను అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కేంద్ర నేతలు మిరియాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య, వెంకట్ రావులకు పంపినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... తె. బొ. గ. కా సంఘం మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్, లెవన్ మెన్ కమిటీ సభ్యుడిగా అధికారుల, యూనియన్ పెద్దల సహకారంతో సుదీర్ఘ కాలం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశానని పేర్కొన్నారు. పీవీ కాలనీలోని యూనియన్ కార్యాలయ నిర్మాణంలో తనకు సహకా రం అందించిన మణుగూరు కార్మికులకు, కార్మిక సమస్యల పరిష్కారా నికి సహకారం అందించిన అధికారులకు, తనతో నడిచిన కార్మికులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవకు అంకితమై, ఆమో దయోగ్యమైన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్పంచుకోదలిచానని ఇదే స్ఫూర్తిని, సహకారాన్ని కార్మికులు అందిస్తారని ఆకాంక్షిస్తూ ధన్య వాదాలు తెలిపారు.

బ్రిజ్ భూషణ్‌ను కఠినంగా శిక్షించాలి

కారేపల్లి, జూన్ 6 (మనం న్యూస్) : మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురి చేసిన ఎంపీ బ్రిజ్ భూషణ్ ను శిక్షించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ డిమాండ్ చేశారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి కీర్తి కిరీటాలు తెచ్చిపెట్టే రెజ్లింగ్ మహిళలపై ఉత్తర ప్రదేశ్ ఎంపీ రెజ్లింగ్ సమైక్య అధ్యక్షుడు బ్రిజిభూషణ్ దేశం మొత్తం సిగ్గుపడే విధంగా లైంగికంగా వేధించటం కేంద్ర ప్రభుత్వం సిగ్గుపడాల్సిన అంశం అన్నారు. బేటి బచావో అంటూ ఆడపిల్లల సంరక్షణ కోసం చట్టాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ పార్టీలో ఆడవారిని సంగీకంగా వేధింపులకు గురి చేసే వ్యక్తులను కాపాడడం ఎంతవరకు సభబు అన్నారు. వెంటనే బ్రిజ్ భూషణ్ ను ఎంపీగా అనార్హుడిగా ప్రకటించి, పదవి నుండి తొలగించి చట్టపరంగా శిక్షించి రెజర్లకు న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పిఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వై జానకి, బి వీరు, డి రామ్మూర్తి, నరేష్, సురేష్, గడ్డం వెంకన్న, ఎర్రయ్య, శివయ్య, కావేటి నాగేశ్వరరావు, అలెం గురవయ్య, చంద్రయ్య, బైరుమల్ల లక్ష్మయ్య, అలెం సుగుణ, మంగమ్మ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీలను విస్మరించిన కేంద్రం

కారేపల్లి రూరల్, జూన్ 6 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాల గడుస్తున్న విభజన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నేటికీ వివక్ష చూపిస్తూనే ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో సింగరేణి మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పోటో ప్రసాద్ మాట్లాడుతూ విభజన హామీలైన బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఏర్పాటు, మూతబడిన అనేక పరిశ్రమల పునరుద్ధరణ అలాంటి కార్యక్రమాలు చేపడుతామని పాలక ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నేటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించడంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంతో జూన్ 11వ తేదీన ఖమ్మంలో ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బాధ్యులు ఎర్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఏపూరి లతా దేవి, మండల నాయకులు వడ్డే వెంకటయ్య, మంగు, ధనలక్ష్మి, అమీర్, అమ్రు, భాగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

- మాదినేని సునీత ప్రసాద్ దంపతులకు సన్మానం

వైరా టౌన్, జూన్ 6(మనం న్యూస్) : లయన్స్ క్లబ్ సభ్యులు కౌన్సిలర్ మాదినేని సునీత దుర్గాప్రసాద్ దంపతులు పెళ్లి రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా లయన్ విడిజి గవర్నర్ 2 నంబూరు మధు మాట్లాడుతూ పెళ్లిరోజు సందర్భంగా మాదినేని సునీత దుర్గాప్రసాద్ దంపతులు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని నంబూరు మధు విజయ రాణి దంపతుల తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతోజ్ నాగేశ్వరావు, రంగా సత్యనారాయణ, మరికంటి శివ, పుప్పాల అనంతరామయ్య, కర్ణాటి హనుమంతరావు, కన్నెగంటి హుస్సేన్ ,నల్లమోతు లక్ష్మీనారాయణ, సాధం సాయి తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్, కెటిఆర్ చొరవ వల్లనే..

ఉజ్వల భవిష్యత్ వైపు సిరిసిల్ల అడుగులు

- జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్ జూన్ 6, (మనం న్యూస్) : సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల ప్రత్యేక చొరవ వల్లనే నాడు ఉరేసుకున్న రోజుల నుంచి, నేడు ఉజ్వల భవిష్యత్ వైపు సిరిసిల్ల అడుగుల వేస్తోందని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేసీఆర్, కెటిఆర్ నాయకత్వంలో రాష్ట్రంతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా పరిశ్రమ లతో పాటు అన్ని రంగాల్లో అత్యద్భుతంగా పురోగతి సాధించిందని తెలిపారు. జిల్లాలో సమగ్ర, సమత్యులత, సమ్మిళిత అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. మంత్రి కే తారకరామారావు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఆమె అన్నారు. అపెరల్ పార్క్, వర్కర్ టు ఓనర్ వంటి కార్యక్రమాలు కార్మికులు, యజమానులు ఎదిగేందుకు దోహదం చేస్తాయని, వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కెటిఆర్ అనునిత్యం కృషి చేస్తున్నారని తెలిపారు. బతుకమ్మ చీరల తయారీ నుంచి నేతన్న బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను కార్మికుల సంక్షేమాన్ని ఉద్దేశించి చేపడుతున్నారని గుర్తు చేశారు. దళిత బంధు పథకం యూనిట్ లు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా గ్రౌండింగ్ అయ్యేలా చూశామని చెప్పారు.

శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయమే ప్రధానమైన రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆహార శుద్ధి పరిశ్రమలు మరిన్ని వస్తేనే ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ముంపు ప్రాంతాల త్యాగఫలం వల్లే మధ్య మానేరు జలాశయం కల సాకారమైందని పేర్కొన్న ఆయన పెద్ద సంఖ్యలో నిర్వాసితులు ఉన్న వేములవాడ అర్బన్ మండలంలో ఆహార శుద్ధి పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందన్నారు. సంకేపల్లి లో 150 ఎకరాలలో ఆగ్రో ఇండస్ట్రీ పార్కును స్థాపిస్తే రైతాంగానికి నిరుద్యోగ యువతకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాక పరిశ్రమల స్థాపనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. మంత్రి కే తారక రామారావు సారథ్యంలో పరిశ్రమలు, ఐటి రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించామన్నారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ, బతుకమ్మ చీరల ఆర్డర్ల వల్లే సిరిసిల్లలోని టెక్స్టైల్ సెక్టార్ ఇంకా ఉందన్నారు. భవిష్యత్తులో పవర్ లూమ్ పరిశ్రమను తన కాళ్ళ మీద తానే నిలబడేటట్టు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధికి నిరంతర విద్యుత్, టి ఎస్ ఐ పాస్ సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అత్యంత పారదర్శకంగా అనుమతులు ఇస్తున్నారని స్పష్టం చేశారు. టీఎస్ ఐపాస్ లాంటి విధానం దేశంలో మరెక్కడా కూడా లేదని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో సిరిసిల్లలో అపెరల్ పార్కుతో సహా అద్భుత పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందన్నారు. బతుకమ్మ చీరలతో వస్త్ర ఉత్పత్తికి సిరిసిల్ల కేంద్ర బిందువుగా మారిందన్నారు. మరోవైపు రాజన్న సిరిసిల్ల ఎడ్యుకేషన్ హబ్ గానూ ఎదిగిందన్నారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో పొట్టపోసుకొనే పరిస్థితి నుంచి రెండు పూటలా భోజనం చేసే పరిస్థితికి తెలంగాణ ఎదిగిందన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎప్పటికీ మరిచిపోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక ఆకర్షణ దళిత బంధు సక్సెస్ లఘు చిత్రం

సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం పర్యవేక్షణలో నిర్మించి, ప్రదర్శించిన రాజన్న సిరిసిల్ల దళిత బంధు సక్సెస్ స్టోరీ లఘు చిత్రం పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం ప్రారంభంలో 9 నిమిషాల నిడివి గల ఈ లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. జిల్లాలో దళిత బంధు పథకం అమలు తీరు, యూనిట్ల గ్రౌండింగ్ అనంతరం దళితుల జీవితంలో వచ్చిన విప్లవాత్మక మార్పులను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ లబ్ధిదారుల అభిప్రాయాలను వీడియో డాక్యుమెంటరీ లో పొందు పరిచారు. వీక్షకులు వీడియోను ఆద్యాంతం ఆసక్తిగా తిలకించారు. ఈ వీడియో డాక్యుమెంటరీ కి కెమెరామెన్ గా జాన దయానంద్ వ్యవహరించగా ఎడిటింగ్ బాధ్యతలను ఆనంద్ నిర్వర్తించారు.

ఆకట్టుకున్న ఫోటో గ్యాలరీ, స్టాల్స్ :

తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో ఫుడ్ ప్రాసెసింగ్ మెషీన్లు, టిస్కో, ఆదా ట్రిప్, హోమ్ మేడ్ పికెల్, మిల్లెట్, హస్త కళలు, సెర్చ్ మల్లేశం ఇన్నోవేటివ్ స్టాల్, వివిధ బ్యాంకులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే చేనేత, జౌళి శాఖ, ఎస్సీ కార్పొరేషన్, పరిశ్రమల శాఖ వారు ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేశారు. ఫోటో గ్యాలరీ, స్టాల్స్ వీక్షకులను ఆకట్టుకున్నాయి.

సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

రామగిరి, జూన్ 6 మనం న్యూస్ ః సర్కార్ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని సర్పంచ్ బుర్ర పద్మశంకర్‌గౌడ్ ఎంపీటీసీ మారగోని కరుణ కుమారస్వామి గౌడ్ అన్నారు. మంగళవారం మండలం బేగంపేట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యయ,విద్యాకమిటీ బృందం గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ బడి ఈడు పిల్లలందరినీ గుర్తించడం జరిగింది. సర్పంచ్ పద్మ, ఎంపిటిసి కరుణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సర్కారు చేస్తున్న వివరిస్తూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచి గుణాత్మకమైన విద్యను అందించి పాఠశాల పురోగతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని,ప్రజాప్రతినిధులుగా తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఉపాధ్యాయులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యకమిటీ చైర్మన్ కట్ట శ్రీనివాస్, హెచ్ఎంఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు విఠల్, రాజయ్య, వెంకటేశం,శ్రీనివాస్, గీత,రాణి, ఆమని పాల్గొన్నారు.

ఘనంగా కాల్వ నర్సయ్య యాదవ్ జయంతి వేడుకలు

కొత్తపల్లి, జూన్ 6 (మనం న్యూస్) : దివంగత కార్మిక నాయకులు కాల్వ నర్సయ్య యాదవ్ 59వ జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా బొమ్మకల్ బైపాస్ రోడ్‌లోని తెలంగాణ గొర్రెల, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాల్వ నర్సయ్య విగ్రహానికి బొమ్మకల్ గ్రామ సర్పంచ్ పురమల్ల శ్రీనివాస్ పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కటికి రెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ కాలువ నర్సయ్య యాదవ్ కార్మిక సంఘాల నాయకునిగా కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన నాయకుడన్నారు. యాదవ సంఘం భవన నిర్మాణానికి కృషి చేసి, యాదవుల చైతన్యానికి పునాదులు వేసిన నాయకుడన్నారు. గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షులుగా, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులుగా, కార్మిక బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా ఆయన నిలిచిపోయారన్నారు. ప్రస్తుతం ఆయన లేని లోటు కార్మిక సంఘాల్లో, యాదవ సంఘంలో స్పష్టంగా కనబడుతుందన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో నర్సయ్య యాదవ్ కుటుంబ సభ్యులు కాల్వ లక్ష్మి, కాల్వ శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నాయకులు బండి మల్లయ్య యాదవ్, మంచాల రవీందర్ యాదవ్ కడారి అయిలన్న కురుమ, కాలువ మల్లేశం యాదవ్, కాల్వ అశోక్ యాదవ్ ,పాశం తిరుపతి యాదవ్, జంగ కొమురయ్య యాదవ్, చిగుళ్ల శ్రీనివాస్ కురుమ ,కాల్వ లింగయ్య యాదవ్ ,జంగ తిరుపతి యాదవ్, చర్ల పద్మ, సందవేని గీతాంజలి ,రాజు యాదవ్ జిట్టవేణి పరశురాం యాదవ్ నల్లంగి కొమురయ్య గాదం శ్రీనివాస్ జంగ శంకర్ గాదం పర్శరామ్ నన్నవేని కొమురయ్య సురేందర్ రెడ్డి రాకేష్ వెంకటేశం చింతల కిషన్ పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల విజ్ఞప్తి

రామగిరి, జూన్ 6 మనం న్యూస్ : సింగరేణితో సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క సమస్యల అధ్యయనానికి అధ్యయనానికి పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీ ఆన్ లేబర్ అండ్ టెక్స్ టైల్ స్కిల్ డెవలప్‌మెంట్ భర్తృహరి మతాబ్ సారథ్యంలో 31 మంది ఎంపిల బృందం ఈనెల 5,6 తేదీలలో హోటల్ తాజ్ కృష్ణ,హైదరాబాద్‌లో సమావేశమైంది. ఈ సందర్భంగా పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటి 6వ తేదీన సింగరేణి యాజమాన్యం,కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు,కార్మికులతో సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కార్మిక సంఘాలు కాంట్రాక్ట్ ఎదుర్కొంటున్న సమస్యలను, బాధలను కమిటీ దృష్టికి తీసుకెళ్ళారు. సింగరేణిలోని వివిధ ప్రాంతాల నుండి కాంట్రాక్ట్ కార్మికులంతా కలిసి పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీ చైర్మన్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. పార్లమెంట్ కమిటీ మొదట కార్మిక సంఘాలు,కార్మికులతో సమావేశమైంది.సింగరేణిలో హైపవర్ కమిటీ వేతనాల అమలు, సమాన పనికి సమాన వేతనం,2022 సెప్టెంబర్‌లో జరిగిన ఒప్పందం అమలు, కుటుంబ సభ్యులకు వైద్యం, ఈఎస్ఐ సదుపాయం, లాభాల బోసన్, మరణించిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా, వలస కార్మికులకు సమస్యలు,సెలవులు,కార్మిక హక్కులు, బోనస్, కాంట్రాక్ట్ లేబర్ చట్టం, వలస కార్మికుల చట్టం,గ్రాట్యుటీ చట్టం అమలు, 12 గంటల పని,అన్ని అన్ని విభాగాలకు సిఎంపిఎఫ్ అమలు, నర్సరీ కార్మికులు,కన్వేయన్స్ డ్రైవర్లు,గుటకల షెడ్డు కార్మికులకు కనీస వేతనాల అమలు,బెల్ట్ క్లీనింగ్,సేల్ పీకింగ్,వర్క్ షాపు ,రైల్వే సైడిరగ్, బ్లాస్టింగ్,ట్రాక్టర్ డ్రైవర్లు తదితర కార్మికులకు స్కిల్డ్ వేతనాల చెల్లింపు తదితర అన్ని విభాగాల సమస్యలను పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీ దృష్టికి తీసుకెళ్ళాయి. అనంతరం కమిటీ సింగరేణి యాజమాన్యం సి అండ్ ఎండి,డైరెక్టర్లు ఇతర అధికారులతో సమావేశమైంది. కార్మిక సంఘాలు, కార్మికులు లేవనెత్తిన సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్లారు. వారి సమస్యలను పరిష్కరించాలని,వేతనాల పెంపుదలకు చర్యలు తీసుకోవాలని వారి కోరారు. ఈ సమావేశంలో యాజమాన్యం తరపున సి అండ్ ఎండి ఎన్.శ్రీధర్,డైరెక్టర్ (పా).బలరామ్,ఇ అండ్ ఎండి.సత్యనారాయణ,ఆపరేషన్ ఎన్‌వికె శ్రీనివాస్,ప్రాజెక్ట్ ప్లానింగ్ జి.వెంకటరెడ్డి,జనరల్ మేనేజర్ః కో ఆర్డినేషన్ ఎం సురేష్,పర్సనల్ అండ్ ఐఆర్‌పిఎం ఎ.కుమార్‌రెడ్డి,పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య, ఎంపి ఎం.సుబ్బారావు, సిఎంసి ఎల్‌బి.సూర్యనారాయణ,సివిల్ టి.సూర్యనారాయణ, ఎజిఎం పర్సనల కవితా నాయుడు, కార్మిక సంఘాల తరపున సిఐటియు నాయకులు బి.మధు,ఏఐటియుసి నాయకులు గుత్తుల సత్యనారాయణ,బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య. ఐఎన్‌టియుసి నాయకులు నాగభూషణం,హెచ్ఎంఎస్ నాయకులు జీవన్‌పాల్,టిసికెఎస్ నాయకులు మద్దెల శ్రీనివాస్, కార్మికులు సిహెచ్. శ్రీకాంత్,పి.శాంతమూర్తి,రొడ్డా కిరణ్‌కుమార్, ఎండి. గౌస్‌బాషా, అమ్రిష్ కుమార్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) నాయకులు జి.శ్యామ్,సిహెచ్ అరవింద్, సమ్మయ్య, కుమారి, శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్(సెంట్రల్) వై శ్రీనివాస్,రీజినల్ లేబర్ కమిషనర్(సెంట్రల్) సాహు,అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) మహంతి, లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ (సెంట్రల్) ఎన్.శంకరరావు ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సాగునీటి దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

- సాగునీటి దినోత్సవ, ఊరూరా చెరువుల పండుగ,
- బతుకమ్మ బోనాలు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, జూన్ 6(మనం ప్రతినిధి) : జిల్లాలో సాగునీటి దినోత్సవాన్ని ఊరూరా చెరువుల పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ మంగళవారం జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 7,8న నిర్వహించనున్న సాగునీటి దినోత్సవం, ఊరూరా చెరువుల పండుగ నిర్వహణపై చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 7న జిల్లాలోని మూడు నియోజకవర్గాల కేంద్రాలలో సాగునీటి దినోత్సవాన్ని సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించాలని, రైతులు మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, బతుకమ్మ, బోనాలు వంటి సాంస్కృతిక చిహ్నాలతో ర్యాలీలో వేదికకు వచ్చే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం జిల్లాలోని ప్రతి గ్రామంలో జరగాలని, ప్రతి గ్రామపంచాయితీలో ట్రాక్టర్లు, సైండ్ సిస్టం ఏర్పాటు చేసి చెరువుల పండుగ కార్యక్రమం నివేదిక, సమయం, కట్టమైసమ్మ పూజలు మొదలగు కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం సాయంత్రం సమయంలో ప్రారంభించాలని, గ్రామాలలో ప్రత్యేక అధికారులు పర్యటించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని, చెరువు పరిసరాల పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రభుత్వం చేసిన ప్రగతిని చాటుతూ పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కేంద్రాలలో సాగునీటి దినోత్సవ వేడుకల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, జూన్ 6(మనం ప్రతినిధి) : రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లాలో మూడు నియోజకవర్గ కేంద్రాలలో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జూన్ 7బుధవారం సాగునీటి దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10గంటల సమయంలో ప్రతి నియోజకవర్గంలో రైతులు, మహిళలు, వివిధ వర్గాల ప్రజలతో సాగునీటి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో నందన గార్డెన్‌లో, రామగుండం నియోజకవర్గంలో సింగరేణి కమ్యూనిటి హాల్‌లో మంథని నియోజకవర్గంలో ఎస్.ఎల్.బీ హాల్‌లో సాగునీటి దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో జరిగే సాగునీటి దినోత్సవ వేడుకలను శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భానుప్రసాద్‌రావు, జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణలు హాజరవుతారని తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మంథని నియోజకవర్గంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌లు హాజరవుతారని తెలిపారు. ఈకార్యక్రమాలలో ఎంపీ బోర్లకుంట వెంకటేష్‌నేత హాజరవుతారు. సాగునీటి దినోత్సవ విజయోత్సవ వేడుకలలో నియోజకవర్గ పరిధిలో పెరిగిన సాగు విస్తీర్ణం, ప్రభుత్వం నిర్మించిన నూతన ప్రాజెక్టులు, చెక్ డ్యాంలు, పురుద్ధరించిన చెరువులు, తదితర అంశాలను వివరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ ఆప్రకటనలో తెలిపారు.

బీసి కుల, చేతి వృత్తుల వారు ఆర్థిక సహాయం కొరకు జూన్ 20లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, జూన్ 6(మనం ప్రతినిధి) : జూన్ 20లోపు బీసి కుల, వృత్తుల వారు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులను ఆన్‌లైన్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించిందని, బీసీ కులవృత్తులు, చేతివృత్తులు చేసుకునే ప్రజలు ఆన్‌లైన్‌లో (టీఎస్‌వోబీఎంఎంఎస్‌బీసీ.సీజీజీ.జీవోవీ.ఇన్) నందు జూన్ 20లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం దరఖాస్తుదారుల అర్హత వయసు 21 నుంచి 55 సంవత్సరాల మధ్యలో ఉండాలని, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో లక్షా50వేలు, పట్టణ ప్రాంతాలలో 2లక్షలు ఉండాలని అన్నారు. గత 5సంవత్సరాలలో ప్రభుత్వం నుంచి ఆర్థిక లబ్దిపొందిన వారు అనర్హులని తెలిపారు. బీసీ కులవృత్తులు, చేతి వృత్తుల ఆర్థిక సహాయం కోసం అర్హత కలిగిన లబ్దిదారులు ఆన్‌లైన్ నందు కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఆహార భద్రత కార్డు, పాస్‌పోర్టు స్టైజ్‌ఫోటో, బ్యాంక్ పాస్‌బుక్ జతచేసి జూన్ 20లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

సిరిసిల్ల టౌన్, జూన్ 6 (మనం న్యూస్) : ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గ్రూప్ -1 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్, లైసెన్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 17 పరీక్షా కేంద్రాల్లో 4 వేల 261 మంది అభ్యర్థులు గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రాయబోతున్నారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు తాగునీటి సదుపాయం, సీసీ కెమెరాలు, లైటింగ్, తదితర వసతులు ఉండేలా చూడాలన్నారు. అభ్యర్థులు విధిగా తమతో హాల్ టికెట్లు తెచ్చుకోవాలని, సెల్ ఫోన్లు మరియు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించకూడదని, ఉదయం 8.30 గంటల నుండి 10.15 గంటల వరకు కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని, తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్ష హాలు లోనికి అనుమతించబడదని తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 9398684240లో సంప్రదించి, సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, ఉద్యానవన అధికారి జ్యోతి, వ్యవసాయ అధికారి భాస్కర్, మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, చీఫ్ సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

హుజురాబాద్ రూరల్, జూన్ 6 (మనం న్యూస్) : గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి ఐలయ్య అనే వ్యక్తి మంగళవారం మృతి చెందాడు. పట్టణంలోని మహేశ్వర శిల్పి వద్ద నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించే ఆయన మంగళవారం ఉదయం ఇంటికి తిరిగి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృత్యువాతపడ్డాడు. ఐలయ్య కుమారుడు అమరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దేవాలయ పునప్రతిష్ఠ మొదటి వార్షికోత్సవ కృతజ్ఞత ఆరాధన వేడుకలు

నాగారం,జూన్06(మనం న్యూస్)ః మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో బిషప్ ప్రభుదాస్ మెమోరియల్ కమ్యూనిటి దేవాలయ పునప్రతిష్ఠ మొదటి వార్షికోత్సవ కృతజ్ఞత ఆరాధన వేడుకలు మంగళవారం స్థానిక సంఘ కాపరి జి.రత్నాకర్ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో అంత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మొదటి వార్షికోత్సవ కృతజ్ఞత ఆరాధనలో భాగంగా గ్రామంలోని సీఎస్ఐ సంఘ సభ్యులు వారి బంధువులు అత్యధికంగా హాజరైనారు. సంఘ కాపరి ఆలేరు ఫణిగిరి గ్రూప్ పాస్టర్స్ ప్రత్యే ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రెవ అమృతరావు, గ్రూప్ ఛైర్మన్ రెవ పురుషోత్తం, వినిల్‌జాయ్, కడారి సోమయ్య, జక్కుల రాజు, లాజర్, మాణిక్యం, బాస్కర్, సామేలు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జాజిరెడ్డిగూడెం, జూన్ 6(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగే సాగునీటి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మి నర్సయ్య యాదవ్ అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగేందర్, సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర లింగ రాజు, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, దుబ్బాక ఎల్లంరాజు, నాగరాణి, భాగ్యమ్మ, పరమేష్, మానిక, లింగరాజు, సుహాసిని, జానీ, వీర స్వామి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో కోతుల పట్టివేత

జాజిరెడ్డిగూడెం, జూన్ 6(మనం న్యూస్) : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం కోతుల పట్టించారు. కోతుల బెడదతో గ్రామం లోని ప్రజలు బెంబెలు ఎత్తున్నారు. కోతులను నివారించడానికి పట్టిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి నాగయ్య, కిరణ్, భూమ య్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్ష దివస్‌ను జరుపుదాం

తిరుమలాయపాలెం, జూన్ 6(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి జూన్ రెండు కు దశాబ్దమైందని, రాష్ట్రం కోసం ఏ ఆకాంక్షల కోసం వందలాదిమంది బలిదానాలు చేశారో ఆ ఆశలు, ఆకాంక్షలు ఈ పద్నేళ్లలో నెరవేరలేదని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు కమ్మ కమిటీ నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం పిండిపూలు గ్రామంలో, రాయల వెంకట నారాయణ భవనంలో, డివిజన్ నాయకులు సోమనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన,పార్టీ రాష్ట్ర మహాసభల పిలుపుమేరకు,తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్ష దివస్ అనే అంశంపై పార్టీ మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ జరిగింది. కమ్మ కమిటీ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ కోటి ఆశలతో విద్యార్థులు యువకులు, ఉద్యోగులు సకలజనులు తెలంగాణ కోసం ఉద్యమిం చారని తమ ఉద్యోగాలు తమకే వస్తాయని ఇంటికో ఉద్యోగం వస్తుం దని ఆశపడ్డారని, వారి ఆశలు నిరాశపర్చిన కెసిఆర్ మోసగాడుగా, నమ్మకద్రోహిగా మారారని ఆయన విమర్శించారు. విద్యారంగం కార్పొరేట్ పడగలనుంచి బయట పడలేదని,తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగం అనే పదమే ఉండదని,చెప్పిన మాట నెల బెట్టుకోలేదని, ఫారెస్ట్ లో పోడు భూములపై తమకు హక్కులు దఖలు పడతాయని నమ్మి మోసపోయారని, ఎస్సీ ఎస్టీలకు మూడు ఎకరాల భూమి వస్తుందని, రైతు రుణాలన్నీ రద్దు అవుతాయని,రేషన్ కార్డులు,ఇండ్లు,

అందరికీ వస్తాయని ఆశపడి మోసపోయారని ఆయన అన్నారు. నీళ్లు నిధులు నియామకాలు లాంటి తమ అవసరాలు తీరుతాయని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజాసామిక హక్కులు వెలసిల్లుతాయని నమ్మి మోసపోయారని ఆయన అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచలేదని పరిపాలన కేంద్రంగా ఏకపక్షంగా సాగుతున్నదని అవినీతి పెరిగిందని బయటి శక్తుల ప్రాబలేమే కొనసాగుతున్నదని ప్రజాస్వామ్య హక్కులు హరించబడుతున్నాయని ఆయన అన్నారు. పార్టీ జిల్లా నాయకులు ఆర్ శివలింగం మాట్లాడుతూ, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ధరణి వెబ్సైట్ అవకతవకలను వెంటనే సరి చేయాలని ఉపా చట్టం రద్దు చేయాలని ప్రాజెక్టులకు పంట కాలవలు తీయాలని దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని నిరుద్యోగులందరికీ 10 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ,పోడు భూములన్నిటికీ పట్టాలి ఇవ్వాలని గిజనేతర పేదలకు సాగుకు కల్పించాలని అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని ఇంటి స్థలాలు ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 12న ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోతు శంకర్, పోలే పొంగు ఉప్పలయ్య, ఎడ్లపల్లి నవీన్, నా మా అప్పారావు కొత్తపల్లి శివ, పులిగుజ్జు వెంకటస్వామి, రాఇండ్ల చిరంజీవి కలపాల జయమ్మ, గోకినపల్లి వెంకన్న బిల్లగిరి వెంకటేశ్వర్లు, తండా అంజయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, ఉన్నం రమేష్, చంటి, మధు, ఎం.ఎల్ ఎంకన్న తదితరులు పాల్గొన్నారు

మావోయిస్టు కొరియర్ల అరెస్ట్

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 (మనం ప్రతినిధి) చర్ల పోలీసులు , భద్రాద్రి కొత్తగూడెం స్పెషల్ పార్టీ పోలీసులు మరియు 141 బెటాలియన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో భాగంగా చర్ల మండలం , దేవనగరం సమీపంలో ముగ్గురు మావో యిస్టు కొరియర్లను అరెస్టు చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి మీడియా సమావేశంలో వెల్లడించారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, అరెస్టు కాబడిన నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్ల వివరాలను వెల్లడించారు.చర్ల మండలం, దేవనగరం పూనెం నాగేశ్వరరావు (31), చర్ల మండలం .ఉంజుపల్లి గ్రామానికి చెందిన దేవనూరి మల్లిఖార్జునరావు (40) బీజాపూర్ జిల్లా . పామేడ్ అంబేద్కర్ పారా వళ్లేపోగుల ఉమాశంకర్ (43) ముగ్గురు వ్యక్తులు గత సంవత్సర కాలంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ పామేడు ఏరియా కమిటీకి మరియు మావోయిస్టు బెటాలియన్ కు కొరియర్లుగా పని చేస్తూ వారికి కావాల్సిన సామాగ్రిని అందజేస్తున్నారు. ఇదే క్రమంలో గత నాలుగు నెలల క్రితం మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల మేరకు విజయవాడ నుండి డ్రిల్లింగ్ మిషన్ కొనుగోలు చేసి సరఫరా చేశారు . ప్రస్తుతం పేలుడు పదార్థాలను డ్రోన్‌ను మరియు ఒక లేత్ మిషను మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల మేరకు సరఫరా చేయడానికి వెళుతూ పోలీసులకు పట్టుబడ్డారని తెలిపారు.స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు : 10 జిలెటిన్ స్టిక్స్ , 160 మీటర్ల కార్డెక్స్ వైర్ ,5 ఎలక్ట్రిక్ డిటో నేటర్లు, 1 డ్రోన్ 1 లేత్ మిషన్ నుస్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని సహించేది లేదని, ఇప్పటి వరకు చాలామందిని జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని, పట్టుబడిన వారి వద్ద నుండి ఇప్పటివరకు చాలా వస్తువులను, ప్రేలుడు సామా గ్రిని కూడా రికవరీ చేయడం జరిగిందని, సంఘవిద్రోహక శక్తులైన నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎవరైనా సహకరిస్తే, వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాంటి వారిని గుర్తించడం కూడా జరుగుతుంది . ఇలాంటి ఖరీదైన వస్తువులను, పేలుడు సామాగ్రిని కొనుగోలు చేయడానికి సిద్ధాంతాల పేరుతో అడవిలో తిరిగే నిషేధిత మావోయిస్ట్ పార్టీ నాయకులకు డబ్బులు ఎక్కడ నుండి వస్తున్నాయి ? ఏజెన్సీ ప్రాంత ఆదివాసి ప్రజలను, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ వారి వద్ద నుండి దౌర్జన్యంగా

డబ్బులను వసూలు చేస్తూ మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు విలాసవంతమైన జీవితాలను గడుపుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఎస్పీ ఆరోపించారు. బలవంతపు వసూళ్లకు పాల్పడుతూ , ఆ డబ్బుతో పోలీసు బలగాలను హతమార్చాలనే ఉద్దేశ్యంతో ఈ పేలుడు పదార్థాలను కొనుగోలు చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునే నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు వారి ఉనికిని చాటుకునేందుకు కొంతమంది వ్యక్తులను కొరియర్లుగా మార్చుకొని వారి చేత పేలుడు పదార్థాలు , నిత్యావసర వస్తువులు మరియు ఇతర సామాగ్రిని తెప్పించుకుని విధ్వంసకర ఘటనలకు పాల్పడుతున్నారని ఎస్పీ తెలిపారు. అమాయకపు ఆదివాసీ ప్రజలు , మూగ జీవాలు సంచరించే ప్రదేశాలలో ల్యాండ్ మైండ్స్, బూబి ట్రాప్స్ లాంటి ప్రమా దకర సామాగ్రిని అమర్చి , వారి ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా చేస్తూ నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడుతున్నారని, గతంలో మావోయిస్టుల దుశ్చర్యల కారణం గా ఎన్నో మూగజీవాలు ప్రాణాలను కోల్పోవడం, కొంతమంది అమా యక ఆదివాసీలు తమ శరీర భాగాలను కోల్పోయి విగత జీవులుగా మారడం జరిగింది . నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ కదలికలపై ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందిచాలని ఎస్పీ కోరారు. తెలంగాణ – చత్తీస్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో పలు విధ్వంసకర ఘటనలకు ప్రయత్నిస్తూ , తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తూ అమాయక ఆదివాసిలను ఇబ్బందులకు గురి చేయ డమే కాక, ఆదివాసి ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారు . ఇటు వంటి నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ సభ్యులపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ హెచ్చరించారు.

ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపు

ఏన్కూరు, జూన్ 6(మనం న్యూస్): ఈ నెల 11న కొత్తగూడెంలో నిర్వహించ తలపెట్టిన ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తూ, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పోడు భూమి సాగు చేసుకుంటున్న పొడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, గృహాలు నిర్మించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మెనెంట్ చేయాలని, సింగరేణిని పరిరక్షించాలన్న తదితర అంశాలపై ఈనెల 11న కొత్తగూడెంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబాబు, సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రం, మండల నాయకులు పెరబోయిన బంగారి, యాలమద్ది రామారావు, సంగీతారావు తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలోనే చెరువులకు మహర్దశ

- మిషన్ కాకతీయతో పునరుద్ధరణ
- సీఎం కేసీఆర్ పాలనలో రైతాంగానికి న్యాయం
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

కరకగూడెం జూన్ 6 (మనం న్యూస్) : కరకగూడెం మండలంలోని సమత్ భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తన గ్రామమైన కుర్నవల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 8వ తేదీ నాడు ఊరూరా చెరువుల పండగ ఏర్పాట్లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నాడు జరిగే ఊరురా చెరువుల పండుగను గ్రామపంచాయతీలు నీటిపారుల శాఖ ఆధ్వర్యంలో గ్రామం లోని చెరువు వద్ద కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు 22వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములై కావాలని కోరారు. ఉమ్మడి పాలనలో పూడిక నిండి , కట్టలు దెబ్బతిని శిథిలమైన చెరువులో స్వరాష్ట్రంలో మహర్దశ వచ్చింది సీఎం కేసీఆర్ పాలనలోనే రైతాంగానికి న్యాయం జరిగింది అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే మిషన్ కాకతీయ పథకానికి అంకురార్పణ చేసి చెరువులు, కుంటలను పునర్దించారన్నారు.దీంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని చెరువులు ఎండాకాలంలోనూ జలకళతో ఉట్టి పడుతున్నాయని చెప్పారు, చెరువులు బాగుంటేనే రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు బాగుంటారని అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. గత ప్రభుత్వాలు గత పాలకులు అభివృద్ధిని పట్టించుకునే పాపను పోలేదు అన్నారు. పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అన్వర్, పార్టీ నాయకులు, ప్రసాద్, సత్యనారాయణ, రేగా సత్యనారాయణ, సందీప్ రెడ్డి కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 10వ రోజు గడప, గడపకు కాంగ్రెస్

- మణుగూరు మండల అధ్యక్షుడు పిరినాకీ నవీన్

మణుగూరు, జూన్ 6 (మనం న్యూస్) : మణుగూరు మండలం, విప్పల సింగారం గ్రామపంచయతీ లో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు వరంగల్ డిక్లరేషన్, నిరుద్యోగులకు హైద్రాబాద్ డిక్లరేషన్‌ను నియోజకవర్గ కోర్డినేటర్ కాటీబోయినా నాగేశ్వరావు పాల్గొని గడప గడప కు తిరిగి వివరించారు. బి ఆర్ ఎస్, బిజెపి దూర్మార్గ పాలనను అంతమోదించాలని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను మరిచిన ఈ రాజకీయ నాయకులను బుద్ధి చెప్పాలన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే 500రూ కు గ్యాస్,రైతు రుణ మాఫీ,గిట్టుబాటు ధర,2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగభృతి, ఇందిరమ్మ ఇల్లు వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదల కష్టాలు తీరుస్తుంది అని గడప గడప తిరిగి వివరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ,మండల ఉపాధ్యక్షులు పాల్వంచ రాములు,పాల్వంచ శ్రీను,మైనార్టీ అధ్యక్షులు షేక్ లతీఫ్,పార్వతి, నవీన్, లాలు, నాగరాజు, పవన్ స్థానికీలు పాల్గొన్నారు.



పరిశ్రమల తోడ్పాటుంటేనే ప్రగతి సాధ్యం

- కరీంనగర్ కలెక్టర్ కర్ణన్

కరీంనగర్ బ్యూరో, జూన్ 6 (మనం న్యూస్)ః మారుతున్న సామాజిక, పారిశ్రామిక, ఆర్థిక పోకడలకు తగ్గట్టుగా పరిణితిని సాధిస్తూ ప్రగతిబాటలో పయనించాలంటే ఒక్క ప్రభుత్వం వల్ల మాత్రమే సరిపోదని, పరిశ్రమల తోడ్పాడు ఉంటేనే అది సాధ్యమవుతుందని కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా మగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్ర మాన్ని గ్రానైట్ అసోసియేషన్, ఐటి టవర్, కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2002లో కరీంనగర్ జిల్లాలో చిన్నగా ప్రారంభమైన గ్రానైట్ వ్యాపారం అంచెలం చెలుగా ఎదిగి 2023 నాటికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వ్యాపా రం చేసే దశకు చేరిందన్నారు. ప్రస్తుతం తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 15వేల నుంచి 20 వేల మందికి ఉపాదిని కల్పించగలింగిందని కొనియాడారు. కరీంనగర్ లో లభించే గ్రానేట్ భాతరదేశం నలుమూలల చాలా ప్రదేశాలలో కనిపించిందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం పరిశ్రమను స్థాపించాలంటే అనేక రకాల అనుమతులు పోందాల్సి వచ్చేదని. అనుమతులు పొంది పరిశ్రమను స్థాపించిన ఉత్పత్తి వ్యయం భారం కావడంతో అనేక పరిశ్రమలు ప్రారంభదశలోనే మూత పడే దుస్థితి చేరుకునేవన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం టి.ఎస్. ఐ.పాస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో పరిశ్రమల స్థాపనకు ఆన్ లైన్ వేదికగా ఒకేఒక ధరఖాస్తు సమర్పించడం ద్వారా అన్ని శాఖల అనుమ తులను పొందడం సులభతరమైదని తెలిపారు. అదే విధంగా పరిశ్రమలు ప్రధానంగా ఎదుర్కోంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించి, ప్రభుత్వం సహాయ సహకారాలను అందించడంతో జిల్లాలో గ్రానేట్ పరిశ్రమ ప్రగతి ప్రస్థానం సాధించిం దన్నారు. గ్రానేట్ బ్లాస్టింగ్ తరువాత వెలువడే వెస్టేజిని నిర్మాణ పనుల్లో వినియోగించాలని, ఇప్పటికే పలు నగరాల్లో నిర్మాణాలకు వినియోగించడం జరుగుతుందని, ఆదిశగా కృషిచేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించడానికి గతంలో పర్యటించిన నీతి అయోగ్ బృందం అన్ని వసతులు కలిగిన కరీంనగర్ జిల్లాను మోడల్ జిల్లాగా గుర్తించిందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తున్న గ్రానైట్ వ్యాపారం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఐటి టవర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, జిల్లాలో ఏర్పాటు చేసిన ఐటి టవర్ వేదికగా కృషిచేసిన టెక్కీలు చాలామంది ప్రస్తుతం మంచిస్థానాలలో నిలిచారని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజికి అనుగుణంగా పరినితి చెందాలన్నారు. కొత్తకొత్త ఆలోచనలతో స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని, మీరు సాధించిన ప్రగతే మీ స్థానాన్ని నిర్ణయిస్తుందని తెలిపారు. కరీంనగర్ ఐటి వేదికగా జిల్లాలో అనిమియా వంటి వాటి గురించి వివరించే మొబైల్ యాప్ లను సృష్టించి ఎంతోమందికి మహిళకు వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించగలి గామని, ఆదే విధంగా వారధి మొబైల్ యాప్ ద్వారా విద్యా, ఉద్యోగావ కాశాలను గురించి తెలియజేయడంతో పాటు, వాటికి కావలసిన మెటీరియల్ ను అందించగలిగిందని తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగులుగా ఉన్న వారందరు రేపు ఉద్యోగాలను కల్పించే దిశగా అభివృద్ధి సాధించాలని, అందరికి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలను అందించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలో పరిశ్రమ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా సహకారాలను అందించిం దని, గడిచిన పదేళ్లలో కరీంనగర్ కార్పోరేషన్ లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కొరకు 2500 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఒక్క దళితబందు కార్యక్రమానికే 2వేల కోట్లను మంజూరు చేసిందని, ప్రతి సంవత్సరం వివిధ పథకాల కొరకు 4వందల నుండి 5 వందల కోట్లను మంజూరు చేస్తుందని తెలిపారు. జిల్లా ఆవిర్భావానికి పూర్వం, తరువాత అని బేరీజు వేసుకుంటే పరిశ్రమలు స్థాపన జరిగి ఘనమైయమైన అభివృద్ధిని సాధించడం జరిగిందన్నారు. తెలంగాణలో మొట్టమొదటిగా రైతుబందు, దళితబందు పథకాలను కరీంనగర్ వేదికగా ప్రవేశపెట్టడం జరిగిందని దళిత బంధు పథకం ద్వారా 1000 మంది పారిశ్రామిక వేత్తలుగా ఎదిగారని, రైతుబందు ద్వారా పంట సాగుకు పెట్టుబడి సాయాన్ని అందించడంతో రైతు ఆత్మ హత్యలు తగ్గిపోయాయని, దళితబందు పథకాన్ని అమలపై అనుమా నాలను రేకెత్తించిన వారి ముందే పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి తోడ్పడే పరిశ్రమల స్థాపన టిఎస్ఐపాస్ ద్వారా సులభతరమై పరిశ్రామల స్థాపన, ఆసుపత్రులు, హోటల్ ఇతర వ్యాపారరంగాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో చివరగా వ్యాపార రంగంలో అభివృద్ధిని సాదించిన వివిధ అసోసియోషన్ సభ్యులను, ఉత్తమ వ్యాపార వేత్తలను, దళితబందు లబ్దిదారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ట్రైని కలెక్టర్ లేనిన్ వాట్సల్ టోప్పో. జడ్పీ సిఈఓ ప్రియాంక, కార్మిక శాఖ ఉప కమిషనర్ రమేష్ బాబు, చేనేత శాఖ సహాయ సంచాల కులు, చేనేత సంఘం అధ్యక్షులు రాంచందర్, రైస్ మిల్లర్ అసోసి యేషన్ అధ్యక్షులు నర్సింగ రావు పాల్గొన్నారు.

ఇదేం పిచ్ రా..!

డబ్ల్యూటీసీ ఫైనల్ గెలవాలంటే భారత జట్టు చాలా కష్టపడాల్సి వచ్చేలా ఉంది. ఓవల్ పిచ్‌కు సంబంధించిన తాజాగా బయటకు వచ్చిన ఫొటోలు చూస్తే ఇక్కడ భారత బ్యాటింగ్ లైనప్ చెమటోడ్చాల్సి వచ్చేలా కనిపిస్తుంది. ఈ స్టేడియంలో స్పిన్నర్లు కూడా ప్రభావం చూపుతారని ముందు నుంచి నిపుణులు చెప్తూ వస్తున్నారు. కానీ పిచ్ చూస్తే ఇది పూర్తిగా పేస్ బౌలింగ్ పిచ్ అని తెలిసిపోతోంది. పిచ్ నిండా గడ్డి కూడా ఉండటంతో స్వింగ్ బౌలింగ్‌కు ఇది చాలా సహకారం అందిస్తుందని తెలుస్తోంది. అదే జరిగితే బలమైన బౌలింగ్ ఉన్న ఆస్ట్రేలియా టీం మరింత సంతోషించడం ఖాయంగా అనిపిస్తోంది. అయితే భారత్ వద్ద కూడా మంచి పేసర్లే ఉన్నారు. కానీ జస్‌ప్రీత్ బుమ్రా వంటి ఏస్ పేసర్ లేకపోవడంతో భారత్ ఈ మ్యాచ్ గెలవడం కొంచెం కష్టమే అని కొందరు నిపుణులు చెప్తున్నారు. ఈ పిచ్ చూసిన తర్వాత

భారత విజయావకాశాలు మహమ్మద్ షమీ, సిరాజ్ చేతుల్లోనే ఉన్నాయని స్పష్టంగా తెలిసిపోతోంది. ఇంగ్లండ్లోని స్వింగ్ కండిషన్స్లో గతంలో భారత ఆటగాళ్లు చాలా ఇబ్బందులు పడిన సంగతి తెలిసిందే. ఈ పిచ్ చూసిన తర్వాత భారత జట్టులో సెలెక్షన్ సమస్య కూడా వచ్చింది. ఇప్పటి వరకు అశ్విన్, జడేజా ఇద్దర్నీ ఆడించాలని టీమిండియా థింక్ ట్యాంక్ భావించింది. కానీ పిచ్ పూర్తిగా పేస్ ఫ్రెండ్లీ కావడంతో ఈ ఆలోచనను చెత్తబుట్టలో పడేయక తప్పదు. అశ్విన్ను పక్కన పెట్టేసి నలుగురు పేసర్లతో బరిలో దిగితే మంచిదని పిచ్ చూసిన వాళ్లు చెప్తున్నారు. అదే జరిగితే భారత ఏకైక స్పిన్నర్గా రవీంద్ర జడేజా రాణించాల్సి ఉంటుంది. ఈ పిచ్‌పై భారత్‌కు శుభారంభం అందించాల్సిన అవసరం ఓపెనర్లపై ఉంటుంది. గిల్ మంచి ఫామ్లోనే ఉన్నా.. రోహిత్ ఫామ్‌పై కొంత ఆందోళన నెలకొంది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ను ఆరంభంలో రోహిత్ ఎలా ఎదుర్కొంటాడనేది ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఆ టీం స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ కూడా గాయంతో మ్యాచ్కు దూరమైన సంగతి తెలిసిందే. ఇది భారత ఫ్యాన్స్కు కొంత ఊరటనిచ్చే అంశం.

సీనియర్లకు సెలవు..

ఐపీఎల్ వీరులకు పిలుపు!

హైదరాబాద్: ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ ముగిసిన అనంతరం టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ జూలై-ఆగస్టు మధ్యలో రెండు టెస్టు, మూడు వన్డేలతో పాటు ఐదు టీ20 మ్యాచ్ల సిరీస్లు ఆడనుంది. అయితే ఈ పర్యటన విండో ఖరారైనా షెడ్యూల్ ఇంకా ఫైనల్ చేయలేదు. ఈ ఏడాది తీరిక లేని క్రికెట్ ఆడుతున్న టీమిండియా.. భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్పైనే ఫోకస్ పెట్టనుంది. డబ్ల్యూటీసీ ఫైనల్ ముగిసిన అనంతరం రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడనుంది. టీ20లకు హార్దిక్ పాండ్యా సారథ్యంలోని యువ జట్టును బీసీసీఐ తీర్చిదిద్దుతోంది. 2024 టీ20 ప్రపంచకప్ లక్ష్యంగా ఈ ప్రిపరేషన్స్ స్టార్ట్ చేసింది. గతేడాది ఆస్ట్రేలియా వేదికగా టీ20 ప్రపంచకప్ ముగిసిన అనంతరమే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి యువ ఆటగాళ్లే టీ20 ఫార్మాట్లో టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ క్రమంలోనే వెస్టిండీస్ పర్యటనలోని ఐదు టీ20ల సిరీస్కు కూడా యువ ఆటగాళ్లనే ఎంపిక చేయాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ సిరీస్ నుంచి సీనియర్లకు విశ్రాంతినిచ్చి ఐపీఎల్ 2023 సీజన్లో సత్తా చాటిన యశస్వీ జైస్వాల్, రింకూ సింగ్, జితేశ్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్లతో పాటు గుజరాత్ టైటాన్స్ వెటరన్ పేసర్ మోహిత్ శర్మలకు అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. టీ20 ప్రపంచకప్ తర్వాత న్యూజిలాండ్, శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్లకు హార్దిక్ పాండ్యానే కెప్టెన్గా వ్యవహరించాడు.

అతనికి డిప్యూటీగా సూర్యకుమార్ యాదవ్ కొనసాగుతున్నాడు. శ్రేయస్ అయ్యర్ గాయం నేపథ్యంలో అతను వన్డే టీమ్లోకి వెళ్తే.. ఇషాన్ కిషన్ వైస్ కెప్టెన్గా కొనసాగే అవకాశం ఉంది. అయితే యశస్వీ జైస్వాల్ జట్టులోకి వస్తే ఇషాన్ కిషన్ మిడిలార్డర్లో ఆడే అవకాశం ఉంది. రింకూ సింగ్ ఫినిషర్గా సత్తా చాటనున్నాడు. వికెట్ కీపర్ సంజూ శాంసన్కు జితేశ్ శర్మ నుంచి పోటీ ఎదురవ్వనుంది.

టీమిండియాకు బిగ్ షాక్..

లండన్: ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్ ముంగిట టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. కెప్టెన్ రోహిత్ శర్మకు గాయమైనట్లు తెలుస్తోంది. మంగళవారం నెట్స్లో రోహిత్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా.. అతని ఎడమ చేతి బొటన వేలికి గాయమైనట్లు సమాచారం. బౌలర్ వేసిన బంతి బలంగా తాకడంతో రోహిత్ నొప్పితో విలవిలాడినట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ తన బొటన వేలుకు టేపు చుట్టుకుంటున్న ఫొటోలు నెట్టింట వైరల్గా మారాయి. గాయం వార్తలకు ఇవి బలం చేకూరుస్తున్నాయి. ఈ గాయంతో హిట్ మ్యాన్ ప్రాక్టీస్ నుంచి తప్పుకొని విశ్రాంతి తీసుకున్నట్లు తెలుస్తోంది. కీలక ఫైనల్ మ్యాచ్కు ముందు రోహిత్ శర్మ గాయపడినట్లు వస్తున్న వార్తలపై అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే రోహిత్ శర్మకు అయిన గాయం పెద్దది కాదని, ఎవరూ ఆందోళపడాల్సిన అవసరం లేదని సీనియర్ స్పోర్ట్స్ జర్నలిస్ట్ విమల్ కుమార్ తెలియజేశారు. డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియా విజయం సాధించాలంటే రోహిత్ శర్మ రాణించడం కీలకం. బ్యాటర్గానే కాకుండా కెప్టెన్గా రోహిత్ శర్మ అవసరం జట్టుకు ఎంతో ఉంది. ఈ ఫైనల్కు అతను దూరమైతే.. టీమ్ బలహీనంగా మారనుంది. లండన్లోని ఓవల్ మైదానం వేదికగా బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా ఫైనల్లో ఆస్ట్రేలియా, భారత జట్లు తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఇరు జట్లు ముమ్మరంగా సాధన చేశాయి. టీమ్ కాంబినేషన్తో పాటు విజయం కోసం కావాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇక టీమిండియా కాంబినేషన్పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగుతారా? లేక ఎక్స్ట్రా పేసర్రు ఆడిస్తారా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అలాగే మూడో పేసర్గా ఎవర్నీ ఆడిస్తారో తెలాల్సి ఉంది. వికెట్ కీపర్గా కేఎస్ భరత్ను కొనసాగిస్తారా? లేక ఇషాన్ కిషన్ను ఆడిస్తారా? అనేది కూడా తెలియాల్సి ఉంది. ఇవన్నిటికీ బుధవారమే సమాధానం దొరకనుంది. తుది జట్టు ఎంపికపై బుధవారమే తుది నిర్ణయం తీసుకుంటామని, ఆటగాళ్లందర్నీ సిద్ధంగా ఉండాలని చెప్పామని కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. తన సారథ్యంలో టీమిండియాకు 2-3 ఐసీసీ ట్రోఫీలు అందించాలని ఉందని రోహిత్ శర్మ తెలిపాడు. ఆ దిశగా తాను జట్టును నడిపించేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపాడు.

హ్యాండిచ్చిన మూడు దేశాలు!

ఆసియా కప్ విషయంలో పాకిస్తాన్కు గట్టి షాక్ తగిలింది. ఆ దేశంలో నిర్వహించాల్సిన ఈ టోర్నీకి బీసీసీఐ అడ్డుచెప్తున్న సంగతి తెలిసిందే. భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు అంత బాగలేవు. ఈ కారణంగా తమ జట్టును పాకిస్తాన్కు పంపడం కుదరదని బీసీసీఐ తేల్చిచెప్పింది. అవసరం అయితే టోర్నీ నుంచి తప్పుకునేందుకు బీసీసీఐ రెడీగా ఉన్నట్లు సమాచారం. ఆసియా కప్ వేదికను పాకిస్తాన్కు నుంచి మార్చాలని, ఏదైనా తటస్థ వేదికను ఎంపిక చేయాలని బీసీసీఐ డిమాండ్ చేసింది. అయితే దీనికి పీసీబీ (పాకిస్తాన్ క్రికెట్ బోర్డు) ససేమిరా అంది. ఆసియా కప్ తమ దేశంలోనే నిర్వహించాలని మంకుపట్టు పట్టింది. బీసీసీఐ కూడా వెనక్కు తగ్గలేదు. దీంతో పీసీబీ చీఫ్ నజాం సేథీ కొత్త ఐడియా ఇచ్చాడు. అదే హైబ్రీడ్ మోడల్. భారత్ మినహా మిగతా దేశాల జట్టు పాకిస్తాన్కు వచ్చేందుకు సిద్ధంగానే ఉన్నాయని నజాం సేథీ చెప్పాడు. ఈ క్రమంలోనే భారత్ ఆడే మ్యాచులను యూఏఈలో ఏర్పాటు చేస్తామని, మిగతా మ్యాచులు మాత్రం కచ్చితంగా పాక్లోనే జరుగుతాయని చెప్పాడు. ఈ విధానంపై ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)కి వివరించాడు. దీనిపై ఒక నిర్ణయం తీసుకోవడానికి సమయం పడుతుందని అంతా భావించారు. పాకిస్తాన్ కూడా ఈ హైబ్రీడ్ మోడల్కు బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ మద్దతు ఇస్తాయని భావించింది. ఆ దేశ వార్తాసంస్థలు కూడా దీనిపై కథనాలు ప్రచురించాయి. అయితే తాజా అప్డేట్ ప్రకారం, ఈ విషయంలో పాకిస్తాన్కు గట్టి షాక్ తగిలింది. ఈ హైబ్రీడ్ మోడల్ను శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల క్రికెట్ బోర్డులు కూడా నిరాకరించాయని సమాచారం. ఈ మూడు దేశాలు నిరాకరించడంతో హైబ్రీడ్ మోడల్ కూడా గంగలో కలిసినట్లే అయింది. దీంతో ఆసియా కప్పు కచ్చితంగా తటస్థ వేదికలో నిర్వహించాల్సిన అవసరం పాక్కు ఏర్పడింది. శ్రీలంక, యూఏఈ ఈ ఛాన్స్ కొట్టేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. వన్డే వరల్ కప్ ముందు జరిగే ఆసియా కప్ అన్ని దేశాలకూ ముఖ్యమే. కాబట్టి దాన్ని రద్దు చేయడం కుదరదు. కనుక దీన్ని కచ్చితంగా తటస్థ వేదికపైనే నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఆదిపురుష్ ఫైనల్ ట్రైలర్ రిలీజ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అందాల నటి కృతి సనన్ల కలయికలో ఓం రౌత్ తెరకెక్కించిన లేటెస్ట్ భారీ మైథలాజికల్ పాన్ ఇండియన్ మూవీ ఆదిపురుష్. ఈ మూవీలో ప్రభాస్ రాఘవగా కృతి సనన్ సీతగా నటిస్తుండగా సైఫ్ ఆలీ ఖాన్ లంకేశ్ పాత్రలో కనిపించనున్నారు. టిసిరీస్, రిట్రో ఫైల్స్ సంస్థలపై ఎంతో భారీ వ్యయంతో రూపొందుతున్న ఆదిపురుష్ మూవీ యొక్క ప్రీ రిలీజ్ ఈవెంట్ని ప్రస్తుతం తిరుపతిలో గ్రాండ్ లెవెల్లో నిర్వహిస్తోంది యూనిట్. ఇప్పటికే ఆదిపురుష్ నుండి రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ టీజర్, సాంగ్స్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై భారీ స్థాయి అంచనాలు ఏర్పరిచాయి. ఇక నేడు ఈ మూవీ నుండి ఫైనల్ ట్రైలర్ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన మేకర్స్, తాజాగా ఆ ట్రైలర్ని రాత్రి 9 గం.లకు యూట్యూబ్లో విడుదల చేశారు. మొత్తంగా అందరిలో భారీ అంచనాలు ఏర్పరిచిన ఆదిపురుష్ మూవీ జూన్ 16న భారీ స్థాయిలో పలు భాషల్లో విడుదల కానుంది.

మనం సినిమా

manamcinema

ఆదిపురుష్ నాకెంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్

రామజోగయ్య శాస్త్రి

దేశ వ్యాప్తంగా అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఆదిపురుష్. జూన్ 16, 2023 న వరల్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ కి రెడీ అవుతోంది. ఈ మేరకు చిత్రంకి సంబంధించిన ప్రమోషన్స్‌ను వేగవంతం చేయడం జరిగింది. అయితే తాజాగా ఈ చిత్రానికి ఐదు పాటలు రాసిన రామ జోగయ్య శాస్త్రి గారు పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. థాంక్యూ డియరెస్ట్ ప్రభాస్ గారు, లవ్ యూ ది మోస్ట్. ఐదు పాటలు నాకెంతో సంతృప్తి ఇచ్చాయి. మీ సపోర్ట్ లేకుండా ఇది సాధ్యం అయ్యేది కాదు అంటూ చెప్పుకొచ్చారు. ప్రమోద్, సందీప్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. వారి సపోర్ట్ ఎప్పటికీ మరచిపోలేను. ఆదిపురుష్ నాకెంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్, జై శ్రీరామ్ అని అన్నారు. రామజోగయ్య శాస్త్రి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం లో కృతి సనన్ సీత పాత్రలో నటిస్తుండగా, సైఫ్ అలీఖాన్ రావణాసురుడుగా నటిస్తున్నారు.

గుంటూరు కారం నుంచి భారీ షెడ్యూల్.!

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా శ్రీ లీల మరియు పూజా హెగ్డేలు హీరోయిన్స్‌గా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో పక్కా మాస్ మసాలా ఎంటర్టైనర్ చిత్రం గుంటూరు కారం. మరి ఫస్ట్ గ్లింప్స్‌తో అదిరే రెస్పాన్స్‌ని అందుకున్న ఈ చిత్రం షూటింగ్ కాస్త స్లో గానే ఎలాంటి ఇబ్బంది లేకుండా అయితే సాఫీ గానే మేకర్స్ కంప్లీట్ చేస్తున్నారు. ఇక ఇప్పుడు అయితే మేకర్స్ ఓ భారీ షెడ్యూల్‌ని ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. మరి ఈ జూన్ 12 నుంచి అయితే ఈ కొత్త షెడ్యూల్ స్టార్ట్ కానుండగా చాలా లెంగ్తీ షెడ్యూల్ గా అయితే దీనిని ప్లాన్ చేస్తున్నారట. ఇక దీనితో అయితే ఆగస్ట్‌లో మహేష్ బర్త్ డేకి కావాల్సిన అదిరే టీజర్ అయితే సిద్ధం అయిపోతుంది అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా హారికా హాసిని ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



విజయ్ వర్మతో తమన్నా రొమాన్స

ఐదేళ్ల క్రితం వచ్చిన లస్ట్ స్టోరీస్ సినిమా సృష్టించిన భీభత్సం అంతా ఇంతా కాదు. ఆంథాలజీ సినిమాగా రూపొందిన ఈ మూవీలో నాలుగు కథలుంటాయి. నాలుగు ఒకదానికొకటి సంబంధలేకుండా ప్రేమ, వ్యామోహం, శృంగారం లాంటి పలు విషయాల సమ్మేళంగా రూపొందింది. ఐదేళ్ల క్రితం వచ్చిన లస్ట్ స్టోరీస్ సినిమా సృష్టించిన భీభత్సం అంతా ఇంతా కాదు. ఆంథాలజీ సినిమాగా రూపొందిన ఈ మూవీలో నాలుగు కథలుంటాయి. నాలుగు ఒకదానికొకటి సంబంధలేకుండా ప్రేమ, వ్యామోహం, శృంగారం లాంటి పలు విషయాల సమ్మేళంగా రూపొందింది. అంతకు ముందు పలు ఆంథాలజీ సినిమాలు వచ్చిన లస్ట్ స్టోరీస్ సృష్టించిన సంచలనం మాములుది కాదు. పచ్చి బూతులు, బోల్డ్ సన్నివేశాలతో బాలీవుడ్‌లో కొత్త ట్రెండ్‌కు నాంది పలికింది. అప్పటివరకు బోల్ అంటే కాసిన్ని హద్దులు కనిపించేవి. కానీ ఈ సినిమాతో హద్దులు చెరిగిపోయాయి. కియారా అద్వానీ, విక్కీ కౌశల్, భూమి ఫడ్నేకర్, మనీషా కొయిరాల, రాధికా ఆప్టే ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా అప్పట్లో నెట్ ఫ్లిక్స్‌లో రికార్డు స్థాయి వ్యూస్‌ను రాబట్టింది. ఇక ఇన్నేళ్ల తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కింది. లస్ట్ స్టోరీస్-2 పేరుతో స్ట్రీమింగ్ కాబోతున్న ఈ ఆంథాలజీ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.